ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole,Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 235 పేజీలు: 12 వెల: 6.50

**బల్వంత్‌ను ఇంకా ఎందుకు ఉరి తీయలేదు: సుప్రీం**

9లో

**లడఖ్‌లో వాంగ్చుక్ దీక్ష విరమణ**

## ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు

### అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉపరాష్ట్రపతి

### కొత్త హోదాతో తొలిసారి కనకదుర్గమ్మ సందర్శనం

### విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్న రాధాకృష్ణన్


బుధవారం విజయవాడలో కనకదుర్గమ్మను దర్శించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ అధికారులు

**విజయవాడ, సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. "ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి" అని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విజయవాడలో దుర్గమ్మను దర్శించడం తనకు ఎంతోసంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. విజయవాడ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధిస్తున్న విజయవాడ భవిష్యత్తులో అంతర్జాతీయ గుర్తింపును పొందు >>2

## అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు

**ఏ కష్టం వచ్చినా ఆయనే ఆదుకుంటాడు..**

**రాయలసీమలో మరిన్ని మెరుగైన వైద్య సేవలు**

**14 సార్లు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించా: సిఎం చంద్రబాబు**


బుధవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తన చిన్నప్పటి నుండీ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని చూస్తూనే పెరిగానని, తనకు ఏ కష్టం వచ్చినా ఆ స్వామివారే ఆదుకుంటున్నారని సిఎం చంద్రబాబునాయుడు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవారి దయవల్లే అందరికీ శాంతిసౌభాగ్యం కలుగుతుందని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల్లో 14సార్లు స్వామివారికి పట్టువస్త్రాలు ఇచ్చే అవకాశం దేవుడే కల్పించారన్నారు. ప్రపంచంలో హిందువులు వుండే ప్రతిచోటా వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉండాలని తెలిపారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వేంకటేశ్వర స్వామి ఆలయాలు నిర్మించాలని సిఎం సూచించారు. బుధవారం రాత్రి తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆరంభం సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించి కుటుంబసమేతంగా ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు అనంతరం ఆయన ఆలయంలో మాట్లాడుతూ తిరుమలతోబాటు టిటిడి దేవాలయాల్లో జరిగే అన్నదాన కార్యక్రమాన్ని, రాష్ట్రంలోఉన్న అన్ని దేవాలయాలకు విస్తరించాలని ఆదేశించారు. ఇందుకు టిటిడి బోర్డు, అధికారులు శ్రీకారం చుట్టాలని సిఎం సుచించారు. దేశంలోని అన్ని గ్రామాలలో, మారుమూల ప్రాంతాలతో సహా శ్రీవేకంటేశ్వరస్వామి దేవాలయాలను నెలకొల్పాలన్నారు. వాటిని తిరుమల దేవస్థానంకు అనుసందానం చేయాలని చెప్పారు. వేంకటేశ్వరస్వామి నాకు >>2

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

### దంతెవాడ జిల్లాలో 71 మంది లొంగుబాటు

### వారిలో 21 మంది మహిళలు

**చర్ల, ప్రభాతవార్త :** గడిచిన నాలుగు దశాబ్దాలుగా దండకారణ్యం ప్రాంతంలో సామంతర పాలన నడిపిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పార్టీకు దిశానిర్దేశం చేసే కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతితో పార్టీలో నాయకత్వలేమి కనిపించింది. అనంతరంజరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లో >>2


లొంగిపోయిన మావోయిస్టులు

## రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక

### 78 రోజుల బోనస్‌కు కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలుకీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం >>2




## ప్రతిపక్ష హోదాకోసం జగన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టులో వైఎస్సార్సీ అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. వైఎస్సార్సీకి ప్రధాన ప్రతిపక్ష హోదాను తిరస్కరిస్తూ ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్‌ను తెచ్చారని వైఎస్ జగన్ సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, స్పీకర్ కార్యదర్శి, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు శాసనవ్యవహారాల కార్యదర్శికి నోటీసులుజారీ అయ్యాయి. జగన్ పిటిషన్ ఆధారంగా ప్రతివాదులను కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. శాసనసభలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు స్పీకర్ తిరస్కరిస్తూ ఇచ్చిన రూలింగ్‌ను సవాల్ చేస్తూ వైఎస్సార్సీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. పతిపక్ష నేత హోదా ఇచ్చేలా స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో కోరారు. దీనిలో అసెంబ్లీ >>2

## ఆక్వా, వార్డు సచివాలయ బిల్లులకు ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం రెండు బిల్లులకు ఆమోద ముద్ర పడింది. అక్వా డెవలప్‌మెంట్ అథారటీ సవరణ బిల్లుతోపాటు గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. బుధవారం అసెంబ్లీలో రెండు బిల్లులు.. అక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారటీ సవరణ బిల్లుతోపాటు గ్రామ, వార్డు సచివాలయం చట్ట సవరణ బిల్లులను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అలాగే ఆక్వా, సహకార శాఖలకు సంబంధించి చట్ట సవరణ బిల్లును వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. కూటమి ఎమ్మెల్యేల మద్దతుతో సదరు బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. మూడు బిల్లులతోపాటు ఒక తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం లభించిన విషయం విదితమే. ఎస్సీ వర్గీకరణ బిల్లు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, భారతీయ నాగరిక్ సురక్షా సవరణ >>2


## మండలానికో జూ. కళాశాల

### చిత్తూరులో కొత్త విశ్వవిద్యాలయం

### చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం

### పరకామణి చోరీపై త్వరలో 'సిట్'

### నేడు ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణి: అసెంబ్లీలో మంత్రి లోకేష్


బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధికి సంక్షేమానికి ఎవ్వరు అడ్డంకులు వేయలేరని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ నిలిపివేయించేందుకు వైఎస్సార్సీ నాయకులు అనేక రీతుల్లో ప్రయత్నించి భంగపడ్డారన్నారు. ఏ అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా లోకేష్ అనే అంశాలపై బదులిచ్చారు. డిఎస్సీ నియామకాలపై, వైఎస్సార్సీ ప్రభుత్వం అడ్డుకోవడం కోసం వందకు పైగా కేసులు వేసిందని, అయినప్పటికీ వాటిని అధిగమించి విజయవంతంగా డిఎస్సీ నిర్వహించామని లోకేష్ తెలిపారు. ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25న అమరావతి వెలగపూడిలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానిస్తూ, తమ నియోజకవర్గం పరిధిలో ఎంపికైన ఉపాధ్యాయులను అభినందించమని కోరారు. ఉపాధ్యాయ నియామకాలతో పాటు రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రావు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ కీలకవిషయాలనువెల్లడించారు. చిత్తూరులో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు, జూనియర్ కళాశాలల అభివృద్ధి, చేనేత రంగ ప్రోత్సాహం, ఉపాధ్యాయ నియామకాలలో పారదర్శకత వంటి అంశాలపై మంత్రి నారా లోకేష్ సవివరంగా తెలిపారు. విద్య, చేనేత రంగాలకు కొత్త ఊపుని ఇస్తున్నాయి. చేనేతరంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వంకట్టుబడి ఉందని మంత్రి >>2

## రాష్ట్రంలో భూ ప్రకంపనలు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో భూమి కంపించినట్లు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం పేర్కొంది. రిక్టర్ స్కేలుపై 3.4 తీవ్రతతో కంపనాలు నమోదైనట్లు వెల్లడించింది. 10కిమీలలోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది. ఒంగోలులో స్వల్పంగా భూమి కంపించినట్లు తెలిపారు. గత రాత్రి 2 గంటలకు 2 సెకన్ల పాటు భూమి కంపించినట్లు స్థానికులు పేర్కొన్నారు. కృష్ణానది తీర ప్రాంత గ్రామాల్లోను, పులిచింతల, నందిగామ, జగ్గయ్యపేటలో ఇదే సమయంలో భూమి స్వల్పంగా ప్రకంపించినట్లు చెబుతున్నారు.

**రష్యా విమానాలను కూల్చేయండి: ట్రంప్**

5లో

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం



### ఉప్పాడ మత్స్యకారులకోసం ప్రత్యేక కమిటీ: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప్పాడ మత్స్యకారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశలో కీలక చర్యలు తీసుకుంటామని ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ తన కార్యాలయం నుంచి నేడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇదే అంశంపై 'ఎక్స్' వేదికగా మత్స్యకారుల ఆందోళనపై డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నట్లు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించినట్లు వివరించారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని ఆయన తెలిపారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ >>2

## తెలుగుభాష ఎంతో మధురం

### విజయవాడ ఉత్సవ్ మరో వందేళ్లు కొనసాగాలి: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

### ఉత్సవాలతో ఎందరో కళాకారులకు ఉపాధి: కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష సౌందర్యం, సాహిత్యం, సంగీత వైభవాన్ని ప్రశంసిస్తూ తెలుగు భాష ఎంతో మధురమైనదని ప్రముఖ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి అన్న మాటలె అక్షర సత్యాలని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ - 2025 లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా బుధవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రారంభంలో తెలుగులో అందరికీ నమస్కారం చెప్పి తనప్రసంగాన్ని కొనసాగించారు. విజయవాడ ఉత్సవ్ మరో వందేళ్లపాటు కొనసాగాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను గుర్తుచేస్తూ దేశవ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ఎంతో ప్రత్యేకమని, తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తితో పూజించే సంప్రదాయం ద్వారా మన భారతీయ సంస్కృతిలో మహిళలప్రాముఖ్యతను ఈఉత్సవాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళాశక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి రెండూ లభిస్తాయి అని చెప్పారు. ఉత్సవంద్వారా ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై మాట్లాడుతూ విద్య, వైద్యరంగాల్లో రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. >>2



బుధవారం విజయవాడ ఉత్సవ్‌లో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్


వరద నీటితో పోటెత్తిన్న కృష్ణమ్మ

## ప్రకాశం బ్యారేజీకి మరోసారి వరద పోటు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి మరోసారి వరద పోటెత్తింది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి వరద నీరు దిగువకు విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజీ వరద ఉధృతి కొనసాగుతోంది. 4.11 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీ 69 >>2

25-09pg2fBGOL 2 G_25-09pg2fBGOL.qxd 9/25/2025 12:36 AM Page 1





బుధవారం తిరుమలేశునికి సమర్పించే పట్టువస్త్రాలతో ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సిఎం చంద్రబాబు

# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభసూచకంగా సిఎం చంద్రబాబునాయుడు దంపతులు బుధవారం రాత్రి తిరుమలేశునికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆనవాయితీ ప్రకారం బేడి ఆంజనేయస్వామి గుడివద్ద నుండి తలపై పట్టువస్త్రాలను తీసుకుని ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం కులదైవాన్ని దర్శించుకున్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనంరామనారాయణరెడ్డి, నారాలోకేష్‌లు సిఎం వెంట శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోపల 2026 నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. 12పేజీల పెద్దక్యాలండర్, పెద్దడైరీ, చిన్నడైరీ, టేబుల్‌టాప్ క్యాలండర్, శ్రీవారి పెద్దక్యాలండర్, పద్మావతి వేంకటేశ్వరస్వామివారి క్యాలెండర్, పద్మావతి అమ్మవారి క్యాలండర్ వున్నాయి.



బుధవారం గన్నవరం విమానాశ్రయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, చిత్రంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు ఉన్నారు.

## మండలానికో జూ. కళాశాల

>> నారా లోకేష్ ప్రకటించారు. చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహానికి ప్రత్యేక బృందాన్ని ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు సరఫరా చేసే యూనిఫాంల తయారీ విషయంలో గతంలో చేనేత సంఘాలకు అవకాశం ఇవ్వాలనుకున్నా, వివిధ కారణాల వల్ల సాధ్యం కాలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం వేర్వేరు సంస్థల ద్వారా యూనిఫాం తయారీ జరుగుతున్నా, నాణ్యత, మన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల కొనుగోళ్లలో పారదర్శకత పెంచి, ఏటా 200 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నామని చెప్పారు. చేనేతలకు ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళగిరిలో వీవర్స్‌శాల ఏర్పాటు చేశామని, కొత్త డిజైన్లు, బ్రాండింగ్, ప్రమోషన్‌పై చర్యలు చేపడుతున్నామని వివరించారు. చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో ద్రవిడియన్ యూనివర్సిటీ, ప్రైవేటు రంగంలో అపోలో యూనివర్సిటీ మాత్రమే ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హామీ మేరకు జిల్లాకు ఒక ప్రభుత్వ లేదా ప్రైవేటు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ద్రవిడియన్ యూనివర్సిటీ ప్రధానంగా భాషాపరమైన విశ్వవిద్యాలయమే కావడంతో, చిత్తూరుకు ప్రత్యేకంగా వేరే యూనివర్సిటీ అవసరం ఉందని లోకేష్ చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తుని నియోజకవర్గం తొండంగి మండలంలోని రావికంపాడు హైస్కూలును జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య చేసిన విజ్ఞప్తిపై మంత్రి స్పందించారు. గత ప్రభుత్వ కాలంలో జూనియర్ కళాశాలలు నిర్వీర్యం అయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని పునరుద్ధరిస్తూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు 40 శాతం పెరిగాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు కాంపిటీటివ్ మెటీరియల్ అందిస్తున్నామని వివరించారు. ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాల ఉండేలా నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ లక్ష్యాన్ని పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇక టిటిడి పరకామణిలో చోరీ వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరిపేందుకు త్వరలో ప్రభుత్వం 'సిట్' వేయనున్నట్లు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పారిశ్రామిక వేత్తలను ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నామని అక్టోబరు నుంచి రాష్ట్రానికి వరుస పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. 20లక్షల ఉద్యోగా లకల్పన దిశగా నిర్విరామకృషి జరుగుతోందన్నారు.

## శ్రీవారి ఆలయాలు

>> ప్రాణదానం చేశారు. ఏరోజైతే బ్రహ్మోత్సవాల సమయంలోనే తనపై దాడిజరిగితే , తనకు స్వామివారు ప్రాణదానం చేశారని అన్నారు.ఆ రోజే ప్రాణదాన ట్రస్టుకు శ్రీకారం చుట్టినట్లు సిఎం చంద్రబాబు గుర్తుచేశారు.. స్వామివారి దేవాలయాల నిర్మాణంలో అవసరమైతే దాతల సహాయం తీసుకుని ముందుకు వెళ్తామని అన్నారు. ప్రాణదాన ట్రస్టుకు 709 కోట్లు ఉన్నాయని అందులో 21కోట్లు ఖర్చు పెట్టారు, 688 కోట్లు రూపాయలు ఉందని అన్నారు. రాయలసీమలో వైద్యసదుపాయాల కల్పించే విదంగా ఈ కార్యక్రమం ముందుకు వెళ్తోందని వివరించారు. శ్రీవారి సేవకులలో 12 లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు శ్రీవారిసేవకులు ఉన్నారని వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న వీరందరికీ కూడా రేటింగ్ ఇచ్చి ఇక్కడు వచ్చేల శ్రీవారి కార్యక్రమాలలో భాగస్వామ్యులు అయ్యేల చూడాలని చెప్పారు. పచ్చదనంలో తిరమల 80శాతంగా ఉందన్నారు. ప్రతి అంశాన్ని లాజికల్‌గా తీసుకోవాల్సిన అవసరంఉందని సిఎం నొక్కి చెప్పారు. పవిత్రతను కాపాడటానికి మనందరం ముందుకురావాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. అనంతరం ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌తో కలిసి సిఎం చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారాలోకేశ్ దంపతులు పెద్దశేషవాహనసేవలో పాల్గొన్నారు.

## హైకోర్టులో విచారణ

>> సెక్రటరీ, స్పీకర్ కార్యాలయ కార్యదర్శి, న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శిలతో పాటు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, శాసనవ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌లను ప్రతివాదులుగా పేర్కొన్నారు. అసెంబ్లీలో సభా నాయకుడి తర్వాత ప్రతిపక్ష నేతతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించే సంప్రదానికి వీడ్కోలు పలికారని, సిఎం, మంత్రులు ప్రమాణం తర్వాత తనకు అవకాశం ఇచ్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌కు లేఖలు రాశాను. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు

>> తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలకు ఉపరాష్ట్రపతి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తన పర్యటనలో భాగంగా ఆయన దుర్గగుడి చేరుకుని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి, ఆలయ పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ తదితరులు ఉపరాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేలా సదుపాయాలు కల్పించారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా రాధాకృష్ణన్ విజయవాడ కనదుర్గమ్మను దర్శించుకున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గానూ అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈసారి ఉపరాష్ట్రపతి తన భార్య సుమతి, కుటుంబ సభ్యులతో కలిసి జగన్మాత ఆలయానికి వచ్చి అన్నపూర్ణాదేవి అలంకరణలోని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు విశేష భోగ నివేదన అనంతరం ఉపరాష్ట్రపతి ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు

అమ్మవారి గర్భగుడిలోకి ప్రవేశించిన ఉపరాష్ట్రపతి గోడలపై అమ్మవారి అలంకరణ విశేషాలతో కూడిన ఫొటోలను, ధ్వజస్తంభాన్ని దర్శించుకుని నమస్కరించారు. అంతరాలయంలో మాతాన్నపూర్ణేశ్వరి ఎంతో సౌందర్యంగా భిక్షాందాహి అంటూ పరమేశ్వరుడు పాత్ర పట్టుకుని నిలుచున్న అలంకరణను ఉపరాష్ట్రపతి దంపతులు ఎంతో తన్మయత్వంతో తిలకించి పులకించారు. లలితాత్రిపురసుందరీదేవి నామాలు, ఖడ్గమాల అర్చనతో అమ్మలగన్న అమ్మకు పూజలు చేసిన పండితులు, ఉపరాష్ట్రపతి, ఇతర కుటుంబ సభ్యుల పేరిట అర్చన చేశారు. దుర్గాష్టకాన్ని ఉపరాష్ట్రపతి పఠించి, అమ్మ ఎదుట తన భక్తిని చాటుకున్నారు.

అనంతరం పండితులు వేద ఆశీర్వచనం పలికారు. మరింత ఉన్నత హోదా పొందాలని ఆకాంక్షించారు. విజయవాడ అమ్మవారి ఆలయ విశిష్టతగురించి పండితులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి ప్రసాదాన్ని పండితులు అందజేశారు. ఆలయం తరపున అమ్మవారి చిత్రపటం, పట్టువస్త్రాలను కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనానాయక్ బహుకరించారు. అనంతరం ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పున్నమి ఘాట్ వద్ద నిర్వహించిన విజయవాడ ఉత్సవ్‌లోకూడా పాల్గొన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొనడం స్థానిక ప్రజలకు ఉత్సాహాన్ని కలిగించింది. ఆయన పర్యటనతో ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణ లభించింది.

**స్వాగతం పలికిన గవర్నర్, సిఎం**

విజయవాడ చేరుకునే ముందు గన్నవరం విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రెండ్రోజుల ఎపి పర్యటనలో భాగంగా ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విమానాశ్రయానికి చేరారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, పలువురు ఉన్నతాధికారులు, మంత్రులు, ఎంపీలు, కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి పోలీసులు గౌరవ వందనం చేశారు.ఉపరాష్ట్రపతి రోడ్డు మార్గంలో విజయవాడ చేరుకున్నారు. ఇంద్రకీలాద్రిపై శ్రీకనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం విజయవాడ ఉత్సవ్ 2025 కార్యక్రమం ముగించుకుని తిరుపతికి తిరుగు ప్రయాణమైన భారత ఉపరాష్ట్రపతి దంపతులు సీపీ రాధాకృష్ణన్ ఆర్ సుమతి లకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## తెలుగుభాష ఎంతో మధురం

>>వికసిత భారత్ అనేది ఒక కల కాదు, అది నిజం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తోందని అన్నారు. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య రంగాల్లో కూడా రాష్ట్రం విశేష పురోగతిని సాధిస్తోందని తెలిపారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా విజయవాడకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. కనకదుర్గ అమ్మ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం నిక్షిప్తమై ఉంది అని భావోద్వేగంగా తెలిపారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో మెరిసిపోతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముందడుగు వేస్తున్నారని.. సాంప్రదాయంతో సాంకేతికతను, సంస్కృతితో సృజనాత్మకతను, వారసత్వ సంపదతతో అభివృద్ధిని సమ్మిళితం చేసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో టూరిజం వేగంగా అభివృద్ధి చెందుతుందని, లోకల్ టూ గ్లోబల్ దిశగా అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఇటువంటి ఉత్సవాల నిర్వహణ ద్వారా ఎందరో హస్తకళాకారులు రూపొందించిన ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ లభిస్తుందన్నారు. ఎంతో మంది కళాకారులకు ఉత్సవాలు ఉపాధిని కల్పిస్తున్నాయని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలియజేశారు..

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

>> ఇచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని ఆయన తెలిపారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

## రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక

>> తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. అలాగే కేబినెట్ బీహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్‌తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది.

రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోడీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

>> ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు మృతిచెందగా... మరో సభ్యురాలు లొంగిపోయారు. పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విభేధాలతో సతమతమవుతున్న క్రమంలో మావోయిస్టు పార్టీకు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా దంతెవాడ జిల్లాలో 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ లొంగుబాటు వివరాలను బస్తర్ రేంజ్ ఐజి పి.సుందర్‌రాజ్ వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన లోన్‌వర్రాట్టు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్న 71 మంది లొంగిపోయారని, వీరిలో 21 మంద మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస విధానం ప్రకారం తక్షణ సహాయంగా రూ.50వేల నగదును అందజేస్తామని, నైపుణ్య, అభివృద్ధి శిక్షణ, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి అవకాశాలు వంటివి వీరికి లభిస్తాయని అన్నారు. నేటి వరకు ఈ కార్యక్రమం ద్వారా (లోన్‌వర్రాట్టు) ప్రచారం ద్వారా 1113మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 297 మందిపై రివార్డు కలిగి ఉన్నారని, దంతెవాడ జిల్లాలోనే గత 19 నెలల్లో 461 మంది నక్సలైట్లు లొంగిపోగా వీరిలో 129 మంది రివార్డు కలిగి ఉన్నారని అన్నారు. హింస, ఉగ్రవాదం వలన సాధించేది ఏమీ లేదని, అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మావోలందరూ తమ కుటుంబాలు, మరియు సమాజం కోసం హింసా మార్గాన్ని విడిచి శాంతి, అభివృద్ధి వైపు పయనించాలని అన్నారు. ఈ సమావేశంలో దంతెవాడ రేంజ్ డిఐజి కమలోచన్ కశ్యప్, సిఆర్‌పిఎఫ్ డిఐజి (ఆపరేషన్స్) రాకేష్‌చౌదరి, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్, సీఆర్పీఎఫ్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


బి1/91/2025, తేది.23.09.2025 **ఫారమ్ నెం.VI (ఎ)**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 10, సబ్ రూల్(1) ననుసరించి)

రి.క.నెం.129/2025/ఎ తేది. .09.2025

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన **ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కోయరాజమండ్రి** గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా **వరరామచంద్రపురం మండలం చొక్కనపల్లి గ్రామము, చింతూరు డివిజన్, అల్లూరి సీతరామరాజు జిల్లా లో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులకు ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం డివిజన్ బుట్టాయిగూడెం మండలం కోయరాజమండ్రి** గ్రామం నందు భూమికి భూమి కేటాయింపు నిమిత్తం అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్ట పరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు.

స్పెషల్ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలక్టరు(భూసేకరణ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ స్పెషల్ డిప్యూటీ కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్- 1, కొవ్వూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు(క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60(అరవది) దినములలోగా ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ స్పెషల్ డిప్యూటీ కలక్టరు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ - 1, కొవ్వూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

జిల్లా : ఏలూరు మండలం: బుట్టాయిగూడెం గ్రామం : కోయరాజమండ్రి

| వ. సంఖ్య | ఎల్.పి. నెం. | సర్వే నెం. | వివరణ | భూసేకరణ క్రింద విస్తీర్ణం | సంబంధించిన అనుభవదారుని పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 702 | 196/2 | స.పుంజ | 1.16 | ముప్పిన నాగేశ్వర రావు తండ్రి లక్మయ్య | ఎల్.పి. నెం.492 | ఎల్.పి.నెం. 705, 706, 1348 | ఎల్.పి.నెం. 701 | ఎల్.పి.నెం. 703 | ఖాళీస్థలం |
| 2 | 1088 | 281/1 | స.పుంజ | 3.09 | దగ్గు వెంకట మహేశ్వర రావు తండ్రి సుబ్బారావు | ఎల్.పి.నెం. 1083 | ఎల్.పి.నెం. 1089, 1090 | ఎల్.పి.నెం. 1085, 1086, 1087 | ఎల్.పి.నెం. 1091, 1096 | ఖాళీస్థలం |
| 3 | 1083 | 281/1 | స.పుంజ | 2.41 | దగ్గు సత్యనారాయణ తండ్రి సుబ్బారావు | ఎల్.పి.నెం. 1025 | ఎల్.పి.నెం. 1088, 1096 | ఎల్.పి.నెం. 1027, 1081, 1082, 1084, 1085 | ఎల్.పి.నెం. 1097, 1017 | ఖాళీస్థలం |
| 4 | 1206 | 334/1A1, 334/2B | స.పుంజ | 1.63 | ముదునూరి ప్రసన్న తండ్రి వెంకట రాము | ఎల్.పి.నెం. 1205 | ఎల్.పి.నెం. 1208 | ఎల్.పి.నెం. 1207 | ఎల్.పి.నెం. 1204, 1200 | ఖాళీస్థలం |
| 5 | 813 | 161/1 161/1 | స.పుంజ | 1.60 | చిట్రాజుల వెంకట రాము బ్రహ్మాదార్యులు తండ్రి మంగయ్యదార్యులు | ఎల్.పి.నెం. 814 | ఎల్.పి.నెం. 867, 876, 869 | ఎల్.పి.నెం. 831, 832, 833, 834 | ఎల్.పి.నెం. 808, 803, 802, 877, 807, 809 | ఖాళీస్థలం |
| | 877 | | | | | ఎల్.పి.నెం. 802 | ఎల్.పి.నెం. 876 | ఎల్.పి.నెం. 813 | ఎల్.పి.నెం. 878 | |
| 6 | 1085 | 326/1A 326/1 | స.పుంజ | 2.15 | దగ్గు వెంకట రావు తండ్రి దొరయ్య | ఎల్.పి.నెం. 1084 | ఎల్.పి.నెం. 1086 | ఎల్.పి.నెం. 1029 | ఎల్.పి.నెం. 1083 | ఖాళీస్థలం |
| 7 | 1074 | 327/1B | స.పుంజ | 1.03 | పాలపల్లి ముసలయ్య తండ్రి వెంకన్న | ఎల్.పి.నెం. 1073 | ఎల్.పి.నెం. 1075 | ఎల్.పి.నెం. 1070 | ఎల్.పి.నెం. 1030 | ఖాళీస్థలం |
| 8 | 181 | 126 | స.పుంజ | 4.00 | బండి వరలక్ష్మి భర్త రామకృష్ణ | ఎల్.పి.నెం. 182, 178 | ఎల్.పి.నెం. 200, 205 | ఎల్.పి.నెం. 183, 1334 | ఎల్.పి.నెం. 177,179, 180, 201, 202, 203, 204 | ఖాళీస్థలం |
| 9 | 456 | 187/1 | స.పుంజ | 3.65 | కుంజం పద్మావతి | ఎల్.పి.నెం. 448, 454, 455 | ఎల్.పి.నెం. 532 | ఎల్.పి.నెం. 447, 533 | ఎల్.పి.నెం. 457 | బోరు-1, రాడి-5, వేప-5, టేకు-5 |
| మొత్తం | | | | 20.72 | | | | | | |

కె.సతీష్
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
ఆర్.ఎం.సి.యూనిట్-1, కొవ్వూరు

సం/- యస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం


## వరదపోటు

>> గేట్లను పైకి ఎత్తి దిగువకు 4.11 లక్షల క్యూసెక్కులను సముద్రం లోకి విడుదల చేస్తున్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం విజయవాడ ఘాట్లలో 5 ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను ఇక్కడ ఏర్పాటు చేసామని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ప్రఖర్ జైన్ తెలిపారు. దసరా ఉత్సవాలు సందర్భంగా అధికార యంత్రాంగానికి ప్రత్యేక సూచనలు చేసారు. నది ఘాట్ల వద్ద భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి భద్రతా చర్యలకు పోలీసు, నీటి పారుదల, మునిసిపల్ సిబ్బంది ఘాట్ల దగ్గర ఉండాలి. నది ప్రమాద స్థాయి తెలియజేసే బారికేడింగ్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దసరా ఉత్సవాలు సందర్భంగా అధికార యంత్రాంగానికి ప్రత్యేక సూచనలు చేసారు. నది ఘాట్ల వద్ద భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి. భద్రతా చర్యలకు పోలీసు, నీటిపారుదల, మునిసిపల్ సిబ్బంది ఘాట్ల దగ్గర ఉండాలి. నది ప్రమాద స్థాయి తెలియజేసే బారికేడింగ్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ విషయంలో భక్తులు అధికారులకు సహకరించాలని కోరారు.

## బిల్లులకు ఆమోదం

>> బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి సభలో ప్రవేశపెట్టారు. వీటికి ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, ఎంఎస్ రాజు, బి.రామాంజనేయులు మద్దతు తెలిపారు. ఈ బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇక స్థానిక సంస్థలకు నాలా ఫీజు ఇచ్చే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సభలో ప్రవేశపెట్టారు. దీనిని ఎమ్మెల్యే పార్థసారథి మద్దతు తెలిపారు. ఎపి వ్యవసాయ భూమి చట్టం 2006 రద్దు చేసేందుకు దీనికి అనుగుణంగా పంచాయతీరాజ్ చట్టానికి సవరణ చేస్తూ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు చేసినప్పుడు చెల్లించే నాలా ఫీజును ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ వసూలు చేస్తోంది. ఇకపై ఈ నాలా ఫీజు స్థానిక సంస్థలకు చెందనుంది. అదే విధంగా మాన్యువల్ స్కావెంజర్ల నియామకం, డ్రై మరుగుదొడ్ల నిర్మాణ నిషేధ చట్టాన్ని రద్దు చేయాలనే తీర్మానాన్ని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిప్రవేశపెట్టారు.దీనిని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## తెలంగాణకు వాయు'గండం'

### 30 దాకా భారీ వర్షసూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు24:** తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనాల ప్రభావంతో రాష్ట్రంలో ఈనెల 30 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. 25న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరొక్క అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

**25-09-2025, గురువారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం శరద్ ఋతువు, శుక్లపక్షం**
తదియ ఉ.7.06
స్వాతి రా.7.09
వర్జ్యం : రా.1.27-3.15
దు.ఉ.10.00-10.48, 2)మ.2.50-3.38
శుభసమయం: ఉ.7.30-8.30, సా.6.45-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** విదేశములకు సంబంధించిన యత్నములకు ఇతరుల పరపతిని నమ్ముకోవడం కన్నా స్వయం కృషి చేయడం ఉత్తమము.

**వృషభం:** జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయంసాధిస్తారు.

**మిథునం:** కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ధనలాభం.

**సింహం:** నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** క్రీడారంగం యందు ఆసక్తిని చూపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన ప్రయత్నలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాల కొనుగోలు చేస్తారు.

**మకరం:** మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**కుంభం:** పలుకుబడి ఉన్నవారితో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** దీర్ఘాలోచనల కన్న సమయ స్ఫూర్తితో వెనువెంటనే తీసుకునే నిర్ణయాల వల్ల లాభపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-09Pg3exHMNWJQEPCAKLTBVG ONG_25-09Pg3exHMNWJQEPCAKLTBVG.qxd 9/25/2025 12:32 AM Page 1



# రాజధానిపై గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడింది : మంత్రి నారాయణ

## - మున్సిపాలిటీల్లో అవినీతిపై హౌస్ కమిటీ వేయాలి: ఎమ్మెల్యే కూన రవికుమార్

## - తగిన సమయంలో చర్చించి చర్యలు తీసుకుంటామన్న మంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని ఏపీ పురపాలక శాఖా మంత్రి పి నారాయణ అన్నారు.ఏపీలో అన్ని మున్సిపాలిటీల సమగ్రాభివృద్దికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.అంతర్గత రహదారులను అభివృద్ది చేస్తామన్నారు.రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు చేపట్టారన్నారు. రాజధాని కోసం 35,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ స్కీం ద్వారా తీసుకున్నామని వెల్లడించారు. భూములిచ్చిన రైతులకు అభివృద్ధి చేసి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. అమరావతిలో చెట్లు తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందని వివరించారు.

అమరావతిలో చెట్లు తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందని వివరించారు.ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863



కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు.

విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

ఆముదాలవలసతో సహా వివిధ పురపాలక సంఘాల పరిధిలో అధికారులు అభివృద్ధికి అడ్డంకులు సృష్టించారని ఆముదాలవలస ఎంఎల్ఏ కూన రవికుమార్ ఆరోపించారు.

అభివృద్ధిపనుల్లో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు.ఈ అరాచకాలపై హౌస్ కమిటీ వేయాలనే డిమాండ్ చేసారు.

దీనిపై తగిన సమయంలో స్పందిస్తామని మంత్రి నారాయణ, డిప్యూటీ స్పీకరు కనుమూరు రఘురామకృష్ణంరాజు ద్వారా వెల్లడించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజల్లో ఎండగట్టండి

**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ, మండల, జిల్లా స్థాయిల్లో ఈ కార్యక్రమాలను బిజెపి విస్తృతంగా చేపట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు నూతనంగా నియమించబడిన పధాధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన నూతనంగా నియమించబడిన రాష్ట్ర పదాధి కారులతో సమావేశం జరిగింది.కొత్తగా నియా మకమైన ఆఫీస్ బేరర్స్‌తో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తొలిసారిగా సమావేశమ య్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావుతో పాటు రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలపై సమీక్ష మరియు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎం ఈలు ఇలా అనేక వర్గాలకు లబ్ధి కలిగేలా జిఎస్‌టిని తగ్గిస్తూ చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, తగ్గించిన జిఎస్‌టి సైతం అమలులోకి రావడం జరిగిందన్నారు. దీనిపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా, అసెంబ్లీ స్థాయిల్లో వినియోగదారులను కలిసి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా స్వదేశీ ఉద్యమంలో భాగంగా అన్ని జిల్లాల్లో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించారు. ముఖ్యంగా సెప్టెంబరు 30వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ జీవన ప్రయాణంపై ప్రత్యేకంగా మేరా దేశ్ పహలే కల్చరల్ కార్యక్రమం హైటెక్ సిటీలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ హైటెక్ సిటీలో మేరా దేశ్ పహలే కల్చరల్ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. దాదాపు 10 వేల మంది పాల్గొనే విధంగా కార్యక్రమం రూపొందించబడిందన్నారు. అదేవిధంగా రాబోయే జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌పై సైతం ఈ సమావేశంలో చర్చించినట్లు, ఈ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. అంతేకా కుండా రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజాసమస్యల పరిష్కారంలో, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష ్య వైఖరిని ఎండగట్టేలా చేపట్టాల్సిన పోరాట కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు చేసిన మోసాలను వివరించి ప్రజల్లో చైతన్యం కల్పించేలా అవగాహన కార్యక్రమాలను జిల్లాలు, అసెంబ్లీ నియోజక వర్గాల స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించా మన్నారు. సమావేశం వివరాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు మీడియాకు వివరించారు. ఈ మీడియా కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్‌లు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులతో అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్

## 26 వరకు 163 గ్రామాల్లో పర్యటన, 27న 8

## జిల్లా కలెక్టరేట్ల ముట్టడి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్,ప్రభాతవార్త,సెప్టెంబరు 24:** రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) కోసం భూమిని కోల్పో యిన రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవాలని ప్రభుత్వం చూస్తోందని భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్టు జాన్ వెస్లీ తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జి నాగయ్య, బండారు రవికుమార్‌తో కలిసి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంబి భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెం ట్‌ను ఇప్పటికి రెండుసార్లు మార్చారని ఇప్పుడు మరోసారి మార్చినప్పటికీ ఇప్పటికీ కూడా ప్రభుత్వం నుంచి దీనిపై స్పష్టమైన వివరణ లేదని జాన్ వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. భూసేకరణలో చిన్న చిన్న రైతుల నుంచే భూమి ని సేకరిస్తున్నారని బడా వ్యక్తుల నుంచి పలుకు బడి ఉన్న వారి భూమిని తీసుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి కోసం రైతుల భూములను తీసుకునే సమయంలో గ్రామసభలను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అటు వంటి సభలను నిర్వహించకుండానే బలవంతంగా రైతుల నుంచి భూములను లాక్కోవాలని చూస్తు న్నారని మండిపడ్డారు. రింగ్ రోడ్డుతోపాటు,రింగ్ రైల్ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఎన్ని ఎకరాలను సేకరించాలని నిర్ణయించిందో ఇప్పటి వరకు స్పష్టం చేయలేద న్నారు. అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం 201 కిలోమీటర్లు అని చెబుతుండగా.. 40వేల నుంచి 45వేల ఎకరాలను సేకరిస్తున్నట్టు పత్రికల్లో వార్తలొస్తున్నాయన్నారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. రైతుల నుంచి సేకరించే భూములకు మార్కెట్ రేటుకి అదనంగా 3 రెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి భూమికి భూమిని ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్ఆర్ఆర్, రింగ్ రైల్ ప్రాజెక్టుల మూలంగా భూమిని నష్టపోయే నిర్వాసితులకు అండగా ఉంటామన్నారు. భూమిని కోల్పోతున్న యాదాద్రి భువనగిరి, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ 8 జిల్లాల్లోని 163 గ్రామాల్లో ఈ నెల 26లోపు పర్యటనలు చేపట్టనున్నట్టు తెలిపారు. 27న కలెక్టరేట్ ముట్టడి చేపడతామని తెలిపారు. అక్టోబర్ 5లోపుగా ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చి, భూనిర్వాసితులను ఆదుకోకుంటే.. అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహి స్తామని.. అసరమైతే ముఖ్యమంత్రి ఇంటి ముట్ట డికి వెనుకాడబోమని జాన్ వెస్లీ హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా గాజులరామారంలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న వారికి కరెంట్ కట్ చేసి ఇతర సౌకర్యాలను తొలగించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిప డ్డారు. వెంటనే వారికి అక్కడే వారికి ఇళ్లనిర్మాణం చేపట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పాలస్తీనాపై అమెరికా సహకారంతో ఇజ్రాయిల్ దాడి చేస్తుందని దీనిని ప్రపంచ వ్యాప్తంగా 145 దేశాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. పాలస్తీనాకి సంఘీభావంగా అక్టోబర్‌లో కలిసొచ్చే వామపక్ష పార్టీలతోపాటు, సంఘాలతో కలిసి హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన చేపట్టాలని నిర్ణయించినట్టు జాన్ వెస్లీ తెలిపారు.

# అన్నపూర్ణగా జగన్మాత

## - దుర్గమ్మను దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



కాళహస్తి దేవస్థానం నుండి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** సకల లోకాలలోని జీవాలకు తల్లిగా ఆకలితీర్చే శ్రీ అన్నపూర్ణాదేవిగా బెజవాడ కనకదుర్గమ్మవారు బుధవారం భక్తులకు అభయ ప్రధానం చేశారు. ఎడమ చేతిలో బంగారు అక్షయ పాత్ర, కుడిచేతిలో గరిట పట్టుకుని పరమశివునికి అన్నం వడ్డిస్తున్న శ్రీఅమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి బుధవారం భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. మొత్తం 58వేల మంది భక్తులు సాయంత్రం 5 గంటలవరకు దుర్గమ్మవారినిదర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

- శ్రీకాళహస్తీ పట్టువస్త్రాలు: దుర్గమ్మవారికి శ్రీకాళహస్తీశ్వరుని ఆలయం నుండి పట్టువస్త్రాలు బుధవారం అందాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌కుమార్, ఆలయ ఇఓ టి బాపిరెడ్డిలు పట్టువస్త్రాలు తీసుకుని దుర్గమ్మవారి ఆలయానికి రాగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతించి శ్రీ అమ్మవారి సన్నిధికి తీసుకెళ్ళారు. శ్రీ దుర్గమ్మవారివద్ద పట్టువస్త్రాలుంచి పూజాదికాలు నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, ఇఓల బృందానికి శ్రీ దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - నిరంతరం పర్యవేక్షణచేస్తున్న కలెక్టర్, సబ్‌కలెక్టర్లు: దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మీషా, సబ్‌కలెక్టర్ ఇలక్కియ పరిశీలిస్తూ పలు సూచనలందిస్తున్నారు.



మీడియాపాయింట్లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి గజేంద్రసింగ్

- దుర్గమ్మవారి సేవలో విఐపిలు: శ్రీ అన్నపూర్ణాదేవి గా దర్శనమిచ్చిన బెజవాడ దుర్గమ్మవారిని పలువురు విఐపిలు దర్శించుకున్నారు. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఏపి డిప్యూటి స్పీకర్ రామకృష్ణంరాజు, ఎమ్మెల్యే గౌతు శిరీష తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.

# లోపబూయిష్టంగా ఉల్లిపాయల విక్రయాల నిర్వహణ

## - రైతు బజార్లో కనిపించని విక్రయాలు

**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఉల్లిపాయల పంట దిగుబడి ఆశించిన మేర కన్నా అధికంగా రావడంతో ఉల్లి రైతుకు కష్టాలు మొదలయ్యాయి. దీంతో కర్నూలు మార్కెట్లో ఉల్లిపాయలు కొనే నాధుడే లేడు. కొనుగోలుదారుల జాడలేక ఉల్లి రైతు దిక్కుతోచని స్థితికి చేరుకున్నాడు. దీన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతుకు మేలు చేయాలన్న ఉద్దేశంతో రైతు వద్ద కేజీ రూ.25 లకు కొనుగోలు చేసి, రైతు బజార్లలో రూ.12 లకే 1 కేజీ వంతున విక్రయాలు సాగించింది. మార్కెటింగ్ శాఖ తరుపున అన్ని జిల్లాల్లో ఆగష్టు మాసం చివరిలో ఉల్లిపాయల విక్రయ కేంద్రాలు ప్రభుత్వమే ప్రారంభించింది. దీంతో ప్రజలంతా ఉల్లిపాయలు తక్కువ ధరకే అందుతాయని భావించినా, ఆ ఆశ నిరాశగానే మిగిలిపోయింది. ప్రారంభించిన నాటి నుంచి ఉల్లిపాయల విక్రయ కేంద్రాలపై, ప్రభుత్వ చిత్తశుద్ది కొరబడడంతో ఆదిలోనే అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. నెల్లూరులోని రెండు రైతు బజార్లలో ప్రభుత్వం అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ తరుపున విక్రయ కేంద్రాలు ప్రారంభించింది. ఈ విక్రయ కేంద్రాలు నవాబు పేట రైతు బజార్లో ఒకటి కొనసాగగా, రెండవది ఫత్తే ఖాన్ పేట రైతు బజార్లో ప్రారంభించారు. అంత వరకు భాగానే ఉన్నా ఫత్తేఖాన్ పేట రైతు బజార్‌కు నాసిరకం ఉల్లిపాయలు రావడంతో ప్రజలు వీటి కొనుగోలుకు విముఖత చూపారు. ఇక్కడకు వచ్చే ఉల్లిపాయల దిగుమతిని ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌కు అప్పగించింది. నవాబు పేట రైతు బజార్‌కు నాణ్యమైన ఉల్లిపాయలు అందించగా, ఫత్తేఖాన్ పేట రైతు బజారుకు మాత్రం కొని తినలేనంత నాసిరకం సరుకును మార్క్‌ఫెడ్ అందజేసింది. ఈ నాసిరకం ఉల్లిపాయలపై గతంలో వార్త జాతీయ దినపత్రికలో కథనాలు ప్రసారం చేసినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం కలగలేదు. ఫత్తేఖాన్ పేట రైతు బజార్లో ఉల్లి విక్రయ కేంద్రాన్ని సందర్శించిన ప్రభాతవార్త,అక్కడ ఉల్లిపాయల విక్రయ కేంద్రం కనిపించకపోవడంతో అవాక్కయ్యారు. ప్రభుత్వం ప్రచార ఆర్భాటంగా ప్రారంభించిన ఉల్లి విక్రయ కేంద్రం ప్రస్తుతం బోసి పోయి కనిపిస్తోంది. ఇదేమని మార్కెటింగ్ శాఖ అధికారులను ప్రశ్నించగా ఉదయమే ఉల్లి సరుకు అయిపోయిందని, అందువల్లనే విక్రయ కేంద్రం లేదన్నారు. ఏ లక్ష్యంతో చౌక ధరకు ఉల్లి విక్రయం అని ప్రభుత్వం ఏర్పాటు చేసిందో అధికారుల ఉదాసీన వైఖరితో ఆ లక్ష్యం నీరుగారుతోంది. ఉల్లిపాయల కోసం రైతు బజార్‌కి వచ్చిన ప్రజలు అక్కడ ఉల్లిపాయలు విక్రయించకపోవడంతో ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు.

అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారుల సమన్వయ లోపం కారణంగానే, ఈ ఉల్లి విక్రయ కేంద్రాలు ఇలా తయారయ్యాయి. నాణ్యమైన ఉల్లిపాయలను ఇకనైనా అందించాలని పగటిపూటంతా విక్రయాలు అందుబాటులో ఉండేలా చూడాలని నెల్లూరు నగర ప్రజలు కోరుతున్నారు.

# కుమార్తెనే కిడ్నాప్ చేసిన తల్లిదండ్రులు

**కీసర,సెప్టెంబరు24,ప్రభాతవార్త:** కని పెంచి పెద్ద చేసిన కన్న కూతురిని కిడ్నాప్ చేసిన సంఘటన బుధవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి లోని నర్సంపల్లి గ్రామానికి చెందిన జలగం ప్రవీణ్ (26),జలగం శ్వేత (23) గత 7 సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు.కాగా ఇంట్లో ఎవరికి చెప్పకుండా గత జులై 11వ తేదీన నగరంలోని ఆర్య సమాజంలో వివాహం చేసు కున్నారు. అనంతరం సికింద్రాబాద్‌లో కాపురం పెట్టారు.

ప్రేమ వివాహం చేసుకున్న తరువాత ప్రవీణ్ తన భార్యను బాగా చూసుకుంటున్నాడు.కాగా గత కొన్ని రోజులుగా తన తల్లి పద్మ ఆరోగ్యం బాగాలేక పోవడంతో నెల రోజుల క్రితం తన తల్లిని చూసుకోవడానికి నర్సంపల్లి గ్రామానికి ప్రవీణ్ తన భార్యతో వచ్చాడు. కాగా మంగళవారంరాత్రి తన మామ జలగం బాలనర్సింహ్మా కొంత మందితో ఇంటిపైకి వచ్చి నానా రబస చేశాడు.వెంటనే ప్రవీణ్ తల్లితో సహా వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.పోలీసులు వెంటనే స్పందించకపోగా ఉదయాన్నే వస్తామని వాళ్లకు చెప్పి పంపించారు. చేసేది ఏమిలేక ప్రవీణ్ ఇంటికి వెళ్లి పోయాడు. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో జలగం బాల్‌నర్సింహ్మా అతని భార్య మహేశ్వరి,బావమరుదులు,

కొంత మంది వ్యక్తులతో కలిసి ప్రవీణ్ ఇంటిపై దాడి చేసి వారి కళ్లలో కారంపొడి చల్లి తన భార్య శ్వేతకు నోట్లో గుడ్డలు కుక్కి విచక్షణా రహితంగా కర్రలతో కొట్టి ఎదురు వచ్చిన వారిని కూడా కొట్టి తన భార్యను కారులో కిడ్నాప్ చేశారని ప్రవీణ్ తెలిపారు.గత కొంత కాలంగా నాకు బెదిరింపు ఫోన్ కాల్స్ చేశారని ప్రవీణ్ తెలిపారు.

**పోలీసులు నిర్లక్ష్యమే కారణమా?:** నర్సంపల్లిలో జరిగిన కిడ్నాప్ సంఘటన బుధవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోక పోవడమే వల్లనే ఇలా జరిగిందని గ్రామస్తులు, బంధువులు ఆరోపించారు.

**సిఐ ఆంజనేయులు వివరణః** నర్సంపల్లిలో బుధవారం జరిగిన సంఘటన విషయమై 'ప్రభాతవార్త' కీసర సిఐ ఆంజనేయులును వివరణ కోసం ఫోన్ చేయగా స్పందించకపోవడం గమనార్హం.

# బనకచర్ల గోదావరి నీటిలో వాటా కోరుతున్న కర్ణాటక

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 423 టిఎంసిల గోదావరి జలాలు కృష్ణాబేసిన్‌కు తరలించుకోవడానికి ప్రీ ఫీజుబిలిటి రిపోర్టు రూపొందించడంతో కర్నాటక కృష్ణాజలాలలో అదనంగా 112 టిఎంసిలు నీరు కేటాయించాలని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం నుంచి 80టిఎంసిలు కృష్ణానది పరివాహక ప్రాంతంకు తరలించేందుకు ఆమోదం పొందడంతో కర్నాటక ఇప్పటికే కృష్ణాబేసిన్‌లో 21 టిఎంసిలు అదనంగా నీటి వాటా పొందేందుకు అనుమతి పొందడంతోపాటు నీటిని ఉపయోగించుకొంటున్నదని కర్నాట నీటి వనరుల శాఖ అదనపు చీప్ సెక్రటరీ గౌరవ్‌గుప్తా కేంద్రజలశక్తికి రాసిన లేఖలో తెలిపింది. 1978 ఆగస్టు 4నజరిగిన గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అంతరాష్ట్ర ఒప్పంద ప్రకారం ప్రస్తుతం పోలవరం నుంచి అదనంగా పొందుతున్న 100 టిఎంసి నీటి కృష్ణాబెసిన్‌కు పొందుతున్న దృష్ణా26.25 టిఎంసిల కృష్ణానీటి వినియోగం ప్రారంభించబోతుందని లేఖలో గౌరవ్‌గుప్తా పేర్కొన్నారు.అంతే కాదు గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 115 రోజులలో రోజుకు రెండు టిఎంసిల చొప్పన గరిష్ఠంగా 243టిఎంసిలకు మించకుండా ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజ్‌బిలిటి రిపోర్టు నివేదించడంతో అదనంగా కృష్ణాకు 64.7టిఎంసి కృషాజలాలు వినియోగంకు కర్నాటకు ఎప్పుడు అనుమతి ఇస్తారో తేదిని తెలియజేయాలని కర్నాట అభ్యర్థించింది. 2000మే 31కి ముందు ఉన్న నిబంధనను కెడబ్ల్యుడిటి-2 సవరించారు.

# ఎన్నికల వేళ బీహార్‌కు ప్రధాని మోడీ వరాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌కు ప్రధాని మోడీ మళ్లీ వరాలు కురిపించారు. బుధవారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు రూ.6 వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ వివరాలను, రైల్వే,సమాచార మంత్రి మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ర్వైల్వేకు సంబంధించి బీహార్‌లో రూ.2,192 కోట్లతో భక్తియార్‌పుర్‌రాజ్‌గిర్‌తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్ అరెరాజ్ బెతియా మధ్య రూ.3,822 కోట్లతో 78.9 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా బెతియా మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుందని పేర్కొంది. వీటితోపాటు దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలి పింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఈపథకంలో 24,736 కోట్లరూపాయల కార్పస్‌తోనౌకా నిర్మాణానికి ఆర్థికసాయం అందించేపథకం 2036 మార్చి 31వరకూ పొడిగించాలని, అంతేకాకుండా 20వేల కోట్లతో మారిటైమ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు కూడా ఆమోదం తెలిపింది. దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని 4.5 మిలియన్ టన్నులకు విస్తరించేలక్ష్యంతో రూ.19,989 కోట్ల వ్యయంతో నౌకా నిర్మాణ అభివృద్ధి పథకాన్ని కేబినెట్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయ డంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5 వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ రెండు పథకాలకు సంబం ధించి మొత్తం 15,034.50 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. ఈ మొత్తంలోకేంద్రం 10,303.20 కోట్లు భరిస్తుండగా రాష్ట్రాల వాటా 4731.30 కోట్లుగా ఉంది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. అదేవిధంగాశాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగం, శాస్త్రపారిశ్రామిక పరిశోధన మండలి పరిధిలో సామర్థ్యం అభివృద్ధి,మానవవనరుల అభివృద్ధిపథకానికి ప్రధానిమోడీ కేబినెట్ 22,277.397 కోట్ల నిధులకు ఆమోదం తెలి పారు. 2021-2025-26 వరకూ ఈ పథకం వ్యయం 2277.40 కోట్ల వ్యయం కాగలదని అంచనా. దేశంలో ఖనిజాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్లప్రోత్సాహక పథకానికి కూడా మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధాన ఖనిజాల వెలికితీతకోసం బ్యాటరీ వ్యర్థాలు, ఇ-వ్యర్థాల రీసైకిల్ సామర్థ్యం వృద్ధికి ఈప్రోత్సాహకలు ఆమలుచేస్తుంది. 2025-26 నుంచి 2030-31వరకూ ఆరేళ్లపాటు ఈ ప్రోత్సాహక పథకం అమలవుతుంది.40 కిలోటన్నుల ఖణిజవనరుల వార్షిక ఉత్పత్తిని సాధించడం, 270 కిలో టన్నుల వార్షి రీసైక్లింగ్ సామర్థ్యం పెంచడం ఇందుకు మూలకారణంగా చెపుతున్నారు. దీనివల్ల 8 వేలకోట్ల పెట్టుబడులు రావడంతోపాటు సుమారు 70వేలమందికిపైగా ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా రైల్వే ఉద్యోగులకు 78 రోజుల పనితీరు ఆధారిత బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద మొత్తం 10.91వేల 146 మంది రైల్వే ఉద్యోగులకు 1865.68 కోట్ల చెల్లింపునకు మోడీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి ఉద్యోగికి 78 రోజుల వేతనానికి సమానమైన పిఎల్‌బి కింద చెల్లించే గరిష్టమొత్తం 17,951 రూపాయలుగా ఉంటుంది. ట్రాక్ మెయింటెనర్లు, లోకోపైలట్లు, రైలు గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు సాంకేతిక నిపుణులు, సహాయకులు, పాయింట్స్ మన్, మినిస్టీరియల్‌సిబ్బంది ఇతరగ్రూప్ సి సిబ్బంది వంటి వివిధ కేటగిరీల్లోని రైల్వేసిబ్బం దికి చెల్లిస్తారు. రైల్వేలు రికార్డుస్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును లోడ్‌చేయ డంతోపాటు 730 కోట్ల ప్రయాణీ కులను వారివారి గమ్యస్థానాలకు చేర్చినట్లు రైల్వేలు వెల్లడించాయి.

# డల్లాస్ ఇమ్మిగ్రేషన్ సెంటర్ వద్ద కాల్పులు

## ఐసిఇ కేంద్రంలో ముగ్గురు మృతి

**డల్లాస్,(యుఎస్), సెప్టెంబరు 24:** అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్‌కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ే ంద్రంపై ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో ఐసిఇకి చెందిన ముగ్గురు సిబ్బంది చనిపోగా కాల్పులు జరిపిన దుండగుడు కూడా చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. ఐసిఇ తాత్కాలిక డైరెక్టర్ టాడ్ లియాన్స్ మాట్లాడుతూ సిఎన్ ఎన్‌తో బుధవారం ఇంటర్వ్యూ జరుగుతుండగానే కాల్పులుజరిగాయన్నారు. కాల్పుల్లో గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించామని, మూడో వ్యక్తి చనిపోయినట్లు తెలిపారు. పార్క్‌ల్యాండ్ ఆసుపత్రికి ఇద్దరు రోగులను తరలించారు. ఐసిఇ కేంద్రం సమీపంలోని భవనంపైనుంచి గుర్తుతెలీని వ్యక్తి ఒకరు హటాత్తుగా కాల్పులుప్రారంభించారని దర్యాప్తు అధికారులు తెలిపారు. హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టినోయెమ్ మాట్లాడుతూ సమగ్ర వివరాలు కోరామని ఏజెన్సీ వివరాల ప్రకారం ఎక్కువమందికి గాయాలు అయ్యాయని ఐసిఇ క్షేత్రస్థాయి కార్యాలయంవదనదనే ఈ సంఘటన జరిగిందని అన్నారు. కాల్పులకు గల అసలు కారణం ఏమిటన్నది తెలియరాలేదు. కాగా ఈ దాడిలో టెక్సాస్ ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ కేంద్రంలోని పోలీస్ అధికారికి మెడభాగంలో గాయాలు కావడంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించామన్నారు. ఆగంతకులు ఒకరికంటే ఎక్కువమంది ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

# అక్టోబర్ నుంచి పాట్నాకు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్,సెప్టెంబరు24, ప్రభాతవార్త:** రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో కాజీపేట నుంచి చర్లపల్లి మీదుగా పాట్నాకు ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు రైల్వేశాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.అక్టోబర్ నుంచి జనవరి 2వ తేది వరకు ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగిస్తాయని వివరించింది.పాట్నా నుంచి చర్లపల్లి మధ్య నడిచే 03253 నంబర్ గల రైలు అక్టోబర్1 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రతి సోమ,బుధవారాల్లో ఉంటుంది. అదేవిధంగా చర్లపల్లి నుంచి పాట్నా మధ్య నడిచే 07255 నంబర్ గల రైలు అక్టోబర్ 3వ తేదీ నుంచి జనవరి 2 తేదీ వరకు ప్రతి బుధవారం ప్రయాణికులకు అందుబాటులో ఉండనుంది.చర్లపల్లి నుంచి పాట్నా మధ్య నడిచే 07256 నెంబర్ మరో రైలు అక్టోబర్ 3 నుంచి వచ్చే ఏడాది జనవరి 2 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగించనుందని తెలిపింది. ప్రత్యేక రైళ్లు కాజీపేట,పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, గోందియా, దుర్గ్, రాయ్‌పూర్, బిలాస్‌పూర్, ఝూర్సు గూడ,రూర్కెలా,హతియా,రాంచి,బొకారో స్టీల్ సిటీ, గోమోహ్, కొడెర్మా, గయా,జెహనాబాద్ స్టేషన్లలో ఆగుతాయని అధికారులు పేర్కొన్నారు.

వార్త


పుస్తకాలు మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో.

-ఆస్కార్ వైల్డ్

# పనిగంటలు ఎన్ని?

దేశ కాల మాన పరిస్థితులను బట్టి శ్రామికశక్తి, ఉత్పాదకతల బేరీజులో మానవ వనరుల వినియోగానికి విలువకట్టే దిశగా ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి. ఇప్పటికే కంప్యూటర్ సంస్థల్లో పని గంటల విషయమై చర్చ బయలుదేరింది. చికాగో నగరంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన కార్మిక శ్రామిక వర్గం 8 గంటల పనికాలాన్ని సాధించుకోవడానికి ఎన్నో ఆపసోపాలు పడింది. కార్మికులు పని యంత్రాలుగా నిరంతరం పనిచేసే ప్రదేశాలకే అంకితమైపోవాలన్న భావన నుండి బయటపడి ఎన్నో వెసులుబాట్లు సాధించుకున్నాయన్న తరుణంలో పని గంటల పెంపు ఆలోచన సమయోచితం కాదేమో!కార్మికుల ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన రెండింటికీ ఒకదానికొకటి ముడిపడి ఉన్న తరుణంలో కొత్త నిర్ణయాలు వారిని ఏవిధంగా ఇబ్బంది పెడతాయో కాలక్రమేణా తెలిసి రాగలవు. కొన్ని నెలల క్రితం వారానికి 90 పనిగంటలు అవసరమంటూ ఎల్ అండ్‌టి చైర్మన్ ఎన్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యల నంతరం ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందన వచ్చింది. ఆ పిమ్మటే పని గంటల విషయమై ముందడుగులు పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో దుకాణాలు, ఫ్యాక్టరీలు ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగాల పనివేళలకు సంబంధించి ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు ప్రతిపాదించి బిల్లు చేసింది. రోజువారీ పని గంటలను పెంచింది. మహిళలకు రాత్రిపూట పనిని నిర్దేశించింది. వారికి రాత్రి షిఫ్టులను అనుమతిస్తూ ఎపి దుకాణాల సంస్థల సవరణ బిల్లు-2025, ఫాక్టరీస్ సవరణ బిల్లులను శాసనసభ ఆమోదించింది కూడా. కొత్త నిబంధనల ప్రకారం దుకాణాలు, ఇతరసంస్థలో రోజువారీ పనిగంటలను 8గంటల నుంచి 10 గంటలకు, ఫాక్టరీల్లో 9 గంటల నుంచి 10 గంటలకు పని సమయాన్ని పెంచారు. కాగా వారానికి మొత్తం పని గంటల పరిమితిని యధాతథంగా 48 గంటలకే పరిమితం చేశారు. దాంతో గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్ టైమ్ పరిమితిని తాజా 144 గంటలకు మార్చారు. కొత్త సవరణలో భాగంగా మహిళలు రాత్రిపూట షిఫ్టులపైఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమకు సమ్మతమైతే రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు షిఫ్ట్ టైమింగ్స్‌ను ఎంచుకోవచ్చు. ఫాక్టరీలలో పనిచేసే ఉద్యోగాలకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విరామంలో కలుపుకొని ఆ పని వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్నచిన్న వ్యాపార సముదాయాలకు కొన్ని నిబంధనల్లో మినహాయింపులున్నాయి. ఇన్ని సడలింపులు, మినహాయింపులు కల్పించే ప్రభుత్వాలు మహిళల విషయంలో పూర్తి భద్రతతోపాటు ఇంటి నుంచి కార్యాలయానికి, కార్యాలయం నుంచి ఇంటికిచేర్చే విషయంలో సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకే ఇస్తూ చట్టం చేసింది. ఫాక్టరీలో భద్రతా ప్రమాణాల విషయంలో నిర్దిష్ట ప్రమాణాలు, జాగ్రత్తలు పాటించాలని లేకుంటే తీవ్రస్థాయిలో క్రమశిక్షణ చర్యలు పాటించాలని ప్రభుత్వం సూచిస్తోంది.ఇంతవరకు ఎన్నో ఫాక్టరీల్లో జరిగిన అనేకానేక ప్రమాదాల విషయంలో కనీసం భద్రత ప్రమాణాలు పాటించే విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించి ప్రజల నుంచి విమర్శలనెదుర్కొన్నాయి. రాత్రి షిప్టుల్లో పనిచేసే మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఆఫీసు నుంచి ఇంటికి చేరే సమయంలో అగచాట్లకు గురైన సందర్భాలు నమోదై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫాక్టరీలు, తదితర సంస్థల నుంచి ఇంటికి వెళ్లే మహిళా ఉద్యోగుల భద్రతపై ప్రభుత్వ అజమాయిషీ కూడా ఉండాలి.పనిగంటలు పెరిగితే ఉత్పాదకత పెరుగుతుందన్న ఆలోచన సరికాదనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. వారంలో మరో రోజుకి కాస్త ఉపశమనం లభిస్తే లభించవచ్చుగాక, కానీ ఒకేసారి నిరంతరాయంగా పదిగంటల పని అనగానే శారీరక బడలికతో అనారోగ్యం పాలయ్యే పరిస్థితి తలెత్తుతుంది. కార్మిక చట్టాలలో వికాస నినాదంతో తెచ్చిన ఇలాంటి మార్పులు శ్రామిక కార్మికులకు ఏవిధంగా అనువుగా ఉంటుయన్నది ప్రస్తుతానికి మిలియన్ డాలర్ల ప్రశ్నే. అనుభవ పూర్వకంగా ఎలాంటి సమస్యలు, తలెత్తుతాయనే విశ్లేషణలో, అవి మేధో సమస్యలు కానీ, శారీరక ఆరోగ్య సమస్యలుకానీ ముందు ముందు కానీ తెలియదు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లోనే కాక బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ పని గంటల పెంపుసమయం కొనసాగుతూనే ఉంది. వారానికి 48గంటల పని సూచిస్తూనే రోజుకి 8గంటల పనిని 10 గంటలకు పెంచడం కార్మికలోకం ఏమంత సంతృప్తిగా లేదు. ఇలాంటి ప్రతిపాదనలు ఇప్పటికిప్పుడు పుట్టినవి కాకపోయినా శ్రామికలోకానికి ఏమాత్రం ఇబ్బంది కలిగించని రీతిలో ఉండడం అవసరం. పనిగంటలు పెరిగితేనే దేశాభివృద్ధి చెందుతున్న వాదన సంగతి ఏమోకానీ కార్మికలోకం ఆగ్రహించింది. పనిదినాలు, సెలవులు, కార్మిక చట్టాలపై విస్తృత స్థాయిలో చర్చసాగాలి. హేతుబద్ధమైన కొత్త భాష్యాలు, వాటికనుగుణంగా ఆచరణయోగ్యమైన పనితీరు కనబరచే శ్రామికవర్గాన్ని తయారు చేసుకోవడం ప్రభుత్వ నిర్ణయాల మీదఆధారపడి ఉంది.కార్పొరేట్ రంగంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ల పనిగంటలు,పనితీరుపైకూడా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. కోవిడ్ తర్వాత మానవ వనరుల పనితీరు,ఆలోచనల్లో ఎంతో విభిన్నమైన వ్యత్యాసం కనబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక చట్టాలు శ్రామిక వర్గాలకు అనువుగా తీర్చిదిద్దడం అవసరం.

తోటి వారికి మీ వల్ల సాధ్యమైనంత హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్లు చూసుకోవడమే సరైన ప్రవర్తన.



హెచ్. లాంగ్‌ఫెలో

ఆలోచించినదంతా మాట్లాడకు. ఆలోచనలు మాత్రమే నీవి. అవి బయటకు వెళితే మాత్రం నీవి కావు.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### జీఎస్టీ తగ్గింపు రాష్ట్రానికి లాభమా? నష్టమా?

జీఎస్టీ రేట్లుతగ్గితే వినియోగదారులకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. వస్తువులు,సేవలు తక్కువ ధరలకు దొరకడం వల్ల వినియోగం పెరిగి వ్యాపారానికి ఊతం లభిస్తుంది. దీర్ఘకాలంలో ఇది రాష్ట్రానికి పరోక్ష లాభాలను అందించగలదు. అయితే తక్షణ ఫలితాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ వంటి అభివృద్ధి దశలో ఉన్న రాష్ట్రానికి ఈ పరిస్థితి ఆర్థిక భారంగా మారవచ్చు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవలపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. ఇలాంటి సందర్భంలో అసలు ప్రశ్న ఏమిటంటే ఈ నష్టాన్ని ఎవరు భరించాలి? జీఎస్టీ ఒక జాతీయ పన్ను విధానం కావడంతో కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయాల్సిన బాధ్యత వహించాలి. ఇందుకోసం జీఎస్టీ పరిహార నిధి ఇప్పటికే ఏర్పాటు చేసినా, రాష్ట్రాలకు సమయానికి ఆ నిధి అందకపోవడం సమస్యగా మారుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### అహంకారం అంతరాలు చూస్తుంది

అహంకారం తలకెక్కితే అంతరాలు కనబడవు ఇందులో ఆరోగ్యకరమైన ఆత్మవిశ్వాసం,ఆత్మగౌరవం,తనను తాను గౌరవించుకునే భావన కూడా అహంకారం ఒక రూపమై వ్యక్తిగత లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుంది. కాని కొందరు తమ గుర్తింపు,విజయాలు లేదా సామర్థ్యాల గురించి ఉన్నతమైన భావన కలిగి ఉండి దర్పంతో ఇతరుల పట్ల ధిక్కారంతో కూడిన ప్రవర్తన, వారిని తక్కువగా చూసే స్వభావం.ఆత్మవిశ్వాసంతో పాటు మితిమీరిన ధైర్యం లేదా ముందుచూపు లేకుండా ప్రవర్తించడం, ఇది మొరటుగా లేదా అసంబద్ధంగా కనిపిస్తుంది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### అభివృద్ధి అంటే ఏమిటి?

అభివృద్ధి ఎలా ఉండాలి, అసలు అభివృద్ధి అంటే ఏమిటి అని ఆలోచనలు చర్చలు ప్రతి రోజు నడుస్తుంటాయి. అయితే ఒక భౌగోళిక ప్రాంతంలో ఉన్న సహజ వనరులను విధ్వంసం చేసి తద్వారా సృష్టించబడిన ఆస్తి ఆ ప్రాంత పౌరులకు ఏ విధంగా ఉపయోగపడకపోతే ఎం లాభం?ఉత్తరాఖండ్‌లోనదులపైనఎలివేటెడ్ హైవేలు తెలం

- భారత అవినాష్, జనగామ

### ప్రపంచ శాంతికి దోహదం చేయగలరా?

పాలస్తీనా ప్రభుత్వాన్ని బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, పోర్చుగీసు దేశాలు గుర్తించాయి. అలాగే ఫ్రాన్స్ తదితర దేశాలు కూడా అదే బాటలో తమ సమ్మతిని తెలియచేసాయని వార్త. ఏటాజరిగే ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీకి దాదాపు 140 దేశాధినేతలు అమెరికాలోని న్యూయార్క్ నగరానికి నిర్దేశించిన తేదికి చేరుకోనున్నారు. ఈ సమావేశ ముఖ్యోద్దేశం ఇజ్రాయెల్ పాలస్తీనాల మధ్యసయోధ్య కుదర్చడమేనని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు గట్టిగా విశ్వసిస్తున్నాడు. ప్రపంచంలోని సగం దేశాలు ఈ ఎజెండాను సమర్థించడం మిక్కిలి హర్షించదగ్గదే. ఇజ్రాయిల్ అధ్యక్షుడు నేతన్యాహుఆయన అమెరికా మిత్రుడు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలస్తీనాలోని గాజా సీటిని, ప్రజలను, ఆస్తులను ఏమన్నా ఇంకా మిగిలి ఉంటే వాటిని కాపాడే ప్రయత్నం చేయాలి.ఇప్పటికే తానుఏడుయుద్ధాలను ఆపానని తనంతతానే ఘనంగా చెప్పుకుంటూ నోబెల్ శాంతి బహుమతికి అర్హులు చాస్తున్న శ్వేతసౌధాధిపతి ప్రపంచశాంతికి దోహదం చేయగలరా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అధికరేట్లకు అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి వెంకన్న దర్శనం కోసం ప్రతినిత్యం వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారు. కనీసం 70,80 వేలమంది వస్తుంటారు. పైన వెంకన్న నిలువు దోపిడీచేస్తే, కింద బస్టాండు షాపులవారు ప్రతి వస్తువుమీద అసలు రేట్లకంటే ఎక్కువ ధరకు అమ్ముతు ప్రయాణికులు జేబులు ఖాళీచేస్తున్నారు. పర్యవేక్షణ లేదు.అందరూ ఫిర్యాదుచేయలేరు కదా! దాదాపు అన్నీ బస్టాండులలో పరిస్థితి ఇలాగే ఉంటుంది. వాటర్ బాటిల్ మీద కనీసం ఐదురూపాయలు ఎక్కువతీసుకుంటారు. కూల్డ్రింకుల మీద పదిరూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఆర్టీసి యజమాన్యంవారు ఈదోపిడిపైన దృష్టిపెట్టి తగుచర్యలు తీసుకోవాలి.

-నార్నెవెంకటసుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశం జిల్లా

### ఉపయోగం లేని గురుకుల వాషింగ్ మిషన్‌లు?

తెలంగాణ రాష్ట్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో లక్షలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన వాషింగ్ మిషన్‌లు నిరుపయోగంగా ఉండడం వలన ప్రభుత్వ ధనం వృధా అవుతుంది. అట్టిమిషన్ గదులలో చూడడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అధికారులు ఆయా గురుకులంలో ఉన్న వాషింగ్ మిషన్ ఉపయోగంలోకి తెచ్చే విధంగా క్రీడల ఉపాధ్యాయిని పర్యవేక్షణలో వాషింగ్ మిషన్ ఉపయోగంలోకి తేవాలి.

- రాపాక రవీందర్, జనగాం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# ఎత్తుకు పైఎత్తులతో నేతల ఎదురీత

**ఎన్డీయే, మహాగట్ బంధన్ల మధ్యపోటీ నువ్వానేనా అన్నట్లున్నది.ఓట్ల తేడా ఒక్క శాతం గనుక ఇంకా నెలరోజులు పైగా వ్యవధి ఉన్నందున ,ప్రధాని మోడీ, నితీష్, రాహుల్, తేజస్వీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవి. వాగ్ధాటిలో, ఎన్నికల మంత్ర, తంత్రాలలో ప్రధాని మోడీ మేటి గనుక, తన ప్రచార ధాటితో, మరిన్ని ఎన్నికల వాగ్దానాలతో ఎన్డీయేను ఆయన మళ్లీ విజయ పంథాన నడిపిస్తారని అధికార కూటమి అభిమా నులు విశ్వసిస్తున్నారు ఎన్నికల సర్వేక్షకుడు ప్రశాంత్ కిషోర్ కొత్తగా ప్రారంభించినరంభించిన జన సురాజ్ పార్టీ గెలిచేంత ప్రభావం చూపలేకపోయినా ఏమేరకు, ఎంత శాతం ఎన్డీయే ఓట్లు చీలుస్తుందనేది వేచి చూడాల్సిందే. తేజస్వీపై యువత మొగ్గు ఉన్నా మరికొన్ని ఇతర సామాజిక వర్గాలను కూడగట్టడం, భాగస్వామ్య పక్షాల మధ్య సజావుగా సీట్ల సర్దుబాటు పైనే, గట్బంధన్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

యుపి తర్వాత 13.1కోట్ల జనాభాతో రెండో పెద్ద హిందీ రాష్ట్రంబీహార్ 18వ శాసనసభకు త్వరలో జరుగనున్న ఎన్నికలలో గెలవడానికి మోడీ, నితీష్ కుమార్‌ల నేతృత్వంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి, కాంగ్రెస్ అధినేత రాహుల్, మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ రెండో కుమారుడు ఆర్జెడి అధిపతి తేజస్వి యాదవ్‌ల నాయకత్వంలోని ప్రతిపక్ష కూటమి మహాగట్ బంధన్ నువ్వా..నేనా అనేరీతిలో తలపడుతున్నాయి. సామాజిక న్యాయం, కులఅస్తిత్వాల ప్రభావం అధికంగా ఉన్న బీహార్, తమిళనాడుల పరిస్థితిని గమనంలోకి తీసుకుని ఇన్నాళ్ల వ్యతిరేకిస్తూ వచ్చిన కులగణనకు ప్రధాని మోడీ ఆమోదం తెలపడం అధికార కూటమికి అనుకూలం కాగలదని భావిస్తున్నారు. సుపరిపాలనాదక్షుడిగా పేరు గాంచిన సోషలిస్టు నితీష్ కుమార్ 2సార్లు కూటములు మార్చినా,10 నెలల పాటు మహా దళిత నేత జితన్ రామ్ మాంజికి సీఎం పదవి అప్పగించడం పోను గత20 ఏళ్లగా ముఖ్యమంత్రిగా కొనసాగుతూనే వున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే 6సార్లు బీహార్లో పర్యటించి నితీష్‌తో కలిసి ఎన్నోఅభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రకటించి, కొన్నిప్రారంభించి బీహారీలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కాగా ఎన్నికల సంఘం అధికార కూటమికి లబ్ధి కలిగేలా ఓటర్ల జాబితా నుండిఅర్హులైన లక్షలాదిమందిని తొలగిస్తూ ఉందని ఆరోపిస్తూ తేజస్వి యాదవ్‌తో కలిసి రాహుల్ జరిపిన ఓటు చోరీ వ్యతిరేక యాత్రకు ప్రజలు తండోపతండాలుగా హాజరుకావడం విశేషం. అయితే కాంగ్రెస్ అక్రమ వలసదార్లను దేశంలో తిష్ట వేసి మన వనరులు కబళించేలా ప్రోత్సహిస్తోందని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ధ్వజమెత్తుతుండగాగత11 ఏళ్లగా కేంద్రంలో అధికారంలో ఉన్నా అసమర్థ బిజెపి సర్కార్ అక్రమ వలసలు నిరోధించలేకపోయిందని కాంగ్రెస్, ఆర్జేడీ ఎదురు దాడిచేస్తున్నాయి. మహాగట్బంధన్ గెలిస్తే మళ్లీ లాలూ కాలం నాటి ఆటవిక పాలన వస్తుందని అధికార కూటమి హెచ్చరిస్తుండగా రెండింజన్‌ల పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, నిరుద్యోగం పెరిగి బిహారీల వలసలు,ద్రవ్యోల్బణంతో ధరలుపెరిగి శాంతిభద్రతలు క్షీణించి మహిళలు భీతిల్లున్నారని ప్రతిపక్ష కూటమి ఆరోపిస్తోంది. 2020 శాసనసభ ఎన్నికలు కూడా 2 కూటముల మధ్య హోరాహోరీగా జరిగి చెరి 37శాతం ఓట్లు సాధించాయి. మజ్లీస్ పార్టీ పోటీకి దిగి ఉత్తరబీహార్లో 5సీట్లు గెలవడంతో మైనారిటీ ఓట్లు తగ్గి గట్బంధన్ అధికారానికి దూరం కావలసి వచ్చింది.రెండు కూటముల మధ్యఓట్ల తేడా11వేలే. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆర్జేడీ 144 స్థానాలకు పోటీ చేసి 75 స్థానాలు గెలవగా,బిజెపి 101 స్థానాలకు పోటీ చేసి74 సీట్లు గెలిచి రెండో పెద్దపార్టీగా నిలిచింది.కాంగ్రెస్ 70 సీట్లకు పోటీ చేసి కేవలం 19స్థానాలే గెలిచినందున ఈసారి 50 స్థానాలకే పరిమితం చేసికూటమిలో కొత్తగా చేరిన ముకేశ్ సహానీ నాయకత్వంలోని నిషదుల వికాస్ సీల్ ఇన్సాఫ్(విఐపి) పార్టీకి కనీసం డజన్ స్థానాలు కేటాయించాలని తేజస్వి యాదవ్ తలపోస్తున్నారు.గత ఎన్నికలలో 19 స్థానాలకు పోటీచేసిన మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ 12 స్థానాలు గెలవగా 6 స్థానాలకే పోటీ చేసిన సీపిఐ 4స్థానాలకు పోటీ చేసిన సిపిఎం చెరి 2 సీట్లు గెలిచాయి. 2020లో కూడా నితీష్ ప్రాభవాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రం పన్ని చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపిని ఎగదోసి 137 స్థానాలకు అదీ జేడీయు పోటీ చేస్తున్న చోట్ల పోటీ పెట్టడంతో జేడీయు 43 స్థానాల్లో మాత్రమే గెలిచినా బిజెపికి తగిన సారథి లేక




మళ్లీ నితీశ్‌కే పట్టంకట్టక తప్పలేదు. ఈసారి కూడా అదే పన్నాగంలో భాగంగానే కమలనాథులు నితీష్ పేరుని ఎన్డీయే సీఎం అభ్యర్థిగా ప్రకటించడం లేదనే ఆరోపణలున్నాయి. అయితే నితీశ్ తప్ప మరొకరు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఝా స్పష్టం చేశారు.కమలనాథులు నోరుమెదపడం లేదు.అందుకే చిరాగ్ పాశ్వాన్ మొత్తం243 స్థానాలకు పోటీ చేస్తామని ప్రకటనలు ఇస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్డీయే 30సీట్లు గెలిచింది. పాశ్వాన్ ఎల్జేపి5 ,బిజెపి 12,జేడీయూ 12,మాంజీ హిందుస్తాన్ అవామీ ఒక్క ఎంపీ స్థానాలు గెలిచాయి.గత గట్‌బంధన్ 9ఎంపీ స్థానాలు గెలవగా అందులో ఆర్జేడి 4,సిపిఎంఎల్ 2కాంగ్రెస్ 3స్థానాలు దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్‌గా పప్పుయాదవ్ గెలిచారు.బీహార్‌సామాజిక స్వరూపాన్ని పరిశీలిస్తే దాదాపు20శాతం దళితులుకాగా వారిలో పాస్వాన్లు 5శాతం,ముసాహర్‌లు 3శాతం,ఇతర దళిత కులాలవారు 10శాతం, 1.8శాతం ఎస్టీలు ఉన్నారు. 15.5శాతం ఉన్న అగ్రవర్ణాలు ప్రధానంగా బిజెపికి స్థానిక నాయకత్వాలు బలంగా ఉన్న చోట్ల కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. బ్రాహ్మణులు 3శాతం, భూమిహారులు2.8 శాతం కాయస్థులు0.6 శాతం ఉన్నారు.వీరిలో అత్యధికులు మోడీ నితీశ్ మద్దతుదారులు. 27శాతం బిసిలలో యాదవులు 14శాతం కాగా ముస్లింలు17 శాతం ఉన్నారు. వీరు ప్రధానంగా ఆర్జేడి,కాంగ్రెస్ మద్దతుదారులు.దాదాపు3శాతం ఉన్న కూర్మిలు,4శాతం ఉన్న కుస్వాహాలు బీహార్ ఉత్తర ప్రాంతంలో ఎన్డీఏకు, దక్షిణప్రాంతంలో మహాగట్ బంధన్‌కు ఓటేయవచ్చని అంచనా.7శాతం ఉన్న తెలి,కాను, బిసి బనియాలు ఎక్కువగా ఎన్డీఏ వైపు మొగ్గు చూపవచ్చు మైనారిటీలు ఎక్కువగాఉండే సీమంచల్ ప్రాంతంలో మజ్లీస్ పోటీచేస్తే గట్బంధన్ ఓట్లు చీలి ఎన్‌డియేకు లాభించవచ్చు. నితీష్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2006 నుండి పంచాయతీలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, బేటీ బచావ్..బేటీ పడావ్ కార్యక్రమం కింద 9వ తరగతి నుండి డిగ్రీవరకు రూ.94,100 ఒక్కోబాలిక ఖాతాల్లో జమచేస్తూ వచ్చారు.బాలికలకు 9వ తరగతి నుండి ఉచితసైకిళ్లు, ఆర్థిక సాయం అందిస్తూ మహిళల అక్షరాస్యత 20శాతం పెరిగేలా చేశారని మన్ననలు పొందారు.2006లోనే నితీష్ ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలలో50శాతం రిజర్వేషన్లు కల్పించింది. 2005లో గెలిచాక గృహహింస చట్టాలు కఠినతరం చేయడంతో అవి తగ్గి మహిళలకు ఎంతో ఊరట నిచ్చాయి. మహిళలు సొంతవ్యాపారాలు చేసుకోవడానికి ఒక్కోమహిళకు రూ.10వేలు ఆర్థికసాయం పంపిణీచేస్తూ వారి ఇళ్లలోదసరా పండుగ సంబరాలు నింపుతున్నారు.అయినా బిహార్ అసెంబ్లీకి కేవలం 26మంది,అంటే 10శాతం మహిళలు మాత్రమే ఎన్నికయ్యారు.బీహార్ జనాభాలో సగం మంది 25ఏళ్ల యువత. జనాభా అధికంగా ఉండటంతో ఉద్యోగ ఉపాధి కోసం బయటిప్రాంతాలకు వలస వెళుతున్నందున ఓటింగ్‌లో మహిళలే అధికంగా పాల్గొంటున్నారు. ప్రతివెయ్యిమంది పురుషులకు 918 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. రాహుల్, తేజస్విల ఓట్ల చోరీ జరిగిందనే ప్రచారం సంచలనం కలిగించింది.అందులో ఎంత మాత్రంనిజంలేదని కేంద్ర ఎన్నికల సంఘం,బీజేపీ ఖండిస్తున్నా అనుమానాలు తొలగిపోలేదు. ఇప్పటివర కు98శాతం పైగా అంటే 7,89,68,844 రిజిస్టర్డ్ ఓటర్ల తనిఖీ,డిజిట లై జేషన్ పూర్తయిందని,20లక్షల మంది ఓటర్లు మరణించారని,28 లక్షల మంది శాశ్వతంగా వలస వెళ్లారని,4.7 లక్షలమంది 2చోట్ల ఓటర్లుగా నమో దయ్యారని,మొత్తం ఓటర్లు 7.9 కోట్లు కాగా వారిలో 4.5 శాతం వారి నివాసాలలో లేరని యెన్నికల సంఘం ధృవీకరించింది. ఎన్డీయే, మహా గట్‌బంధన్ల మధ్యపోటీ నువ్వానేనా అన్నట్లున్నది.ఓట్ల తేడా ఒక్క శాతం గనుక ఇంకా నెలరోజులు పైగా వ్యవధి ఉన్నందున ,ప్రధాని మోడీ, నితీష్, రాహుల్, తేజస్వీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మక మైనవి. వాగ్ధాటిలో,ఎన్నికల మంత్ర, తంత్రాలలో ప్రధాని మోడీ మేటి గనుక, తన ప్రచార ధాటితో, మరిన్ని ఎన్నికల వాగ్దానాలతో ఎన్డీయేను ఆయన మళ్లీ విజయ పంథాన నడిపిస్తారని అధికార కూటమి అభిమానులు విశ్వసిస్తున్నారు ఎన్నికల సర్వేక్షకుడు ప్రశాంత్ కిషోర్ కొత్తగా ప్రారంభించినరంభించిన జన సురాజ్ పార్టీ గెలిచేంత ప్రభావం చూపలేకపోయినా ఏమేరకు, ఎంత శాతం ఎన్డీయే ఓట్లు చీలుస్తుందనేది వేచి చూడాల్సిందే. తేజస్విపై యువత మొగ్గు ఉన్నా మరికొన్ని ఇతర సామాజిక వర్గాలను కూడగట్టడం, భాగస్వామ్య పక్షాల మధ్య సజావుగా సీట్ల సర్దుబాటు పైనే, గట్బంధన్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.ప్రధాని మోడీకి ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకమే గనుక ఆయన విజయసాధనకు గట్టి ప్రయత్నాలే చేస్తారు. అక్టోబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక మరింత స్పష్టత రావచ్చు. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# వైద్యుల, రోగులకు వారధులు ఫార్మసిస్టులే

రామ కిష్టయ్య సంగన భట్ల

ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతిఒక్కరూ నానాపాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా,వెంటనే మందులు తీసుకుంటున్నారు.ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగుపరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స,ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. అందువల్ల, ఫార్మసిస్ట్‌ప్రాముఖ్యత, పాత్ర గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ సందర్భంగా ఫార్మాసిస్టులు మానవాళి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో, వైద్య ప్రపంచంలో ఫార్మాసిస్టుల పాత్రఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడతాడు.రోగులకు కావాల్సిన మందులను,ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి మందులు వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచంలోని ప్రతి ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన, సమర్థవంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మాసిస్టులు కృషిసల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగుపరచి, రోగుల భద్రతను నిర్ధారించే, పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్‌లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మాసిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం, నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగికి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పనిచేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు.కానీ జ్ఞానం, అనుభవంపరంగా వారు డాక్టర్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది. ప్రధానంగా వైద్యులవద్దకు వెళ్లలేని, వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు, ఔషధాలను అందించడంలోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవ యవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఔషధ లోపం, వాటిని నివారించడంలో ఫార్మాసిస్టుల వల్ల కలిగే పరిణామాలను చూసిన ఈరోజును ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీఅండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో గుర్తించింది. కానీ అంతకుముందే 1912 సంవత్సరంలోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపుకోవ డానికి ఎంపిక చేయబడింది. అప్పటి నుండి ఫార్మాస్యూటి కల్ ఫెడరేషన్ ప్రారంభించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మాస్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్యకరమైన జీవనానికి సలహాఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగుపరచడం, సురక్షితమైన,సమర్థవంతమైన మందులు,వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడంద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, కావలసినవారికి పంపిణీ, మందులు వాడే విధానం వరకు, అసమాన సేవలు అందిస్తున్న వారి ప్రతిభావంతమైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. ●

# దేశీయ బ్యాంకులపై విదేశీ పెత్తనమా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశంలో మిలిటరీ పోలీస్ వ్యవస్థలు తప్ప అన్నిరంగాలలో విద్యా వైద్య పారిశ్రామిక సేవల తదితర రంగాలు ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తున్నాయి. ఇప్పుడు బ్యాంకులపై విదేశీ పెట్టుబడి సంస్థల పెత్తనం ఉండే విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతీయ బ్యాంకుల యాజమాన్యంలో ప్రవాసులకు వాటా ఉండవచ్చు. అయితే ఆ వాటా 15శాతానికి మించకుండా ఉండాలని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిమితి విధించింది. అయితే ఆ పరిమితిని అప్పుడప్పుడు ఉల్లంఘిస్తున్నారు. దీనివలన మరలా మన బ్యాంకులు పెట్టుబడిదారుల చేతుల్లోకిపోయే ప్రమాదం ఉన్నది. ఒకప్పుడు బ్యాంకులంటే పెట్టుబడిదారులవే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండు దశాబ్దాలు గడిచినంక కొన్ని బ్యాంకులను జాతీయంచేసి ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా బ్యాంకులను నియంత్రించారు. 1980లో మరల ఆరు బ్యాంకులను ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చారు. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో రుణ సదుపాయాలు బ్యాంకుల నుంచి అంతంత మాత్రంగానే ఉండేవి. 1975లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించి ముఖ్యంగా సన్న చిన్నకారు రైతులకు గ్రామీణ చేతివృత్తుల వారికి రైతు కూలీలకు మాత్రమే ఈ గ్రామీణబ్యాంకులో రుణాలు అందించాలని నిర్దేశించిగ్రామీణ అభివృద్ధికి తోడ్పడినాయి. ఇలా భారత ప్రభుత్వంబ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించి ప్రజల ముంగిటతెచ్చారు. ఆనాడు గ్రామీణ బ్యాంకులలో ప్రజలందరూ ఎంతోకొంత రుణ సదుపాయం పొందారనడంలో సందేహంలేదు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్నంతకాలం 1990 దశకానికి ముందు కాలంలో భారతీయ ఆర్థికరంగంలో చేపట్టిన పురోగమి చర్యలు అన్నిటిని నేడు గణనీయంగా నయా ఉదారవాదం వలన తిరుగుముఖం పట్టింది. ఉదాహరణకు ప్రధానంగా రుణాలకు సంబంధించి పాటించవలసిన ప్రమాణాలు అసలు ప్రాధాన్యతలు ఏమిటన్న నిర్వచనాన్ని మార్చివేశారు. అంతకుముందు రైతులు చిన్న ఉత్పత్తిదారులు చిన్న వ్యాపారులు బలహీన వర్గాల వారు ప్రధాన రంగంగా పరిగణించబడ్డాయి.ఇప్పుడు అటువంటి దిగువ తరగతుల ప్రజలకు బ్యాంకు రుణాలు



లభించడం దాదాపు అసాధ్యమయ్యే విధంగా విధానాలను మార్చివేశారు. ఇటీవల ఐద్వా చేసిన అధ్యయనం ప్రకారం ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు మైక్రోఫైనాన్స్ కంపెనీలకు బ్యాంకులు 10కన్నా తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. ఆ ఫైనాన్స్ కంపెనీలు పేద మహిళలకు 26శాతం వడ్డీకి రుణాలను ఇస్తున్నాయి. బ్రిటీష్ వారి కాలంలో గ్రామాల్లో వడ్డీ వ్యాపారి పేదలను ఏ విధంగా కొల్లగొట్టేవాడు అదే మాదిరిగా ఇప్పుడు జరుగుతున్నది. అంతేకాదు ఈ ఫైనాన్స్ సంస్థలకు బ్యాంకులు ఇచ్చే రుణాలను ప్రాధాన్యత రంగంగా పరిగణిస్తున్నారు. గతంలో బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ప్రకటించిన లక్ష్యాలలో వ్యవసాయానికి చిన్న వ్యాపారులకు చిన్నతరహా పరిశ్రమలకు తేలికగా మధ్య దళారీలు లేకుండా రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యం ఒకటిగా ఉండేది. ఇప్పుడు ఆ లక్ష్యమే దెబ్బతినింది. మరోపక్క బ్యాంకింగ్ రంగం యావత్తు ప్రభుత్వ రంగ బ్యాంకులతోసహా బడా పెట్టుబడిదారుల కనుసన్నల్లోకిపోయింది. ఆ బడా పెట్టుబడిదారులు బ్యాంక్ రుణాలను అత్యధికంగా పొందడం వాటిని తిరిగి చెల్లించకుండా ఉండడం వంటివి చేయకుండా వారి ఆటలు కట్టించడం కోసం గతంలో బ్యాంకులను జాతీయం చేసినారు. ఇప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాక్రమంగా తగ్గిపోతే, విదేశీ సంస్థల వాటా పెరిగితే బ్యాంకుల జాతీయకరణ గ్రామీణ బ్యాంకుల స్థాపన ఉద్దేశాలు కనుమరుగవుతాయి. ఇప్పుడు దీనికితోడు బ్యాంకులల్లో విదేశీ సంస్థల వాటా 15శాతానికి మించితే అప్పుడు విదేశీసంస్థల గుత్తాధిపత్యంతో పేదలు మధ్యతరగతి వారికి బ్యాంకు రుణాలు మరింత దూరం అవుతాయి. బ్యాంకుల్లో దాచుకున్న ధనం మరింతగా స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు ఈ పెట్టుబడిదారులు మళ్లిస్తారు.అందుకే ప్రస్తుతం ఉన్న 15శాతం పరిమితిని తొలగించాలని విదేశీ పెట్టుబడిదారులు ఒత్తిడి చేస్తున్నారు. అంతేగాక భారత ఆర్థికవ్యవస్థ మీద తన పట్టు పెరగాలంటే భారతీయ బ్యాంకుల మీద పెత్తనం సాధించడం సామ్రాజ్యవాదానికి కీలకమైన అంశంగా ఉంటుంది. నయా ఉదారవాదం అంటే సామ్రాజ్యవాదపు వ్యూహం అని మనం గమనించాలి.విదేశీ యాజమాన్యానికి విదేశీ ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభిస్తుంది. అదే మాదిరి సహకారం భారతీయ యాజమానికి మన ప్రభుత్వం నుండి లభించదు. ఇలా నయా సామ్రాజ్యవాద విధానం వైపుగా మన బ్యాంకింగ్ వ్యవస్థను మన బ్యాంకులపై విదేశీ పెత్తనాలను అనుమతిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై పేద మధ్యతరగతి వాళ్లకి రుణాలు అందడం దుర్భరమవుతుంది. ●

## పారదర్శకతతో సమస్యలు పరిష్కరించండి

**- కలెక్టర్ రాజబాబుకు మాజీ ఎమ్మెల్యే అన్నా వినతి**

**మార్కాపురం, ప్రభాతవార్త**



అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో నెలకొన్న సమస్యలను పారదర్శకతతో పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ అన్నా రాంబాబు జిల్లా కలెక్టర్ రాజాబాబును అభ్యర్థించారు. నూతన కలెక్టర్‌గా పి.రాజబాబు బాధ్యతలు చేపట్టిన మర్యాదపూర్వకంగా కలిసిన అన్నా దృశ్శాలువలతో సత్కరించారు. వర్షాధారంతో జీవనం సాగించే రైతాంగమని, వేసవి వచ్చిందంటే తీవ్ర మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనే పశ్చిమ ప్రాంతం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా వైకాపా నాయకులు కె.వి.రమణరెడ్డి, వెంకటేశ్వరరావులు ఉన్నారు

## అనిల్‌ను పరామర్శించిన బూచేపల్లి

**ఒంగోలు, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో చేయి విరగడంతో ఆపరేషన్ చేయించుకుని ఒంగోలు వెంకటరమణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీ, నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ఎస్.అనిల్‌కుమార్‌ను దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బుధవారం ఆసుపత్రికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, అనిల్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## నవోదయలో 9,11వ తరగతిలో చేరుటకు దరఖాస్తు గడువు అక్టోబర్ 7వరకు పొడిగింపు

**ఒంగోలు, ప్రభాతవార్త**

జవహర్ నవోదయ విద్యాలయంలో 9,11వ తరగతిలో చేరుటకు వచ్చే విద్యాసంవత్సరానికి 2026-2027 అడ్మిషన్ల దరఖాస్తు గడువు నవోదయ విద్యాలయ సమితి వారు పొడిగించారని ప్రిన్సిపాల్ శివరాం బుధవారం ఆయన తెలిపారు. ప్రకాశం జిల్లా పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 8, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని వారు మాత్రమే ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అప్లికేషన్స్ కావాల్సిన వారు జవహర్ నవోదయ విద్యాలయం నందు పొందవచ్చున్నారు. ఈ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి అంటే పూర్తి వివరాల కోసం జవహర్ నవోదయ విద్యాలయ ఆఫీస్ నందు సంప్రదించాలని, అప్లై చేసుకోవడానికి చివరి తేదీ అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు పొడిగించారని ప్రిన్సిపాల్ సి.శివరాం తెలిపారు.

## వధువరులను ఆశీర్వదించిన ఎంపి మాగుంట,కరణం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డులోని ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్ హాల్‌లో కాకునూరు అంకిరెడ్డి కుమార్తె నశ్చితార్ధ వేడుకలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేయర్ గంగాడ సుజాత, యువపారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు కరణం బలరాం, గరటయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సహా ఉద్యోగికి సమాచార శాఖ ఘన వీడ్కోలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



సమాచార శాఖలో 38 ఏళ్ల 6 నెలలకు పైగా విధులు నిర్వహించి ఈ నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న ఏ.సుబ్బమ్మను సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు బుధవారం సన్మానించారు. టైపిస్టుగా, సీనియర్ అసిస్టెంట్‌గా నెల్లూరు, ప్రకాశం జిల్లాలో సుబ్బమ్మ సేవలు అందించారు. ఈ నేపథ్యంలో ఒంగోలుని జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆమెతో కలిసి పని చేసిన అనుభావాలను ఉద్యోగులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రీజనల్ జాయింట్ డైరక్టర్ టి.కస్తూరిబాయి పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిబద్దతతో సుబ్బమ్మ పని చేశారని ఆమె కొనియాడారు. డీపీఆర్ఓ రమేష్, డివిజనల్ పీఆర్ఓ దుర్గా ప్రసాద్, డీఐపీఆర్ఓ, ఆర్‌జేడీ ఆర్ఐఈ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్ తెరిసా నవదిన వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని సెంట్ తెరిసా నవదిన వేడుకలు బుధవారం సాయంత్రం సెయింట్ థెరిస్సా చర్చిలో రెవరెండ్ ఫాదర్ బెర్నార్డ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మోహా పాపములను చేయక మోహా తలంపులను తలంపక ఈ అంశంపై వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పాపాలు అన్యాయాలు ఘోరాలు ఎక్కువైపోయినయ్ అని ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉంటూ క్రీస్తు బోధనలను వింటూ మంచి మార్గాలు అనుసరించడం ద్వారా మంచి సమాజం నిర్మించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు పాల్గొని దివ్యబలిపూజ నిర్వహించి భక్తులకు సప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమం గోపాలనగరం కమ్మపాలెం సంఘ పెద్దలు గాలి అంజనీ కుమారి ఆధ్వర్యంలో జరిగింది.

## నేడు దోర్నాల కేశినేనిపల్లి 132 కెవి విద్యుత్ లైన్లకు మరమ్మతులు

**దోర్నాల, ప్రభాతవార్త**

దోర్నాల 132 కెవి విద్యుత్ లైన్ల మరమ్మత్తులు గురువారం చేపట్టనున్నట్లు ఏపి ట్రాన్స్ కో లైన్స్ కార్యనిర్వాహక ఇంజనీరు యం. రవి శంకర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. యర్రగొండపాలెం, కేశినేనిపల్లికి వచ్చు 132 కెవి లైన్ల మరమ్మత్తులు ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ లైన్లకు సంబంధించి లోడ్లు వేరే లైన్ల మీదకు మార్చడం జరుగుతోంది. కాబట్టి వినియోగదారులకు ఎటువంటి అంతరాయం ఏర్పడదని స్పష్టం చేశారు. ఒక వేళ అత్యవసర పరిస్థితి ఏర్పడినచో వెంటనే విద్యుత్ పునరుద్ధరకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి ఉన్నాము. అందుచే తవినియోగదారులు సహకరించాలని కోరారు.

## డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా

**మార్టూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల వాడకంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు. బుధవారం మార్టూరులో ఆయన డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తుపదార్థాలను వాడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## 4న డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ రాక

*- ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన బాలినేని*

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఒంగోలులోని వీఐపీ రోడ్డులో ఆయన నివాసానికి చేరుకోవడంతో బాలినేని అభిమానులు ఘన స్వాగతం పలికారు. బాలినేని నివాసంలో ఏర్పాటు చేసిన మీడిమా సమావేశంలో బాలినేని మాట్లాడుతూ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ వచ్చే నెల 4వ తేదీన ఒంగోలు వస్తున్నారని ప్రచారంపై పూర్తి సమాచారం త్వరలో ప్రకటిస్తామని మాజీ మంత్రి, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిజేశారు.

# భావోద్వేగాల బంధానికి బైబై..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

15 పైసల పోస్టు కార్డు.. ఇన్‌లాండ్ కవర్.. కవరింగ్ లెటర్.. రిజిస్టర్డ్ పోస్టు.. టెలిగ్రాం.. ఇలా ఎన్నో సేవలు సుదీర్ఘ కాలం అందించిన తపాళ శాఖ కొన్ని బంధాలను వదిలించుకుంటోంది. కారణం.. కాలంతో పరుగులు తీయాలనుకోవడమే.. సాంకేతికత రాకెట్ వేగంతో సాగుతుంటే కనీసం బుల్లెట్ ట్రైన్‌లా అయినా ముందుకు సాగకపోతే తన ఉనికికే ప్రమాదమని గ్రహించింది ఆ శాఖ. ఎస్సెమ్మెస్ మొదలైన దగ్గర నుంచి ఊపందుకున్న సాంకేతికత నేడు చాలా వేగంగా విస్తరించి అతి తక్కువ వ్యవధిలో పెద్ద పెద్ద ఫైళ్లను సైతం ఈ మెయిల్ రూపంలో చేరవేస్తోంది. ఇవన్నీ చూస్తున్న నాటి తరం కొంత నిట్టూర్పు నిడుస్తున్నారు. రోజుల తరబడి నిరీక్షణ అనంతరం తాము అందుకున్న ఉత్తరాలు, రిజిస్టర్డ్ పోస్టులను గుర్తు చేసుకుని ఇక ఆ సేవలు కనుమరుగు కానున్నాయని తెలియడంతో కాస్త మనస్తాపానికి గురవుతున్నారు.

ఆధునిక సాంకేతిక సమాచార వ్యవస్థను అందిపుచ్చుకుంటూ ఈ సేవల విస్తరణ కోసం సరి కొత్త ప్రయోగాలు చేస్తున్న పోస్టల్ శాఖ పాత సేవలను మాత్రం ఒక్కొక్కటిగా రద్దు చేస్తూ వస్తోంది. ఇప్పటికే పలు సేవలు రద్దు కాగా, సెప్టెంబర్ 1 నుంచి రిజిస్టర్ పోస్టు సేవలు నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. మరో వపు లెటర్ రెడ్(పోస్టల్) బాక్సును కూడా ఎత్తివేయనున్నట్లు సమాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రధానంగా పోస్టల్ శాఖ నూతన ఒరవడితో ఈ సేవల విస్తరణపై దృష్టి సారించినట్లుగా కనిపిస్తోంది. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ సేవలు లేని రోజుల్లో సమాచార వ్యవస్థకు ఉన్న ఏకైక దిక్కు తపాలానే. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు మరింత సులైవన సేవలందించేందుకు సాంకేతికతకు పోస్టల్ డిపార్టుమెంట్ అప్‌గ్రేడ్ అవుతోంది.

### రిజిస్టర్డ్ పోస్టుకు మంగళం:

పోస్టల్ శాఖ రిజిస్టర్ పోస్టు సేవలకు మంగళం పాడింది. తాజాగా బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న రిజిస్టర్ పోస్టు సేవలు సెప్టెంబర్ 1 నుంచి నిలిపిస్తున్నట్లు ప్రకటించింది. పోస్టు మాస్టర్లకు ఇప్పటికే శాఖాపరమైన నోటీసులు జారీ చేసింది. ఇకప్పుడు బంధుమిత్రులకు కబురు పంపాలన్నా ముఖ్యమైన పత్రాలు చేరవేయాలన్నా పోస్టు కార్డు లేదా రిజిస్టర్డ్ పోస్టు మాత్రమే అందుబాటులో ఉండేది. పోస్టల్ వ్యవస్థ ప్రజల జీవితంలో విడదీయరాని భాగమైంది. కాలంతో పాటు మారిన పోస్టల్ శాఖ ఇప్పుడు మరింత ఆధునిక సేవలతో ముందుకు వస్తోంది. 1854లో అప్పటి బ్రిటీషన అధికారి లార్డ్ డల్హౌసీ ప్రవేశపెట్టిన ఇండియా పోస్టుఆఫీసు చట్టంతో సేవలు ప్రారంభమయ్యాయి. అంతకు ముందుగా 1766 లో వారెన్ హేస్టింగ్స్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో కంపెనీ మెయిల్ మొదలైంది. దాదాపు 171 ఏళ్లుగా ముఖ్యమైన పత్రాలను, వస్తువులను సురక్షితంగా నమ్మకంగా పంపించడానికి రిజిస్టర్డ్ పోస్టు ప్రధాన మార్గంగా నిలిచింది. లీగల్ నోటీసులు, అపాయింట్‌మెంట్ లెటర్లు, బ్యాంకింగ్ సంబంధిత పత్రాలు వంటి వాటిని పంపడానికి



ఎంతగానో ఉపయోగపడింది. పంపిన వస్తువు అవతలి వారికి చేరినట్లు రసీదు(డెలివరీ ప్రూఫ్) పొందడం ఒక ప్రత్యేకత, చట్ట పరంగా సైతం ఎంతో విలువైంది.

### స్పీడ్ పోస్టులో విలీనం:

రిజిస్టర్డ్ పోస్టు సేవను పూర్తిగా స్పీడ్ పోస్టు సేవలో విలీనం చేస్తున్నట్లు తపాలా శాఖ ప్రకటించింది. ఆ శాఖ తమ సేవలను ఆధునీకరించే ప్రయత్నంలో భాగంగా దేశీయ పోస్టల్ సేవల క్రమబద్ధీకరణ, పనితీరు మెరుగుపరచడం, ట్రాకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం తదితర పక్రియలో భాగంగానే స్పీడ్ పోస్టులో రిజిస్టర్డ్ పోస్టు విలీనం చేస్తున్నట్లు వెల్లడించింది. స్పీడ్ పోస్టు అంటే వేగవంతమైన డెలివరీ. ఇప్పుడు రిజిస్టర్డ్ పోస్టు సేవలు స్పీడ్ పోస్టులో కలపడంతో డెలివరీలు మరింత వేగవంతంగా గమ్యాన్ని చేరనున్నాయి. స్పీడ్ పోస్టు ద్వారా పార్శిల్ ఎక్కడి వరకు చేరిందో ఆన్‌లైన్‌లో చెక్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఒకే సేవ ఉండటం వల్ల పోస్టల్ శాఖ పని మరింత సులభమవుతుందని అధికారులు చెప్తున్నారు.

### తగ్గిన ఆదరణ.. పెరిగిన సాంకేతికత:

వాస్తవంగా రిజిస్టర్డ్ పోస్టు వాడకం గణనీయంగా తగ్గింది. వాట్సాప్, జీ మెయిల్ వంటి డిజిటల్ మాధ్యమాల రాకతో సమాచార మార్పిడి చాలా వేగవంతమైంది. ప్రభుత్వ కార్యాలయాలు సైతం ఇప్పుడు డిజిటల్ మార్గంలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహిస్తున్నాయి. ఐదేళ్ల క్రితం సాగిన రిజిస్టర్డ్ పోస్టు బకింగ్‌లను పరిశీలిస్తే 25 శాతం పడిపోయాయి. స్పీడ్ పోస్టు, ఇతర కొరియర్ల సేవలు అందుబాటులోకి రావడంతో రిజిస్టర్డ్ పోస్టు డిమాండ్ అంతకంతకూ తగ్గుతూ వచ్చింది. అయితే తాజాగా స్పీడ్ పోస్టుతో ఛార్జీల మోత తప్పని పరిస్థితి కనిపిస్తోంది. రిజిస్టర్డ్ పోస్టు కనీస చార్జి రూ.26 నుంచి రూ.30వరకు ఉంటుంది. స్పీడ్ పోస్టు కనీస చార్జి రూ.41 ఇది రిజిస్టర్డ్ పోస్టుతో పోలిస్తే 20 నుంచి 25శాతం ఎక్కువ. ఇక ఛార్జీల భారం మోయకతప్పదు.

### రెడ్ పోస్టు బాక్స్ ఎత్తివేత ఊహాగానమే:

రిఇస్టర్డ్ పోస్టు సేవల రద్దు నేపథ్యంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన రెడ్‌పోస్టు ఎత్తివేత ప్రచారం జోరుగా సాగుతోంది. సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. దీంతో పోస్టల్ శాఖ అభిమానులు ఒకింత కలవరానికి గురవుతున్నారు. దశాబ్దాలుగా నిస్వార్థంగా నిశ్శబ్దంగా నిశ్చలంగా విశ్వసనీయంగా సేవలు అందించిన భావోద్వేగాల నేస్తం ఇక కనిపించిందన్న బాధ వారిలో వ్యక్తమవుతోంది. అయితే ఇందులో ఎలాంటి వాస్తవం లేదని, అది ఒక ఊహాగానమేనని పోస్టల్ వర్గాలు అంటున్నాయి. పోస్టల్ శాఖ ద్వారా ఎరుపు పోస్టుబాక్సును ఎత్తివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన ఏదీ లేదని స్పష్టం చేశారు.

## ప్రకాశం అండర్ 18 ఆటగాళ్లకు క్విస్ కళాశాలలో కబడ్డీ శిబిరం

*- 21 నుంచి 24 వరకు నిర్వహణ*

*- యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసిన కబడ్డీ అసోసియేషన్*

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా అండర్ 18 కబడ్డీ టీమ్ కి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్న ఆటగాళ్లకు ఈ నెల 21 నుంచి 24 వరకు ప్రత్యేక శిక్షణ అందించి సన్నద్ధం చేశారు. శారీరక దృఢత్వం, శిక్షణ, వ్యూహాత్మక అవగాహన, జట్టు సమన్వయం తదితర అంశాల్లో నాలుగు రోజుల పాటు శిక్షణ అందించారు. క్విస్ విద్యార్థులతో పాటు మరో 20 మంది ఆటగాళ్లకు శిక్షణ అందించారు. విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధం



చేసేందుకు ప్రత్యేక శిక్షణ, మెళకువలు నేర్పించామని, ఆటగాళ్ల కోసం ప్రత్యేక వసతి, సౌకర్యాలను క్విస్ యాజమాన్యం అందించినట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కె. భాస్కర్ రావు అన్నారు. ఈసందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ రంగారావు, కార్యదర్శి వై. పూర్ణచంద్రరావు, కోశాధికారి డి.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనయ్య తదితరులు పాల్గొన్నారు. వినోద్, సుప్రజ, భవాని తదితరులు ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణ అందించారు.

## ఒంగోలులో భూకంపం

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులో మంగళవారం అర్ధరాత్రి తర్వాత 2.53 నిమిషాల సమయంలో భూకంపం వచ్చినట్లుగా స్థానిక ప్రజలు చెబుతున్నారు. పట్టణంలోని ఇస్లాం పేట, సత్యనారాయణపురం, అన్నవరపుపాడు, మంగమూరు రోడ్డు, పేర్నమిట్ట, సీతారామపురం, అంజయ్య రోడ్డు ప్రాంతాలలో భూమి స్వల్పంగా కంపించినట్లు స్థానికులు అంటున్నారు. ఆ సమయంలో వీధి కుక్కలు ఎక్కువగా అరిచినట్లుగా కొన్ని పరుగులు తీసినట్లుగా తెలుస్తుంది. మరి అధికారులు దీన్ని అధికారికంగా దృవీకరలించాల్సి ఉంది.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**కురిచేడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం కురిచేడులోని దుర్గామాత ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మహిళలు కోలాటాలు, పాటలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీఅంకాలపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సాయంత్రం పూట ఆలయంలో భజనలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మొత్తం మీద మండలంలోని పలు గ్రామాల్లో వెలసియున్న అమ్మవారి దేవాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించబడి రాత్రి వేళ నిత్యం భజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయమానంగా దర్శనమిస్తున్నాయి.

## చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

*- అన్నపూర్ణ దేవి ఆలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు*

*- వాసవి అమ్మవారికి ధాన్యాభిషేకం నిర్వహించిన లక్ష్మీ పద్మావతి*

**చీమకుర్తి, ప్రభాతవార్త**



చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం శ్రీ పార్వతీ దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు ఆధ్వర్యంలో ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతల చే కుంకుమ అర్చన, నవావరణ పూజ, నగరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం, పారాయణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో మహిళా భక్తులతో కలసి అమ్మవారికి ధాన్యాభిషేకం అంగరంగ వైభవంగా



నిర్వహించారు. భక్తులు స్వయంగా తీసుకువచ్చిన ధాన్యంతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించడం విశేషంగా జరిగింది. గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యంతో పాటుగా అమ్మవారికి కుంకుమ అభిషేకం నిర్వహిస్తామని లక్ష్మీ పద్మావతి తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మీ చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మీ, దా సువర్చల, ఏ.అరుణ, చీమకుర్తికి చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్త**




జాతీయ సేవా పథకంలో భాగంగా స్థానిక మంగమూరు రోడ్‌లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ వై సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మాగాంధీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ఆవిర్భవించిందన్నారు. దీనిముఖ్య ఉద్దేశ్యం యువత సమాజసేవా కార్యక్రమంలో పాల్గొంటూ సేవా దృక్పదాలను అలవర్చుకోవాలని, జాతీయత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి రాజేంద్రబాబు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం నుండి కాపాడుకోవడానికి ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ఎన్ఎస్ఎస్ ఒక భాగమన్నారు. కార్యక్రమలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పి నీలిమ, నిరోషా, రవితేజ, వైస్ ప్రిన్సిపాల్ టి రాజేశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు ఆర్ జోసఫ్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

6_6.qxd 9/25/2025 12:15 AM Page 1



## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలి



**బల్లికురవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
భూసార పరీక్షలు నిర్వహించి, అందుకు అనుగుణంగా ఎరువులను వాడాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని వైదన, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోందికార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పైరుకు వాడాల్సిన ఎరువుల వినియోగంపై పలు సూచనలు చేశారు. రసాయన ఎరువులు నత్రజనిని సాధారణంగా ఎకరాకు 25 నుండి 32 కిలోలు వాడాలని సూచిస్తున్నారు. భాస్వరం 16 కిలోలు వాడాలన్నారు. పొటాష్ ఎకరాకు 12 నుండి 16 కిలోల అవసరం అన్నారు వీటితో పాటు సేంద్రియ ఎరువులు అయిన పశువుల ఎరువు, కంపోస్టు కోళ్ల ఎరువు, రసాయనిక ఎరువులతో కలిపి వాడటం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ఇది భూమిని సారవంతం చేయడమే కాకుండా, నత్రజని ఎరువును కూడా ఆదా చేస్తుందని వివరించారు. నత్రజని అధికంగా వాడితే చీడపీడలు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి సిఫార్సు చేసిన మోతాదులోనే నత్రజని ఎరువులు వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు కొమ్మలపాటి రామారావు, సిబ్బంది మౌలాలి, హరిత, గౌస్, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు అశోక్ కుమార్ పరామర్శ




**బల్లికురవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని వి.కొప్పెరపాడు వద్ద మంగళవార జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన అద్దంకి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన క్షతగాత్రులను అద్దంకి వైకాపా ఇన్‌చార్జి చింతలపూడి అశోక్‌కుమార్ బుధవారం పరామర్శించారు. నరసరావుపేటలోని వైద్యశాలకు వెళ్లిన ఆయన గాయపడ్డ వారిని పేరుపేరున పలకరించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట అద్దంకి మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, కూకట్లపల్లి సర్పంచ్ ఇప్పల అయ్యప్పరెడ్డి తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**బల్లికురవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన బల్లికురవతో పాటు మండలంలోని అంబడిపూడి గ్రామ పంచాయతీల పరిధిలోని రేషన్ కార్డుల వినియోగదారులకు బుధవారం సాయంత్రం తహసీల్దార్ రవి నాయక్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంబడిపూడి లో 3 దుకాణాల పరిధిలో 1001, స్మార్ట్ కార్డులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, మాజీ సర్పంచ్ మందలపు సుధాకర్, పావులూరు ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
దశాబ్దాలుగా ఫిల్టర్ బెడ్స్ లేక దుర్గంధమైన నీటితో చాలా అవస్థలు పడ్డ తిమ్మరాజుపాలెం గ్రామ ప్రజానీకానికి అతి పెద్ద ఊరట. గత ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజలు నీటితో పడుతున్న ఇబ్బందిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకుపోగా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అతి తక్కువ సమయంలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం 70 లక్షల 40 వేల రూపాయల జలజీవన్ పథకం నిధులను ఫిల్టర్ బెడ్స్, గ్రామం మొత్తం నూతన పైపులైన్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. సదరు నిధులతో పనులు ప్రారంభించటానికి గ్రామ పంచాయతీ సర్పంచ్, ప్రజల సమక్షంలో ఈ రోజు భూమి పూజ చేయటం జరిగింది. దీర్ఘకాల నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజానీకం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## బెల్లం చెంచురామయ్య దశదినకర్మలో పాల్గొన్న ఎంపీ మాగుంట




**జరుగుమల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
మండల పరిధిలోని చింతలపాలెం గ్రామం మాజీ జిల్లా మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్, బెల్లం సత్యనారాయణ సోదరుడు కీ.శే బెల్లం చెంచురామానాయుడు దశదిన కర్మ కార్యక్రమానికి విచ్చేసి చెంచు రామానాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లం కుటుంబంతో నాకు అత్యంత సన్నిహితం ఉందని, చెంచు రామానాయుడుని కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు. అన్ని విధాలు ఆ దేవుడు ఈ కుటుంబానికి తోడుగా ఉండాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్‌తో అందుబాటులో వైద్యం



**తాళ్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
స్వస్థ్‌నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు పొందవచ్చు అని తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యురాలు కావలి మౌనిక అన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని నాగంబొట్లపాలెంలో పాతాళం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. సిబ్బంది రోగులకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమట సుబ్బారావు, టీడీపీ నాయకులు పిన్నిక రమేష్, వైద్య సిబ్బంది చంద్రశేఖర్‌బాబు, రమణమ్మ, సుశీల, ఏఎన్ఎం అనిత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంలో 132 మందికి చికిత్సలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక రెండో సచివాలయం పరిధికి సంబంధించి సంతనూతలపాడు హైస్కూల్లో స్వస్థ్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 132 మంది రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యులు నాగరాజుతో కూడిన బృందం రోగులకు చికిత్సలు అందించారు. మెడికల్ ఆఫీసర్ సుధామణి ఈ క్యాంపును పర్యవేక్షించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంను అనుసరించి ఆరోగ్యం పట్ల తను జాగ్రత్తలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, సీహెచ్ఓ మాధవరావు, ఆరోగ్యశాఖ ప్రతినిధులు వీరమ్మ, ప్రభావతి దేవి, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక రెండవ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రుల్లో జపానికి ప్రాధాన్యత

### - ఎక్కడ జపం చేస్తే ఏమి లభిస్తుంది..?



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రుల్లో జపానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. సంస్కృత వాక్యం జపో పరమ ఔషధం అని చెప్పినట్లు జపము మనసును పవిత్రం చేస్తుంది. భక్తులు ఎక్కడైనా కూర్చుని జపం చేస్తే దేవతా అనుగ్రమం పొందవచ్చని పండితులు తెలుపుతున్నారు. హిందూ సనాతన సాంప్రదాయంలో మంత్ర జపానికి అపారమైన ప్రాముఖ్యత ఉంది. పూర్వ కాలము నుండి మహర్షులు, పండితులు, భక్తులు జపాన్ని ఆధ్యాత్మిక శక్తిగా గుర్తించి వివిధ స్థలాల్లో జపాలు చేయమని సూచించారు. ఎక్కడ జపం చేస్తే ఏ ఫలితాలు లభిస్తాయో శాస్త్రాలు వివరించాయి. ఎక్కడ జపం చేస్తే ఏమి లభిస్తుందో తెలుసుకుందా... ఇంట్లో పూజా మందిరంలో చేసే జపం ఆధ్యాత్మిక శాంతి, కుటుంబంలో సఖ్యత కలుగుతుంది. ఎంత జపం చేస్తే అంతే ఫలితాన్ని ఇస్తుంది. నదిలో చేసే జపం రెట్టింపు ఫలితాన్ని ఇస్తుంది. పాప పరిహారంతో పాటు మోక్ష సాధనకు దోహదం చేస్తుంది. గోశాలలో జపం చేస్తే వంద రెట్లు ఫలితాన్ని ఇస్తుంది. పాపాలు నశించి పుణ్యము అనేక రేట్లు పెరుగుతుంది. యాగశాలలో చేసే జపం వంద రెట్లకు మించి ఫలితాన్ని ఇస్తుంది. పుణ్యక్షేత్రాల్లోనూ, పుణ్య తీర్థాలలోనూ, దేవాతా సన్నిధిలోను చేసే జపం పది వేల కోట్ల రేట్లు ఫలితాన్ని అందిస్తుంది. శివసాన్నిధ్యములో జపం చేస్తే అనంతమైన ఫలితాన్ని అందజేస్తుంది. వెదురు తడిక మీద కూర్చొని జపం చేస్తే దరిద్రం కలుగుతుంది. రాతి మీద కూర్చుని జపం చేస్తే రోగాలు వస్తాయి. నేల మీద కూర్చుని జపం చేస్తే దు:ఖ సమృద్ధి, కొయ్యపీఠ మీద కూరత్చొని జపం చేస్తే దౌర్భాగ్యం కలుగుతాయి. గడ్డితో చేసిన చాప మీద కూర్చొని జపం చేస్తే కీర్తి నశిస్తుంది. ఆకు మీద కూర్చుని జపం చేస్తే చిత్త చాంచల్యం కలుగుతుంది. జింక చర్మం మీద కూర్చుని జపం చేస్తే జ్ఞాన సిద్ధి లభిస్తుంది. వ్యాఘ్ర చర్మం(పులిచర్మం) మీద కూర్చుని జపం చేసే వారికి మోక్షం కలుగుతుంది. ధన సమృద్ధి కోరుకునేవాడు వస్త్రాసనం మీద, రోగాలు పోవాలనుకునేవాడు పేముతో అల్లిన ఆసనం మీద, దు:ఖాలు పోగొట్టుకోవడానికి కంబళి మీద కూర్చుని జపం చేసుకోవాలి. తులసి వనములో జపం భక్తి, ఆరోగ్యం, సద్బుద్ధిని ప్రసాదిస్తుంది. దేవాలయంలో జపం కుటుంబ సమృద్ధి, కోరికల నెరవేర్పును అందిస్తుంది. వట వృక్షం కింద జపము దీర్ఘయుష్షు, సంతాన భాగ్యాన్ని అందిస్తుంది. స్మశాన వాటికలో జపము భౌతిక భయాలను జయించే తపో బలాన్ని ప్రసాదిస్తుంది. గుహలో జపం యోగ సిద్దులు, ఆత్మ సాక్షాత్కారం సిద్ధిస్తుంది. కుశలతో(దుర్భతో) చేసిన ఆసనం పై కూర్చొని జపం చేసుకుంటే పుష్టిని కలిగిస్తుంది.

## విద్యార్థులు సామాజిక బాధ్యతను తప్పకుండా కలిగి ఉండాలి

### - ఏ.కే.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి సూచన




**ఒంగోలు - ప్రభాతవార్త**
సమాజ సేవలో భాగంగా విద్యార్థులు సామాజిక బాధ్యత ను తప్పకుండా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములై సమాజ సంక్షేమం కోసం పాటు పడాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమావేశపు హాలులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్.ఎస్.ఎస్ విభాగం 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఏర్పాటు అయిందని, ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఒక గొప్ప వాలంటరీ సంస్థ అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని ఇటువంటి సంస్థ ద్వారా భారతదేశంలో వైద్య ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు, మొక్కల పెంపకం, పచ్చదనం పరిశుభ్రత, జాతీయ సమైక్యత, మహిళా చైతన్యం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సేవా కార్యక్రమాలు, ప్లాస్టిక్ నిర్మూలన, నేత్రదాన శిబిరాలు వంటి కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మరొక విశిష్ట అతిధి, ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, యాంటి డ్రగ్స్, యాంటి ర్యాగింగ్ కార్యక్రమాలు చేపడుతూ సమాజ సేవలో భాగస్వాములు కావడం హర్షించదగిన విషయమని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరుపున ఈ ఎన్. ఎస్.ఎస్ సంస్థ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఏకేయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్త డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ ను అభినందించారు. ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు సమాజ సేవ చేయాలని, దేశాభ్యుదయానికి పాటు పడాలని, నవ సమాజ నిర్మాణం కోసం సంఘ సంస్కర్తలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తూ, ప్రగతి పథంలో నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు, ఏకేయూ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, క్యాంపుల నిర్వహణ ద్వారా విద్యార్థులలో ఐకమత్యం పెంపొందడం తోబాటు జట్టు కృత్యాల నిర్వహణకు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అదే విధంగా ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు సమాజం యొక్క అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం నందు ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలను ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ, సహాయ సహకారాలను అందిస్తున్న విసి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ అధ్యాపక, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తోబాటు ఎస్. ఎస్.ఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసరు రాజేంద్ర ప్రసాద్, పలువురు ఎన్.ఎస్.ఎస్. వాలెంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## జిల్లా కలెక్టర్ రాజాబాబును మర్యాదపూర్వకంగా

### కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
ఒంగోలులోని కలెక్టర్ భవన్లో బుధవారం సాయంత్రం జిల్లాకలెక్టర్ పి.రాజాబాబును సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిశుభాకాంక్షలు తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై కలెక్టర్ రాజాబాబుతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ చర్చించారు.

## 15 మంది బాధితులకు సుమారు పది లక్షల

### సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో 9 మందికి, అదే విధంగా మండలంలో పలు గ్రామాల్లో మరొక ఆరుగురికి మొత్తం 15 మంది బాధితులకు బుధవారం నాడు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పది లక్షల పదివేల రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపికృష్ణ, సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ డైరక్టర్ మల్లవరపు రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు వలేటి తిరుపతిస్వామి, దావులూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకి పట్టణంలో విద్యుత్ సరఫరా అంతరాయం

**అద్దంకి , సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణ విద్యుత్ వినియోగదారులకు గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం వుంటుందని డి.ఇ. ఎం. దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త విద్యుత్ టవర్స్ నిర్మాణ నిమిత్తం 11 కెవి, రామనగర్ ఫీడర్ పరిధిలోని, మార్కెట్ యార్డ్ వద్ద నుండి అన్న క్యాంటీన్ వరకు మెయిన్ రోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పోషకహారంపై అవగాహనా కార్యక్రమం



**పొన్నలూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
పోషకాహార మాసోత్సవాల సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పోషకాహార పదార్థాలపై అవగాహనా కార్యక్రమాన్ని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం యొక్క ఆవశ్యకతను, వాటిలో ఉండే పోషకాల ను తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. గర్భిణులు, చిన్నారులు, కిశోర బాలికలు తప్పని సరిగా పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలు, పప్పుదినుసులు, ఆకుకూరలు, నెయ్యి, నూనె, గ్రుడ్లు , పాలు ఆహారంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్తలు పి. మధుర వాణి, కె. అనురాధ, గౌసియా బేగం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మినుములో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి - ఎ.ఓ.



**అద్దంకి , సెప్టెంబరు 24 ప్రభాతవార్త**
మినుములో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. కలవకూరు, సింగరకొండపాలెం గ్రామాల లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మినుము లో రసం పీల్చు పురుగుల నివారణ కొరకు ఇమిడా క్లోప్రిడ్ మందును 1 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోఏట్ మందు ను 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. నానో యూరియా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజున అన్నదాన సత్రంలో పూజలు



**అద్దంకి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
సింగరకొండలోని వాసవీ నిత్య అన్నదాన సత్రంలో దేవీ నవరాత్రుల సందర్భంగా మూడవ రోజున బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో, కాశి అన్నపూర్ణదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలుసోమిశెట్టి సుబ్బరాయుడు దంపతులు, నాగసూరి రమేష్ దంపతులు, సత్రకమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తదుపరి ప్రసాద వినియోగము, అన్నప్రసాద్ వితరణ జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**అద్దంకి ,సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం అద్దంకి పట్టణంలోని గురకాయపాలెంలో అర్బన్ హెల్త్ సెంటర్, స్థానిక శింగరకొండ లో గల అయ్యప్పస్వామి దేవాస్థానం నందు స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న చెత్తను, వ్యర్థాలను తొలగించి పరిశరాలను పరిశుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లించి అనంతరం మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, అద్దంకి రూరల్ అధ్యక్షులు ఈదా చిన శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరశింహా స్వామి దేవాస్థాన డైరక్టర్ మంగమూరి సురేష్. గుర్నాధం వెంకటేశ్వర్లు, కొత్తమాసు నాగరాజు, తిరుపతిరెడ్డి, తమ్మన శ్రీనివాసరావు, జవ్వాజి నాగమల్లి, వెంకటరమణ పాల్గొన్నారు.

## సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి నియామకం

### - ప్రభుత్వం నుండి ఉత్తర్వులు విడుదల - చైర్మన్‌గా చుండూరి మురళీ సుధాకర్



**అద్దంకి , సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలిని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాలకమండలి చైర్మన్‌గా అద్దంకి పట్టణానికి చెందిన చుండూరి మురళీ సుధాకరరావు పాలకమండలి సభ్యులుగా ఆకుల కోటేశ్వరమ్మ, బత్తుల చంద్రశేఖర్, నూతి లక్ష్మీ ప్రసాద్, మద్దా సునీత, ఎల్చూరి వెంకట నారాయణమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్‌బాబు, కోనేటి సుబ్బారావులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## చుండూరికి ఆర్యవైశ్యుల సత్కారం



**అద్దంకి ,సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి అధ్యక్షులుగా నియమితులైన చుండూరి మురళీ సుధాకరరావును అద్దంకి పట్టణంలోని ఆర్యవైశ్యులు, టిడిపి నాయకులు, ముఖ్యనేతలు బుధవారం రాత్రి ప్రత్యేకంగా అభినందించారు. మురళీ సుధాకరరావును అభినందించిన వారిలో స్వచ్ఛభారత్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, కౌన్సిలర్ అత్తులూరి రమేష్, గార్లపాటి శ్రీనివాసరావు, ఎఎంసి డైరెక్టర్ కురిచేటి చిన్ని, మాజీ ఎంపిటిసి భోజనపల్లి సత్యనారాయణ, చామర్తి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, కురిచేటి శంకర్, తమ్మన శ్రీనివాసరావు, తదితరులు వున్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాయంలో శిక్షణా తరగతులు

**దొనకొండ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
దొనకొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 26, 27 వ తేదీ రెండు రోజులు ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు పంచాయతీ కార్యదర్శులు , డిజిటల్ అసిస్టెంట్లు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , సర్పంచులుకు శిక్షణా తరగతులు జరుగుతాయిని అందరూ శిక్షణా తరగతులకు విధిగా హాజరుకావాల్సిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

7_7.qxd 9/25/2025 12:15 AM Page 1



## ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు పాటించాలి

### - అనుములవీడు వైద్యాధికారి డాక్టర్ రమేష్






**రాచర్ల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
ప్రస్తుతం వాతావరణంలో మార్పుల దృష్ట్యా ప్రభలుతున్న సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అనుములవీడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రమేష్ సూచించారు. ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం అనుములవీడు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది మండలంలోని సోమిదేవిపల్లి గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలకు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలై వైద్య సిబ్బంది ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు బుడమ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వై. రంగనాయకులు, ఎం. ప్రసాద్, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ కార్యదర్శి వైఎన్‌జి రంగనాయకులు, టిడిపినాయకులుకే. వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్. రమణ, జి. తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాచర్ల నూతన ఏఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు

**రాచర్ల, సెప్టెంబరు 24 ,ప్రభాతవార్త**
రాచర్ల నూతన ఏఎస్ఐగా పి. శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై రాచర్లకు వచ్చారు రాచర్లలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ వై ఆదిశేషయ్య బదిలీపై ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్సై పి శ్రీనివాసరావును రాచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల ఆరోగ్యంతోనే ఆరోగ్య సమాజం



**తాళ్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
ఇంటిలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం, ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విఠలాపురంలో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన స్వస్థనారీ- సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ మహిళలందరూ గర్భాశయ, రొమ్ము, నోటి క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ ప్రవీణ్ మహిళలకు బీపీ, షుగర్, హెచ్‌బీ, కంటి పరీక్షలు నిర్వహించారు. గర్భాశయ, ఎముకల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షులు కైపు అశోక్‌రెడ్డి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాలలో కొత్త ఉపాధ్యాయుల రాకతో కళకళ

### - అమరావతికి వెళ్లే నూతన ఉపాధ్యాయులకు

### ప్రభుత్వ కళాశాల హైస్కూల్లో భోజన ఏర్పాట్లు





**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
టీడీపీ ప్రభుత్వ నియామకాల్లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు తమ నియామక పత్రాలను స్వీకరించేందుకు అమరావతికి వెళ్తూ మార్గమధ్యంలోని పెద్దదోర్నాల్లో ఆగటంతో ఒక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఒకే సారి వందలాది మంది ఉపాధ్యాయులు అమరావతికి బయలుదేరడం, స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ మేరకు బుధవారం రాయలసీమ జిల్లాల నలుమూలల నుండి వందలాది మంది కొత్త ఉపాధ్యాయులు ఆర్టీసీ బస్సులలో పెద్ద దోర్నాలకు చేరుకున్నారు. పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాలలో వారికి భోజనం వసతి కల్పించారు. దీంతో దోర్నాల పట్టణం ఆర్టీసీ బస్సులు, కొత్త ఉపాధ్యాయులతో సందడి చేసింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురు చూశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీలు మేరకు డీఎస్సీ నిర్వహించి నూతన నియామకం చేపట్టి నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం చేపట్టారు. ఆ నియామక పత్రాలు తీసుకోవడానికి వెళ్తున్న కొత్త ఉపాధ్యాయులకు దోర్నాలలో స్వాగతం లభించింది. విద్యా రంగంలో అడుగుపెడుతున్న వీరిని చూసి స్థానికులు హర్షధ్వానాలతో స్వాగతించారు. ఎన్నాళ్లుగానో ఎదురు చూసిన కల నిజమైంది. ఈ నియామకాలు మా కుటుంబాలకు కొత్త వెలుగులు నిచ్చాయని నూతన ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తపరిచారు. దోర్నాల పట్టణ ప్రజలు నూతన ఉపాధ్యాయులతో కాసేపు సంభాషించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు సమాజ భవిష్యత్తు శిల్పులు అంటూ పలువురు పెద్దలు దీవించారు.

## పొదిలి పట్టణ టీడీపీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మృతి



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వరికుంట వెంకటేశ్వర్లు(58) బుధవారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించారు. పది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌కు గురి కావడం తో ఒంగోలు సంఘమిత్రలో అనంతరం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి నిలకడ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువచ్చారు. ఇంటికి చేరుకున్న గంటలోపు పొదిలి పట్టణంలోని స్వగృహంలో బుధవారం మరణించారు. ఈయనకు భార్య కూతురు కలిగి ఉన్నారు. వెంకటేశ్వర్లు మృతి తెలుగుదేశం పార్టీకి, గాండ్ల సంక్షేమ సంఘానికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి, వెంకటేశ్వర్లు అన్నారు. పలువురు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.


## వైఎస్ జగన్‌ను కలిసిన జూపూడి



**టంగుటూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి, మాజీ శాసన మండలి సభ్యులు జూపూడి ప్రభాకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.


## నిశితార్థ వేడుకలో పాల్గొన్న మాదాసి

**టంగుటూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
ఒంగోలులోని ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన డాక్టర్ అంకిరెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకలో కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య పాల్గొని నూతన వధూవరులు ఆకాంక్షరెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలను ఆశీర్వదించారు.



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - పల్లె నిద్రలో డీఎస్పీ నాగరాజు



**పెద్దారవీడు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**
సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని మార్కాపురం డిఎస్పి నాగరాజు కోరారు. మండల కేంద్రమైన పెద్దారవీడులో పల్లెనిద్రలో భాగంగా బుధవారం రాత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు సైబర్ మోసాలకు పాల్పడే వారితో, దొంగ తనాలు చేసే వారితో, చిట్టీల పేరుతో మోసం చేసే వారితో, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణం లో గొడవలు లేకుండా జీవనం సాగించాలన్నారు. క్షణికావేశాలతో ఘర్షణలకు దిగి కేసులో కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. గ్రామ ప్రజలకు పలుసూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి డిఎస్పీ నాగరాజును దృశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు పాటు, యర్రగొండపాలెం సీఐ ప్రభాకరరావు, పెద్దారవీడు మండల ఎస్సై సాంబ శివయ్య పాల్గొన్నారు.



## 28న విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక

**కురిచేడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సహకారంతో విశ్వకర్మ ఫౌండేషన్ ట్రస్టు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 28న ఒంగోలు రంగరాయుడు చెరువు ఎదురు రోడ్డులో ఎల్బీజీ భవన్ లో ఉదయం 10గంటలకు ఉచిత వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కిష్టపాటి వెంకటరత్నాచారి, మహిళా సంఘ గౌరవ అధ్యక్షులు కోసూరు విజయలక్ష్మీలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ కోడూరు శేష బ్రహ్మచారి, డైరక్టర్ చిలకపాటి మధుబాబు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు హాజరవుతారన్నారు. కావున పెళ్లి కావాల్సిన విశ్వబ్రాహ్మణ యువతీ, యువకులు వారి తల్లిదండ్రులు హాజరై ఈ అవకాశాన్ని వినియోగపరుచుకోగలరని వారు తెలియజేశారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం వైఎసన జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైస్ జగన్‌మోహన్ రెడ్డిని కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఉన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని ఆరివేముల గ్రామంలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా బుధవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఆయుర్వేద మెడికల్ అధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలు, ఆరివేముల ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ పుండరీ కాక్షరావు ఆధ్వర్యంలో సుమారు 120 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసి పలు ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధారుక్మిణమ్మ, గ్రామ ఆర్ఎంపీ వైద్యులు ఫార్మసిస్ట్ మంజూర అహ్మద్, యోగ ఇన్‌స్పెక్టర్ దావూద్ కిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం




**పర్చూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
స్థానిక పర్చూరు బీఏఆర్, టీపీ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ నాయకత్వం వహించారు. ప్రధాన అతిథిగా డాక్టర్ బి. వీరనారాయణ, రోటరీ పంగులూరు అధ్యక్షులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి. రవికుమార్, రోటరీ సభ్యులు పాబోలు ఉదయభాస్కర్, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖరరావు, కారుమూడి సుబ్బారెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యచారి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలి



**చీరాల టౌన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
యూరియా రైతులకు అందుబాటులో ఉంచి రైతుల్ని ఆదుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి అన్నారు. సందర్భంగా బుధవారం చీరాల మండల వ్యవసాయాధికారి క్వాలిటీ యూరియా కొరతపై అర్జీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల మండలం చీరాల నగర పంచాయతీ, కొత్తపాలెం పంచాయతీలలో రైతులు వరి సాగు చేస్తున్నారని వారికి ఇంత వరకు రైతు భరోసా కేంద్రంలో యూరియా అందుబాటులో లేదని దీని వల్ల రైతులు ఎంతో నష్టపోతారని తక్షణమే ఈ విషయాన్ని గమనించి వ్యవసాయశాఖ అధికారులు ఆయా గ్రామాలలో వెంటనే యూరియా అందించాలని లేని పక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ రైతు విభాగం తరుపున ఉద్యమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కనిగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో

### వైభవంగా దసరా నవరాత్రి వేడుకలు



**కనిగిరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
కనిగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దసరా నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్దల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ప్రముఖ ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ నాయకులు విష్ణు రైస్ ట్రేడర్స్ అధినేత రాచపూటి వెంకటేశ్వర్లు, రాచపూటి సునీల్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు బాబురావు, చంద్రశేఖర్, రాచర్ల నరేష్ తదితరులు కూడా హాజరై దసరా నవరాత్రి వేడుకల్లో భాగమయ్యారు. అనంతరం రాచపూటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు లడ్డు వేలంపాటలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**కురిచేడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ ఆర్. పరిమళ తెలిపారు. మండల కేంద్రమైన కురిచేడు 1 అంగన్‌వాడీ కేంద్రం నందు సీడీపీఓ ఆర్. పరిమళ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఆర్. పరిమళ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పౌష్టికాహార మాసోత్సవాలు జరపడం వల్ల చాలా మంది తల్లులు తమ ఆహారపు అలవాట్లను మార్చుకొని మంచి ఆరోగ్యకర బిడ్డలకు జన్మనిచ్చారని వివరించారు. మనం తీసుకునే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలాగా చూసుకోవాలని, బిడ్డకు 6 నెలలు నిండేదాకా తల్లిపాలే మంచి పౌష్టికాహారం అని వివరించారు. చిరు ధాన్యాల, తృణధాన్యాలు ఏ విధంగా వాడాలి అని అందరికి వివరించారు. మునగాకు పొడిని చేసుకొని గర్భవతులు ప్రతి రోజు ఆహారంలో చేర్చుకోవాలని వివరించారు. ఈ పోషకాహార మాసం కార్యక్రమాన్ని అందరూ విధిగా అందరికి అవగాహన కలిగించి సుపోషిత భరత్‌ను సాధించాలని వివరించారు. అనంతరం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి. సునీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## చీరాల ప్రభుత్వ మహిళా కళాశాలలో హెల్త్‌పై అవగాహన




**చీరాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
చీరాల వైఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం హెల్త్‌పై అవగాహన, బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రక్త గ్రూపుల ప్రాధాన్యం, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ రాజశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్‌లు వి. అనుమలరావు, వి. బాలకృష్ణయ్య హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజ సేవా భావన, ఆరోగ్య అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీరాల ఇంజనీరింగ్ కాలేజీ నందు ప్రాంగణ ఎంపికలు

**చీరాల టౌన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
స్థానిక చీరాల ఇంజనీరింగ్ కాలేజీలో క్యూ స్పైడర్ హైదరాబాద్ వారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 100 మందికి పైగా ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపికలో క్విజ్, అప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా నిర్వహించినట్లు రిక్రూట్‌మెంట్ టీమ్ తెలియజేశారు. ఈ డ్రైవ్‌లో సెలెక్ట్ అయిన 21 మంది విద్యార్థులను కళాశాల సెక్రటరీ కే. రవి కుమార్ అభినందించారు. కళాశాల సీఈఓ వేణు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉద్యోగం అనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి. రంజిత్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ స్టాఫ్ జీ. బాబు, జే. చక్రవర్తి, అధ్యాపకులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.




## సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - పులిపాడులో స్వస్థ మహిళ శక్తు పరివార్ అభియాన్ కార్యక్రమం



**ముండ్లమూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**
జ్వరాలు సంభవించే సమయంలో మండలంలోని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ముండ్లమూరు వైద్యాధికారి జే. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ముండలంలోని వైద్యశాఖ ఆధ్వర్యంలో స్వస్థ మహిళ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం బుధవారం పులిపాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి జే. వెంకటేశ్వర్లు రెడ్డి వైద్య అధికారులు పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు బీపీ, షుగర్, వివిధ రకాలైన వ్యాధులకు చికిత్సలు డాక్టర్ జే. వెంకటేశ్వరరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బారావు, ఎంపీహెచ్ఎస్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న దద్దాల నారాయణ



**కనిగిరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ జిల్లా పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, గిద్దలూరు ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, ఒంగోలు ఇన్‌చార్జి చుండూరి రవి, రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నేతలను ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో సైకం ఏడుకొండలరెడ్డి, బోడే కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా సీపీఎం కరపత్రం ప్రచారం



**కనిగిరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వివిధ దేశాలతో పాటు భారతదేశంపైనా తీవ్రప్రభావం చూపుతుందని సీపీఎం పార్టీ నాయకులు మహేష్ అన్నారు. పీసీపల్లిలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరపత్రాల ప్రచారంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయరంగం, పారిశ్రామికోత్పత్తి, సేవా రంగం అమెరికా విధానాల వలన దెబ్బతింటాయని ఆయన విమర్శించారు. రష్యా నుండి ఆయిల్, ఆయుధాలు కొన్నందుకు భారతదేశంపై 50శాతం సుంకాలు విధించడం కక్షపూరితమని పేర్కొన్నారు. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ఇబ్బందులు, రాష్ట్రంపై నష్టాలు తప్పవని తెలిపారు. మరో వైపు భారతీయ మార్కెట్లను అమెరికా సరుకులతో నింపేయాలన్నది ట్రంప్ ఎత్తుగడగా మహేష్ అభివర్ణించారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు అమెరికా సుంకాలకు ప్రతిస్పందించి తమ ప్రయోజనాలను రక్షించుకుంటున్నాయని గుర్తు చేశారు. అక్రమ వలసదారుల పేరుతో భారతీయులను స్వదేశానికి పంపినా, హెచ్-1బి వీసాలపై లక్ష డాలర్ల ఫీజు విధించిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం దేశ ప్రతిష్టను దిగజార్చిందని విమర్శించారు.ట్రంప్ విధానాలను వ్యతిరేకించడానికి , వాణిజ్య యుద్ధానికి అడ్డుకట్ట వేయడానికి ఐక్యంగా ముందుకు రావాలని మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఆనందరావు, అత్యాల మోషే, గుంటూరు అచ్చయ్య, అత్యాల అంకయ్య, కే.అజయ్, వేలంగనీయులు, సామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో దద్దాల నారాయణ భేటీ



**కనిగిరి, సెప్టెంబర్ 24, ప్రభావార్త**
కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలు స్థానిక అవసరాలపై విశదంగా చర్చ జరిగింది. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని, వైఎస్ జగన్ మార్గదర్శకత్వంలో ప్రజలకు మరింత చేరువై సేవలు అందించేందుకు కృషి చేస్తానని దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ బలోపేతం, శ్రేణుల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్ సూచించినట్లు సమాచారం. ఈ భేటీతో నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ కార్యకలాపాలకు కొత్త ఊపుని తీసుకురావడమే కాక, స్థానిక ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉందని వైఎస్సార్‌సీపీ నేతలు అభిప్రాయపడ్డారు.

## అసెంబ్లీలో రెండోసారి కనిగిరి సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్యే ఉగ్ర




**కనిగిరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
కనిగిరి ప్రజా సమస్యలపై వరుసగా రెండో సారి అసెంబ్లీ వేదికగా గళమెత్తి అభివృద్ధి పట్ల తన కట్టుబాటును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చాటుకున్నారు. ఇటీవలే ప్రభుత్వాసుపత్రి పరిస్థితులు,డాక్టర్ల కొరత అంశంపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఆయన,మళ్లీ కనిగిరి దొరువు సమస్యను ఎత్తి చూపారు. దొరువు ఆధునీకరణ, మరమ్మత్తుల కోసం తక్షణ చర్యలు అవసరమని సూచించారు. నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో గ్రీనరీ , బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎనర్జి ద్వారా టెంబర్ పిలువగా, సాయి ఏజెన్సీకి పనిని అప్పగించినప్పటికి ఒక్క పని జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దొరువు దయనీయ స్థితిని సూచించే ఫొటోలు మున్సిపల్ మంత్రి నారాయణకు సమర్పించనున్నట్లు తెలిపారు. కనిగిరి ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, దొరువు మరమ్మత్తులకు తిరిగినిధులు మంజూరు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఆలయ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి





**పామూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
ఆలయ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని పామూరు ఎస్సై టి.కిషోర్‌బాబు సూచించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేవాలయాల్లో చోరీ చేసే దొంగలు సంచరిస్తున్నారని సమాచారం వచ్చిందని అన్నారు. పామూరు మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలు కమిటీ సభ్యులు దేవాలయాల్లో హుండీ డబ్బులను లెక్కించుకొని బ్యాంకులో జమ చేసుకోవాలన్నారు. విలువైన ఆభరణాలు భద్రపరుచుకోవాలని అన్నారు. అంతే కాకుండా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, సీసీ కెమెరా లేని వారు దేవాలయాలకు కావలాదారులను ఏర్పాటు చేయాలని ఎస్సై కిషోర్‌బాబు తెలియచేశారు. దేవాలయాల్లో ఉన్న కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## నూతన తహశీల్దార్‌ను కలిసిన యానాది సంఘం నాయకులు



**వేటపాలెం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
వేటపాలెం మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గీతారాణిని యానాది సంఘాల మహాకూటమి టీం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. వేటపాలెం మండలంలో యానాది కాలనీలో ఉన్నటువంటి సమస్యలు కొన్నింటిని ఎమ్మార్వో వివరించారు. దశల వారీగా గ్రీవెన్స్‌లో ఆ సమస్యల్ని వారి దృష్టికి తీసుకొస్తామని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు, మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు వివరించారు. ఈ కార్యక్రమంలో చౌటూరి లక్ష్మీ, మాజీ వార్డు మెంబర్ రామన్న పేట యూత్ లీడర్ కత్తి ఆదాం, గుండెకు చొక్కారావు, తదితరులు ఉన్నారు.

## దేవినూతల, కాపూరువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**చీరాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
మండలంలోని దేవినూతల, కాపూరువారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పి.స్లైలాదేవి మాట్లాడుతూ ఆలస్యంగా నాటిన ఖరీఫ్ వరిలో ఉల్లికోడు ఎక్కువగా ఆశిస్తుందని, దీని నివారణకు నారుమడిలో నాటుటానికి ముందు పది రోజులకు సెంటునారు మడికి 160 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేసుకోవాల్సిందిగా తెలిపారు. నాటు వేసిన తర్వాత పది రోజులకు కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలను ఎకరాకు 10 కేజీలు చొప్పున వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం జ్యోతి, ఏఈఓ జి.రామారావు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డు అందుకున్న దర్శకులు అనిల్ రావిపూడి



**యద్దనపూడి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
ప్రముఖ సినీ దర్శకులు అనిల్ రావిపూడి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా నేషనల్ ఫిలిం అవార్డు అందుకున్నారు. ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకృష్ణతో నిర్మించిన భగవత్ కేసరి మూవీకి ఆయనకు అవార్డు వచ్చింది. యద్దనపూడి మండలంలో కనీసం బస్సు సౌకర్యం, సరైన రహదారి సౌకర్యం కూడా లేని ఒక చిన్న పల్లెటూరు చిలుకూరువారిపాలెం గ్రామంలో మధ్య తరగతి కుటుంబం. తల్లి అనంతలక్ష్మీ, తండ్రి రావిపూడి బ్రహ్మయ్య దంపతులకు జన్మించారు. వీరికి ఇద్దరు సంతానం కుమార్తె, కుమారుడు, తండ్రి చిలకలూరిపేట ఆర్టీసీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, అనిల్‌ను ఇంజనీరింగ్ వరకు చదివించారు. ఈసీఈ చదివే రోజుల్లో కాలేజీలోని విజ్ఞాన ఉత్సవ్‌లో తన మిత్రులతో చిన్న స్కిట్ వేయించడంతో మొదలైన అనిల్ రంగస్థల ప్రస్థానం, సినిమాలపై మక్కువ ఉండటంతో తల్లిదండ్రులు, ఆయనను ప్రోత్సహించారు. అనిల్ దర్శకత్వం వహించిన పటాస్, సుప్రీమ్, రాజాది గ్రేట్, ఎఫ్2 , సరిలేరు నీకెవ్వరు, ఎఫ్3, భగవత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. కనీసం వంద మంది జనాభా కూడా లేని గ్రామంలో జన్మించి కృషి పట్టుదలతో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకునే స్థాయికి ఎదిగిన ఆయనను గ్రామస్తులు, పెరవలి రాఘవరావు, పెరవలి కోటిరావు, కరణం పట్టాభి సీతారామరావు, కరణం వెంకట కోటేశ్వరరావు, కరణం శివ, రావిపూడి బ్రహ్మయ్య, కరణం శ్రీనివాసరావు, కమ్మ పద్మారావు, జీవన్ బాబు, అనిల్ రావిపూడి, అసోసియేషన్ అధ్యక్షులు కృపారావు, గ్రామస్తులు అభినందించారు.

## నిబద్ధతగల తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కోల్పోయాను

### - ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వరికుంట వెంకటేశ్వర్లు. మృతి పట్ల మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమన్నారు ..పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు ఈ రోజు సాయంత్రం 6 గంటల సమయంలో బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. పది రోజుల క్రితం నుండి బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ ఒంగోలు సంఘమిత్ర మరియు రిమ్స్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి నిలకడ లేకపోవడంతో ఈరోజు మృతి చెందారు అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న మార్కాపురం శాసనసభ్యులు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండదండగా ఉంటామని ఎమ్మెల్యే కందుల భరోసా ఇచ్చారు.

## మక్కెవారిపాలెంలో వైద్యశిబిరం



**ముండ్లమూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
స్వస్థనారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ కింద కొనసగుతున్న వైద్య శిబిరాలు మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారుల పర్యవేక్షణలో ముండ్లమూరు మండలం జమ్మలమడక సచివాలయం పరిధిలోని మక్కెనవారిపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో వైద్య శిబిరం జరిగింది. ఇక్కడ 105 మంది రోగులకు బీపీ, షుగర్, వివిధ రకాలైన వ్యాధులకు చికిత్సలు అందించామని వైద్యులు బి.మధు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచ్ సీహెచ్ బ్రమ్మయ్య,పార్టీ అధ్యక్షులు ఎన్.సురేష్, స్కూల్ అభివృద్ధి అధ్యక్షులు ఎన్.బ్రహ్మయ్య, డీలరు ఎస్ రాజశేఖర్‌లు సహకరించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి సీహెచ్ ప్రవీన్ కుమార్, సీహెచ్ఓ డి.వెకటరావు, సచివాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కిరణ్ దీప్తి, రత్నకుమారి, రాజేశ్వరి, ఏఎన్ఎం వి.సుమతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కేప రాజు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొని జయప్రదం చేశారు. మొత్తం 105 మందికి చికిత్సలు అందించి వారికి వివిధ ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించారు.

## ఓట్ల దొంగలు.. గద్దె దిగాలి

### - దర్శిలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

### - కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కైపు వెంకటకృష్ణారెడ్డి




**దర్శి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
ఓటు రాజ్యాంగం కల్పించిన ప్రతి ఒక్కరి హక్కు ఆ హక్కుల్ని కాల రాయడం తప్పు అని దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. దర్శిలో ఓటర్ల జాబితాలో అవకతవకలపై కాంగ్రెప్ పార్టీ దేశ వ్యాప్తఉద్యమంలో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు దర్శి నియోజకవర్గంలో సంతకాల సేకరణ ఉద్యమం మంగళవారం నిర్వహించారు. ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్త నిరసనలో భాగంగా దర్శి పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి మండల అధ్యక్షులు శ్రీరామిరెడ్డి, దర్శి మండల పరిశీలకులు ఇరికినేని వెంకట నరసయ్య, దర్శి పట్టణ అధ్యక్షులు పొలేష్, తాళ్లూరు మండల అధ్యక్షుడు కూకట్ల వీరబ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ సాహెబ్, దాసరి వెంకయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ, రమేష్, జకరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సోషల్ మీడియా కార్యదర్శిని పరామర్శించి

## ఆర్థిక సహాయం అందజేసిన బూచేపల్లి



**దర్శి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
బ్రెయిన్ స్ట్రోక్‌తో వెంకటరమణ హాస్పిటల్ ఐసీయులోఉన్న ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి ఊదరగుడి విజయ్ కుమార్‌ని ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం చేసి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


## ఎంపీ మాగుంట, సినీ నటుడు రఘుబాబుతో అంబటి వెంకటేశ్వరరెడ్డి

**దర్శి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సినీ నటుడు రఘుబాబులను టీడీపీ నాయకులు అంబటి వెంకటేశ్వర్లురెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు. మాగుంటని సినీ నటుడు రఘుబాబుని ఇద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవిగా భక్తులను అలరించిన అమ్మవారు





**బల్లికురవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం అన్నపూర్ణ దేవిగా అమ్మవారు భక్తులను అలరించారు. మండల కేంద్రమైన బల్లికురవ, వి.కొప్పెరపాడు,గొర్రెపాడు, కొండాయపాలెం గ్రామాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వేద పండితులు సుధీర్ శర్మ మాట్లాడుతూ అన్నపూర్ణాదేవిని పూజించడం ద్వారా భక్తులు శరీరం,ఆత్మ రెండింటిని పెంపొందించే సమత్యులతను సాధించగలరన్న నమ్మకాన్ని పొందుతారు అన్నారు.ప్రతి ఇల్లు సమృద్ధిగా,శ్రేయస్సుతో కూడి విలసిల్లుతున్నారంటే అమ్మవారి చల్లని చూపులే కారణమన్నారు. సకల జీవులకు ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవిని పూజిస్తే ఆహారానికి లోటు ఉండదన్నారు. ప్రాణకోటికి జీవనాధారంఅన్నం.అన్నపూర్ణదేవిని ఆరాధిస్తే ధనధాన్య అభివృద్ధి ఐశ్వర్య సిద్ధి సొంతమవుతాయన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**రాచర్ల, సెప్టెంబర్ 24 ,ప్రభాతవార్త**
రాచర్లలోని స్థానిక పట్టాభి రామాలయం దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కట్ట సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. గత సోమవారం నుండి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతాయని, అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ పూజారి సతీష్ శర్మ తెలిపారు.

## భువనేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం



**కంభం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజు బుధవారం కంభం పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలోని అమ్మవారు భువనేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని కోటా సత్యమాంబ దేవాలయంలో శ్రీ కోటా సత్యమాంబా దేవి అమ్మవారు మూడో రోజు బుధవారం శ్రీ భువనేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఆలయాల ప్రాంగణంలో భక్తులను ఆహ్లాదపరిచేందుకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల శోభలో భాగంగా పెద్దదోర్నాల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ప్రత్యేక అలంకరణ భక్తులను అలరించింది. అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణ రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం వలన కటాక్షముతో భక్తుల గృహాల్లో ఆహార సంపదలు, సకల సౌఖ్యాలు లభిస్తాయని పురాణ విశ్వాసం. ప్రతి రోజు భిన్నమైన దర్పణములో అలంకరించబడుతున్న అమ్మవారిని చూసినందుకు భక్తులు తరలి వస్తున్నారు.

## మూడవ రోజున దత్త పాదుకాక్షేత్రంలో పూజలు



**అద్దంకి , సెప్టెంబరు 24 , ప్రభాతవార్త**
స్థానిక నాగులబండ బజారులోని దత్తపాదుకాక్షేత్రం(దత్తగుడి)లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలోభాగంగా బుధవారం మూడవ రోజున పూజలు నిర్వహించారు. శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు





**సంతనూతలపాడు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారికి ఈనెల 24న బుధవారం నుండి ఘనంగా దేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఎండోమెంట్, దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు ప్రత్యే పూజ లు నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. మొదటి రోజున బుధవారం నాడు బాల త్రిపుర సుందరి దేవి అంతారంలో పార్వతి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఖాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆనాల శ్రీనివాసరావు, గడ్డం శ్రీలక్ష్మీ, మద్దిరాల అంజమ్మ, నీలం చిన్న, సన్నమూరి వెంకట సుశీల, పాలేటి పద్మ, గుంటూరు రంగనాయకులు ఈవేడుకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని లైటింగ్‌లతో తీర్చిదిద్దారు.మొదటి రోజు ఉభయ దాతలుగా గ్రంధి కృష్ణమూర్తి, చుండూరి సుధాకర్‌రావు, మద్ది సుబ్రహ్మణ్యం దంపతులు పూజల్లో కూర్చున్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో వల్లూరమ్మ



**టంగుటూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయడం జరిగింది. దేవి శరన్నరావత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు మూడవ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ నిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు.

25-9Pg5exH 9_25-9Pg5exH.qxd 9/24/2025 11:09 PM Page 1



# బల్వంత్‌ను ఇంకా ఎందుకు ఉరితీయలేదు?



### పంజాబ్ మాజీ సిఎం హత్యకేసు విచారణలో ప్రశ్నించిన సుప్రీం

### తన మరణశిక్షను జీవితఖైదుగా మార్చాలన్న బబ్బర్ ఖల్సా ఉగ్రవాది

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** పంజాబ్‌ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్ హత్యకేసులో నిందితుడిగా ఉన్న బబ్బర్‌ఖల్సా ఉగ్రవాది బల్వంత్‌సింగ్ రాజోనాపై ఉన్న మరణశిక్షను ఇప్పటివరకూ ఎందుకు అమలుచేయలేదని కారణాలను ప్రశ్నించింది. రాజోనా దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణకు స్వీకరించింది. ఆయనపైఉన్న మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌ను బుధవారం విచారణకు స్వీకరించింది. తన క్షమాబిక్ష పిటిషన్ రాష్ట్రపతి వద్ద 2012 నుంచి ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని అందువల్ల తన మరణశిక్షను రద్దుచేయాలంటూ అభ్యర్థించారు. పంజాబ్ పోలీస్ అధికారి అయిన బల్వంత్‌సింగ్ రాజోనా 2007లో ఆయనకు మరణశిక్ష విధించింది. ఆయనపై ఐపిసి 120బి, 302, 307, 1860 ఐపిసినిబంధిలోను, ఆయుధ చట్టం 1908లోని సెక్షన్స్ 3(బి), 4(బి) 5(బి) ఎక్స్‌ప్లోజివ్ 6సెక్షన్లకింద కేసులు నమోదు చేసారు. చండీఘర్ సెక్రెటేరియట్ కాంప్లెక్స్‌లో 1995 ఆగస్టు 31వ తేదీ ఆత్మాహుతి బాంబు దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలోనేనాటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తోపాటు మరో 16 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. ఈకేసులో బుధవారం సింగ్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తన వాదనలు వినిపించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్; జస్టిస్ సందీప్‌మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారి యాల బెంచ్‌పై రాజోనా పిటిషన్‌ను విచారించారు. రాజోనాను ఇప్పటికే 29 ఏళ్లకుపైబడి జైలులో ఉంచారని, 15 ఏళ్లగా ఆయ ఇప్పటికే మరణశిక్ష ఖైదీగానే ఉన్నారని, ఆయన తరఫున సిక్ గురుద్వారా కమిటీ పిటిషన్ దాఖలుచేసిందని అన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని, సత్వరమే ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సుప్రీం కోర్టులోనే రెండున్నరేళ్లక్రితం న్యాయ మూర్తులు చెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. తన పిటిషన్ ముందుకు సాగకపోవడంపై 2024లో మరో పిటిషన్ దాఖలుచేసారని చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన బెంచ్ కేంద్రానికి ఒక చివ్వరి అవకాశం ఇచ్చి క్షమా బిక్ష పిటిషన్‌ను సత్వరమే పరిశీలించాలని ఆదేశించింది. ఇప్పటికీ కూడా కేంద్రం స్పందించలేదని, అందువల్ల కోర్టు మాత్రమే ఈ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం తరఫున హాజరయిన అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ కేంద్రం తరపున పిటిషన్ దాఖలుచేసేందుకు కొంత వ్యవధి కావాలనికోరారు. ప్రస్తుత స్థితినివేదికను తెలియ జేస్తామని కోరగా రోహత్గి మాట్లాడుతూ ఇప్పటికే ఎనిమిదినెలలు గడిచిందని ఏంజరుగుతుందో కూడా ఎవరికి తెలియడంలేదని అన్నారు. గతంలో భుల్లర్‌పై నమోదయినకేసులో విధించిన మరణ శిక్షను సుప్రీంకోర్టు జీవిత ఖైదుగా మార్చిందని, ప్రస్తుత పిటిషనర్‌గడచిన 30ఏళ్లుగా జైలు లోనే ఉన్నారని వాదించారు. ఈ పిటిషన్ విచారణ లోనే జస్టిస్ మెహతా మాట్లాడుతూ ఆయన మరణశిక్షను ఇప్పటివరకూ ఎందుకు అమలుచేయడం లేదని, ఎవరిని ఇందుకు బాధ్యులను చేయాలని ప్రశ్నించారు.కనీసం సుప్రీం కోర్టుకూడా బల్వంత్ సింగ్ మరణశిక్షను వాయిదా వేయలేదని గుర్తు చేసారు. పిటిషన్‌పై తదుపరి విచారణ వచ్చేనెల 15నజరుగుతుందని ఆలోపు కేంద్రం వివరణ ఇవ్వాలని న్యాయ మూర్తులు ఆదేశించారు.

# లడఖ్‌లో వాంగ్‌ఛుక్ దీక్ష విరమణ

### శాంతియుత ఆందోళన ఒక్కటే మార్గమని యువతకు పిలుపు

**లేహ్, సెప్టెంబరు 24:** లడఖ్‌కు రాష్ట్రహోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కేంద్రాన్ని డిమాండ్‌చేస్తూ గడచిన 15 రోజులుగా నిరవధిక దీక్ష చేపట్టిన పర్యావరణ హక్కుల పరిరక్షణ నేత సోనమ్‌వాంగ్‌చుక్ తన దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. లడఖ్ రాజధానిలో ఉవ్వెత్తున ఎగిసిన హింసాకాండతో ఆయన తీవ్రమనస్తాపం చెంది దీక్షను విరమిస్తూ విడియో సందేశం విడుదలచేసారు. లడఖ్ యువత శాంతి సంయమనం పాటించాలని పిలుపు నిచ్చారు. వందలాదిమంది యువకులు వీధుల్లోకి వచ్చి రాళ్లురువ్వడం, వాహనాలు దగ్ధంచేయడంతోపాటు స్థానిక బిజెపి, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పుపెట్టడంతో ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. హింసతో మన సమస్యలు పరిష్కారం కావని యువత ప్రత్యేకించి నిరసనకారులు సంయమనం పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి ఆందోలనలు పరిస్థితిని మరింత దిగజారుస్తాయని, లడక్‌లో అయినా దేశంలో అయినా మనం అస్థిరతను కోరుకోవడంలేదని వాంగ్‌ఛుక్ తెలిపారు.

# లడఖ్ కోసం ఎగసిపడిన నిరసనలు





### బిజెపి కార్యాలయం దగ్ధం, పోలీస్ వాహనానికి నిప్పు

### రాళ్లురువ్విన ఆందోళనకారులు, జన్‌జెడ్ ఉద్యమం అంటున్న యువత

**లేహ్, సెప్టెంబరు 24:** కేంద్ర పాలితప్రాంతంగా ఉన్న లడఖ్‌కు రాష్ట్రహోదా ఇవ్వాలని, అంతేకాకుండా తమ ప్రాంతాన్ని రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కోరుతూ నిర్వహిస్తున్న లడఖ్ వాసుల ఆందోళనలు తీవ్రతరం చేసారు. ఆందోళనకారులు లడఖ్ రాజధాని లేహ్‌ను స్తంభింపచేసారు. బుధవారం తమ నిరసనలతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బిజెపి కార్యాలయాన్ని తగులబెట్టారు. పోలీస్ వాన్‌ను కూడా దగ్ధంచేసారు. దీనితో పోలీసులు ఆందోళన కారులను కట్టడిచేసేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించారు.అయినా ఆందోళనకారులు ముందుకురావడంతో లాఠీఛార్జిచేసారు. ఆందోళన ఉధృతిని చూస్తుంటే నేపాల్ తరహా జెన్‌జడ్ ఉద్యమంగా మారుతున్నట్లు లడఖ్ యంత్రాంగం భావిస్తోంది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రప్రభుత్వం వెంటనే తమతో చర్చలు జరపాలని వారుడిమాండ్‌చేస్తున్నారు. కొందరు యువత పోలీసు సిబ్బందితో ఘర్షణ పడి వారిపైరాళ్లురువ్వారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు వాహనాల పైనా రాళ్లు రువ్వడంతో అదనపు సిబ్బందిని మొహరించారు. సెక్షన్ 163 నిషేదపుటుత్తర్వులను లడఖ్ ప్రాంతంలో జారీచేసారు. ఐదుగురికంటే ఎక్కువమంది గుమికూడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. లడఖ్ అపెక్స్ బాడీ(ల్యాబ్) యువజనవిభాగం ఈ నిరసనకు పిలుపునిచ్చింది. 35రోజుల నుంచి అంటే ఈనెల 10వ తేదీనుంచి 15 మంది నిరవధిక దీక్షలో ఉన్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమించడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆధ్వర్యంలో ఈనిరవధిక రిలే దీక్షలు, సమ్మె కొనసాగుతోంది. ఆందోళన కారులు శాంతియుతంగా ఉండాలని శాంతియుత నిరసన ప్రదర్శనలకే పరిమితం కావాలంటూ పిలుపునిచ్చారు. యువత భావోద్వేగాలకు లోనుకావద్దని చెప్పిన వాంగ్‌చుక్ వారికి ఉద్యోగాలు నష్టపోతున్నామని, ప్రజాస్వామ్యయుతంగా వచ్చే హక్కులు కోల్పోతున్నామన్న భావన ఉందని వాంగ్‌చుక్ అన్నారు.

కేంద్రం వెంటనే చర్చలను ముందుకు జరిపి సంప్రదింపులు చేయాలని అక్టోబరు ఆరునుంచి ఈనెలాఖరుకు మార్చాలని కోరారు. కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ బుధవారం కార్గిల్‌జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది. రాష్ట్ర హోదా, ఆరోషెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్లతో ఈ కూటమి బంద్ పిలుపు ఇచ్చింది. నిరవధిక దీక్షలుచేస్తున్న వాంగ్‌చుక్ ఇతరులకు కూడా మా మద్దతు ఉంటుందని కెడిఎ కోకన్వీనర్ అస్గర్ కర్బాలాయ్ అన్నారు. నాలుగు రోజులపాటు లడక్‌లో నిర్వహించే వార్షిక వేడుకలను నిరసనల కారణంగా రద్దుచేసారు. లడఖ్ పాలనాయంత్రంగా ఈ వేడుకలు రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది.

# నేషనల్ మాల్‌లో ట్రంప్-ఎప్‌స్టీన్‌ల విగ్రహాలు



**వాషింగ్టన్‌డిసి, సెప్టెంబరు 24:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటూ జైలులోనే అనుమానాస్పది స్థితిలోమరణించిన జెఫ్రీఎప్‌స్టీన్‌తో ట్రంప్ హుషారుగా కరచాలనం చేసుకుంటున్నట్లు ఉన్న విగ్రహం ఇపుడు వాషింగ్టన్ వాసుల్లో ఆసక్తిని రేకెత్తించింది. నేషనల్ మాల్‌లో తూర్పువైపున అద్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జెఫ్రీ ఎప్‌స్టీన్‌లు హుషారుగా కరచాలనంచేసుకుంటున్న విగ్రహాన్ని రూపొందించి అక్కడ ఏర్పాటుచేసారు.పైగా ఈ శిలాఫలకంపై అద్యక్షుడు ట్రంప్, ఆయన అనుంగుమిత్రుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌లమధ్య ఉన్న స్నేహ బంధాన్ని వేడుకచేసుకుంటున్నాం అని రాసి పెట్టారు. నేషనల్‌పార్క్ సర్వీస్ అధికారులు ఈ పెయింట్ వేసిన ఈ రజత విగ్రహాన్ని ఏర్పాటుచేసేందు అనుమతించారని తెలుస్తోంది. అయితే ఈ విగ్రహం ఎవరు తయారుచేసారు. రాజకీయంగా అప్రదిష్టపాలుచేసేందుకేనా అన్న ఊహాగానాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈవిగ్రహం ఏర్పాటులోఆంతర్యం బయటికి తెలియలేదు. అలాగే విగ్రహంతయారుచేసిందెవరన్నది కూడా తెలియకపోయినా గతంలో ఇలాంటి విగ్రహాలే మరికొన్ని ట్రంప్‌పై రూపొందించారు. జనవరి 6వ తేదీ నిరసనలకు గౌరవంగా అని పేర్కొంటూ ట్రంప్ విగ్రహం కూడా రూపొందించారు. నియంత ఆమోదించారు అన్న నినాదంతో మరో విగ్రహాన్ని కూడా గతంలో రూపొందించినట్లు తెలుస్తోంది. అలాగేమరికొన్ని కొటేషన్లు ట్రంప్‌చెప్పినవి ఉదహరిస్తూ ఈ విగ్రహాలురూపొందించారు. వ్లాదిమిర్‌పుతిన్, జైర్ బోల్సనారో, కిమ్‌జాంగ్ ఉన్, విక్టర్ ఆర్బాన్ తదితరులతో ట్రంప్‌పరిచయాలను కూడా ఈసందర్భంగా ప్రస్తావించారు.



### కుటుంబంలో నలుగురిని హత్యచేసిన టీనేజర్‌కు

# 100 యేళ్ల జైలు

### 40 లక్షల పాక్ రూపీ జరిమానా

### లాహోర్ సెషన్స్‌కోర్టు సంచలన తీర్పు

**లాహోర్,సెప్టెంబరు 24:** కుటుంబంలో తల్లి, సోదరి, ఇద్దరు సోదరులను హత్యచేసినందుకుగాను పాకిస్తాన్‌కు చెందిన ఒక టీనేజర్‌కు కోర్టు 100యేళ్లపాటు కారాగారశిక్ష విధించింది. ఆన్‌లైన్‌గేమింగ్ పబ్జి ఆడేందుకు అడ్డుకున్నందుకుగాను ఘర్షణపెరిగి కోపోద్రిక్తుడైన టీనేజర్ ఇంట్లో అందరినీ చంపినట్లు కోర్టు అభిప్రాయపడింది. 2022లో ఈ సంఘటన చోటుచేసుకుంది. లాహోర్ అదనపు జడ్జి రియాజ్ అహ్మద్ నిందితుడికి 100ఏళ్ల కఠిన కారాగారశిక్ష విధించారు. నిందితుడు 17 ఏళ్ల జైన్ ఆలీ ఘోరమైన అకృత్యానికి పాల్పడినట్లు జడ్జి అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా 40 లక్షల పాకిస్తాన్ రూపాయల జరిమానాకూడా విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ ఆధారాలతో సహా నిరూపితంచేసిందని, సాక్ష్యాలు నిందితుడు ఈ ఘోరానికి పాల్పడినట్లు రుజువుచేస్తున్నాయని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఆతని వయసు దృష్ట్యా నిందితుడికి నాలుగు జైలు శిక్షలుఅంటే ఒక్కొకక్కటి 25 ఏళ్లపాటు జైలు జీవితం అనుభవించాలని తీర్పుచెప్పారు. లాహోర్‌లోని అత్యంత జనసాంద్రత కలిగిన కహ్నా ప్రాంతంలో జైన్‌ఆలీ 14 ఏళ్ల యువకుడు అంతేకాకుండా పబ్జీ గేమ్ ఆడాలని తహతహ ఎక్కువఉండేది. తరచూ ఆతడి తల్లి నహీద్ ముబారక్ మందలించేది. గేమ్‌లో ఇచ్చిన టార్గెట్లు సాధించలేకపోవడంతో ఒక్కసారిగా జైన్ ఆలీలో అసహనం పెరిగిపోయింది. వెంటనే అక్కడే ఉన్న టీనేజర్ తన తల్లి భద్రపరుచుకున్న పిస్టల్ తీసుకునని ఆమెగదిలోకి వెళ్లి ఆమె నిద్రిస్తున్న సమయంలో కాల్చి చంపేసాడు.

# విద్యార్థినులపై స్వామీజీ లైంగిక వేధింపులు






**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఢిల్లీలోని విలాసవంతమైన వసంత్ కుంజ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆశ్రమం లోని స్వామీజీపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దాదాపు డజన్ మంది కన్నా ఎక్కువ మంది మహిళలు ఆ స్వామీజీపై ఫిర్యాదుచేసినట్లు పోలీసులు చెప్పారు. శ్రీ శారద ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న స్వామి చైతన్యానంద సరస్వతి అలియాస్ పార్థసారథి అనే స్వామీజీపై కేసు నమోదు చేశారు. బలహీన వర్గాల కేటగిరీలో పిజి మేనేజ్మెంట్ డిప్లామా కోర్సులు చదువుతున్న విద్యార్థినులు ఆ ఫిర్యాదు చేశారు. ఆ ఆశ్రమంలోని 32 మంది విద్యార్థినులను పోలీసులు విచారించారు. దీంట్లో సుమారు 17 మంది అమ్మాయిలు స్వామీ చైతన్యానందపై ఆరోపణలు చేశారు. ద్వేషపూరిత భాషను వాడుతున్నారని, శృంగారభరిత టెక్ట్స్ మెసేజ్‌లు చేస్తున్నారని, భౌతికంగా తాకేందుకు ప్రయత్నిస్తున్నారని మహిళలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. డైరెక్టర్‌కు లొంగిపోవాలని ఆ ఆశ్రమంలోని మహిళా సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కూడా వత్తిడి చేస్తున్నట్లు విద్యార్థినులు ఆరోపించారు. ఆశ్రమంలో పనిచేస్తున్న వార్డెన్లు.. నిందితుడికి తమను పరిచయం చేసినట్లు విద్యార్థినులు పేర్కొన్నారు. స్టూడెంట్స్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా స్వామీ చైతన్యానందపై లైంగిక వేధింపుల కేసు బుక్ చేసినట్లు డిసిపి అమిత్ గోయల్ తెలిపారు. పోలీసులు సిసిటివి ఫూటేజ్‌ను పరిశీలించారు. నిందితుడి అడ్రస్‌లో తనిఖీలు చేశారు.ఆ స్వామీజీ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఆగ్రా వద్ద ఆయన ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడ గాలింపు చేపట్టారు. దర్యాప్తు సమయంలో ఇన్స్‌టిట్యూట్ బేస్మెంట్‌లో ఉన్న వోల్వో కారును పోలీసులు స్వాధీనం చేస్తుకున్నారు. ఆ వాహనాన్ని స్వామీ చైతన్యానంద వాడినట్లు గుర్తించారు. అయితే ఆ కారుకు నకిలీ డిప్లమాటిక్ నెంబర్ ప్లేట్ (39యూఎన్ 1) ఉండటంతో ఆ కారును సీజ్ చేశారు. నిందారోపణలు రావడంతో ఆశ్రమ అడ్మినిస్ట్రేషన్ ఆ స్వామీజీని తొలగించింది. శృంగేరిలోని దక్షిణామ్నాయ శ్రీశారదా పీఠం ఢిల్లీలో ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రస్తుత ఘటన నేప థ్యంలో ఆ పీఠం ఓ ప్రకటన జారీచేసింది. స్వామీ చైతన్యానంద ప్రవర్తన, కార్యకలాపాలు అక్రమంగా, అసహజంగా, పీఠానికి వ్యతిరేకంగా ఉన్నట్లు పేర్కొన్నది. నిందిత స్వామీజీతో అన్ని సంబంధాలను తెంచుకున్నట్లు ఆ పీఠం పేర్కొన్నది.

# రష్యా విమానాలను కూల్చేయండి



### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ప్రపంచంలోని రెండు భారీ శక్తుల మధ్య వివాదం ముదురుతోంది. నాటో కూటమి దేశాల గగనతల సరిహద్దులను ఉల్లంఘించి రష్యా ఫైటర్ జెట్లు దూసుకురావడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే రష్యా విమానాలను కూల్చేస్తామన్నారు. ఆయన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఆ తర్వాత మాట్లాడుతూ అలాంటి పరిస్థితుల్లో నాటో సభ్యదేశాలు రష్యా విమానాలను కూల్చేయాలా? అని ప్రశ్నించారు. అందుకు ట్రంప్ అవును కూల్చేస్తాం అని బదులిచ్చారు. ఇటీవల కాలంలో నాటో దేశాలైన పోలాండ్, ఎస్తోనియా సహా పలు నాటో సరిహద్దుల్లోకి రష్యా ఫైటర్ జెట్లు చొరబడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రంప్ రష్యా, ఉక్రెయిన్‌పై ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. ఉక్రెయిన్2014 నుంచి కోల్పోయిన తన భూభాగం మొత్తం తిరిగి పొందగలదని తాను అభిప్రాయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ యుద్ధం రష్యాకు ఓ పేపర్ టైగర్‌గా మార్చేసింది. ఈ యుద్ధం వల్ల దానికి భారీగా డబ్బు ఖర్చవుతోంది. పెట్రోలియం విక్రయాలతో నిధుల సంపాదన కష్టంగా మారిందన్నారు. సమయం, ఓపిక, ఐరోపా సమాఖ్య, ముఖ్యంగా నాటో మద్దతుతో ఉక్రెయిన్ తన భూభాగం తిరిగి పొందడం ఎందుకు సాధ్యం కాదు. అంతకుమించి చేతలకు సమయం ఆసన్నమైంది అని ఈ పోస్టులో హెచ్చరించారు. ట్రంప్ పోస్టు భారీ మార్పుకు చిహ్నమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. అమెరికా నాయకుడు ఓ గేమ్ ఛేంజర్‌అని అభివర్ణించాడు. ట్రంప్‌తో భేటీ సమయంలో యుద్ధక్షేత్రంలో ఏం జరుగుతోందో తాను వివరించినట్లు చెప్పారు. ఆయనకు మరిన్ని విషయాలు కూడా తెలుసని చెప్పారు. ట్రంప్ పోస్టు చేసిన కొద్దిసేపటికి అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో మాత్రం దీనికి భిన్నంగా స్పందించారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని సైనిక చర్యలతో ముగించలేమన్నారు. కేవలం చర్చల ద్వారానే ఇది సాధ్యమని తెలిపారు. ఈ విషయాన్ని ఆయన ఐక్యకరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పేర్కొన్నారు. ఈ ప్రమాదకర సంక్షోభానికి శాంతియుత పరిష్కారం తీసుకొచ్చేందుకు అమెరికా అన్నా ప్రయత్నాలు చేస్తోందన్నారు.



# భారత్ మావైపే నిలుస్తోంది!

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**క్యీవ్,సెప్టెంబరు 24:** ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న దాడికి భారత్ నిధులు సమకూరుస్తోందంటూ అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమవైపే ఉందని తాజాగా మీడియా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునే అంశంలో మోడీ ప్రభుత్వం మనసు మార్చుకుంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. రష్యాతో భారత్ చేసుకున్న ఒప్పందం మాకు సమస్యగా మారింది. కానీ, దీనిని ట్రంప్ పరిష్కరించగలరని అనుకుంటున్నా. భారత్ తరహాలో చైనా మాకు మద్దతిస్తుందని నేను అనుకోను. ఎందుకంటే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ఆపెయ్యడం వల్ల తమకు కలిగే ప్రయోజనం ఏదీ లేదని చైనా అనుకుంటోంది. అయినప్పటికీ ట్రంప్ తలచుకుంటే జిన్‌పింగ్ వైఖరిని కూడా మార్చగలరని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఆదాయం సమకూరుస్తున్న దేశాలపై సుంకాలు విధించడం సరైన నిర్ణయమేనని గతంలో జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. తాజాగా భారత్ విషయంలో ఆయన తన వైఖరిని మార్చుకున్నట్టు అర్థమవుతోంది. అయితే తాజాగా న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సమావేశంలో ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలు ఉక్రెయిన్ యుద్ధానికి మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. అలాగే నాటో దేశాలుకూడా రష్యానుంచి చమురు కొనడాన్ని తగ్గించడం లేదని విమర్శించారు.

# ప్రముఖ కన్నడ రచయిత బైరప్ప కన్నుమూత

### గుండెపోటుతో మృతి, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి, సంతాపం

**బెంగళూరు, సెప్టెంబరు 24:** ప్రముఖ కన్నడ నవలా రచయిత ఎస్‌ఎల్ బైరప్ప (94) కన్నుమూశారు. బుధవారంనాడు ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. 'ప్రముఖ భారత నవలా రచయిత, తత్వవేత్త, పద్మశ్రీ, పద్మభూషణ, సరస్వతి సమ్మాన్ పురస్కార గ్రహీత ఎస్‌ఎల్ బైరప్ప మధ్యాహ్నాం గుండెపోటుకు గురయ్యాడు. హుటాహుటిన ఆస్పత్రి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, అప్పటికే ఆయన ప్రాణాలు విడిచారు' అని ఆస్పత్రి విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బైరప్ప రాసిన వంశవృక్షం, దాతు, పర్వ, మందార తదితర నవలలతో పేరుగాంచారు. కన్నడ నుంచి ఇంగ్లీషు, ఇతర భాషలలోకి అనువదించారు. పద్మ భూషణ్, పద్మశ్రీ, సరస్వతి సమ్మాన్, సాహిత్య అకాడమీ తదితరఅవార్డులు అందుకున్నారు. 'నాయి-నీరలు', 'మాతదానా', 'వంశ వృక్షం', 'తబ్బలియు నీనాడే మగన', తదితర నవలలు సినిమాలుగా వచ్చాయి. 'గృహ భంగే', 'దాతు' నవలల ఆధారంగా టీవీ సీరి యల్స్ ప్రసారమయ్యాయి. పద్మవిభూషణ్ బైరప్ప మృతిపట్ల ప్రధానిమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తన ఆలోచనాత్మక రచ నలతో కన్నడ సాహిత్యాన్ని ఎంతోసుసంపన్నం చేశారు. ఆయన రచనలు తరతరాలుగా సమాజానికి ప్రేరణనిస్తాయని అభిప్రాయపడ్డారు. "మన చరిత్ర, సంస్కృతిపట్ల ఆయనకున్న అచంచలమైన మక్కువ భవిష్యత్‌లో మనస్సులను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబం, అభిమానులతో ఉన్నాయి'అని ప్రధాని పేర్కొన్నారు. ఆయన మృతికిసంతాపం చెబుతూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సంక్షిప్తంగా..

### డాక్టర్ కోర్సు ఇష్టంలేదని అడ్మిషన్ రోజే ఆత్మహత్య

**ముంబయి, సెప్టెంబరు 24:** నీట్‌పరీక్షలో అత్యధిక మార్కులు సాధించినా తనకు డాక్టర్ చదవడం ఇష్టంలేదని ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా, సందేవాహి తాలూకాలోని నవర్గావ్ గ్రామానికి చెందిన అనురాగ్ అనిల్ బోర్కర్ (19 ఏళ్లు) నీట్ యూజీ 2025 పరీక్షలో 99.99 శాతం పర్సంటైల్ సాధించాడు. ఒబిసి కేటగిరీలో ఆల్ ఇండియా లెవల్‌లో 1475వ ర్యాంక్ సాధించాడు. అతని ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఉన్న వైద్య కళాశాలలో సీటు కూడా లభించింది. అయితే వైద్య కళాశాలలో అడ్మిషన్ కోసం బయలుదేరాల్సిన రోజునే అతను తన ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విద్యార్థి బలవన్మరణానికి పాల్పడడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. వారికి ఒక సూసైడ్‌నోట్ దొరికింది. అయితే అందులోని పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించలేదు. కానీ ఆ నోట్‌లో తనకు డాక్టర్ కావడం ఇష్టం లేదంటూ ఆ యువకుడు రాసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నవర్గావ్ పోలీసులు పేర్కొన్నారు.

### బీహార్‌లో ఎంఐఎం ఒంటరిగానే బరిలోకి



**పాట్నా, సెప్టెంబర్ 24:** బీహార్‌లో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగానే పోటీ చేయనుంది. అధికార బిజెపి- జెడియూ ఎన్డీయే కూటమిని ఓడించడానికి మహాఘట్ బంధన్ చేరాలని ప్రయత్నించినప్పటికీ ఆశించిన స్పందన రాలేదని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ వాపోయారు. ఆర్జేడీకి మూడుసార్లు లేఖలు రాసినా ప్రతిస్పందన లేదని, అందుకే ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఒవైసీ ఇప్పటికే సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 2020 ఎన్నికల్లో 19 స్థానాల్లో పోటీ ఐదు సీట్లు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. సీమాంచల్ రీజియన్‌లోని పుర్నియా, కటిహార్, కిషన్‌గంజ్, అరారియా జిల్లాలో ముస్లింల జనాభా గణనీయంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో 15 స్థానాల్లో పోటీ చేయగా, ఏ ఒక్క స్థానంలోనూ విజయం సాధించలేకపోయింది. ఎంఐఎం అధినేత ఒవైసీ సెప్టెంబర్ 27 నుంచి సీమాంచల్ న్యాయ్ యాత్ర పేరుతో కిషన్ గంజ్ నుంచి ప్రచారం ప్రారంభించనున్నారు.

### 5 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఎన్నికలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఇసి షెడ్యూల్ విడుదల చేసింది. జమ్మూకాశ్మీర్‌కు సంబంధించి పెద్దల సభలో 2021 ఫిబ్రవరి నుంచి ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అక్టోబర్ 24న ఎన్నికలు జరుగనున్నాయి. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున కొత్తగా ఎన్నికైన సభ్యుల పదవీకాలం అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుపై ఆధారపడి ఉంటుందని ఇసి వివరించింది. ఇసి కథనం ప్రకారం, నాలుగు ఖాళీలు ఆయా వార్షిక కాలపరిమితిలో ఉండేవి, ఇద్దరు సభ్యులు ఫిబ్రవరి 15, 2021న పదవీ విరమణ చేయగా, మరో ఇద్దరు ఫిబ్రవరి 10, 2021కి ముందే పదవీ విరమణ చేశారు. ఏకే వాలియా వర్సెస్ కేంద్ర ప్రభుత్వం (1994) కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈసీ ప్రస్తావించింది. వీటితోపాటు పంజాబ్‌లో ఒకస్థానానికి ఎన్నికలకమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది.

### మిగ్-21కు ఇక వీడ్కోలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** భారత వాయుసేనకు కొన్ని దశాబ్దాలుగా వెన్నెముక వలె ఉండి ఎన్నో యుద్ధాల్లో విజయాన్ని అందించిన మిగ్ - 21కు వాయుసేన చీఫ్ ఎపి సింగ్ వీడ్కోలు పలకనున్నారు. చండీగఢ్‌లో యువసేన కేంద్రం వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది. ఐఎఎఫ్ చీఫ్ స్వయంగా మిగ్ -21 బైసన్‌పై చివరి సార్టికివెళ్లనున్నారు. ఈ రకం విమానం భారత్‌లో తొలిసారి అడుగుపెట్టింది కూడా ఈ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లోనే కావడం విశేషం. నాడు ఫస్ట్‌సూపర్ సోనిక్స్‌గా వ్యవహరించే 28వ స్క్వాడ్రన్‌కు వీటిని మొదటిసారి అప్పగించారు. వింగ్ కమాండర్ దిల్బాగ్ సింగ్ దీనికి నాయకత్వం వహించారు. ఆ తర్వాత ఆయన ఎయిర్ చీఫ్ మార్షల్ స్థాయికి ఎదిగారు. ఇక మిగ్ -21లు కూడా దాదాపు 60 ఏళ్లకు పైగా వాయుసేనకు సేవలు అందించాయి.

25-9Pg6exHMNWJQE-final 10_25-9Pg6exHMNWJQE-final.qxd 9/24/2025 11:19 PM Page 1



## జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ సుభాష్ సస్పెన్షన్!



**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) అసిస్టెంట్ కమిషనర్ సుభాష్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి..మునిగిపోయింది అని పేర్కొంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన కొన్ని ఫోటోలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. సోషల్ మీడియాలో సుభాష్ పోస్టులకు సంబంధించి ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు రావడంతో ఆయనను వివరణ కోరగా..ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని సుభాష్ బదులు ఇచ్చారు. ఆయన వివరణ సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# దేశంలోనే తొలి ఏఐ ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్

## - వైకుంఠం 1 కాంప్లెక్స్‌లో ఏర్పాటు



**తిరుమల,సెప్టెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజు లక్షలాదిమంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. వేలాదిమంది భక్తుల సమస్యలకు చెక్‌పెట్టేందుకు కృత్రిమమేధస్సు (ఏఐ)ను వినియోగించుకోవాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు కార్యాచరణతో శ్రీకారం చుట్టారు. ఎన్ఆర్ఐల దాతృత్వంతో దేశంలోనే తొలిసారిగా తిరుమలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసిసిసి)ను టిటిడి అందుబాటులోకి తీసుకువస్తోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1లోని 25వ నంబర్ కంపార్ట్‌మెంట్‌లో అత్యాధునిక ఏర్పాటుచేశారు.దీనిద్వారా భక్తుల రద్దీ నియంత్రణ, వసతి, భద్రత పెంపొందించడం వంటి చర్యలు చేపట్టనుంది. ఈ కేంద్రాన్ని నేడు(గురువారం)ఉదయం సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అందుబాటులోకి వస్తే పెద్ద డిజిటల్ స్క్రీన్, అన్ని విభాగాలకు చెందిన సిసిపుటేజీలు కనిపిస్తాయి. వీటిని 25మందికిపైగా సాంకేతిక సిబ్బంది పర్యవేక్షిస్తూ అధికారులకు వాస్తవ పరిస్థితులను తెలియజేస్తారు. ప్రస్తుతం ఉన్నవాటితోబాటు కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో అలిపిరి వద్ద నుండే భక్తుల రద్దీని ఏఐ అంచనా వేస్తుంది. క్యూలైన్లలో ఎంతమంది భక్తులు ఉన్నారు,ఎంత సమయం వారు నిరీక్షిస్తున్నారు, సర్వదర్శనం పరిస్థితి తదితర అంశాలను ఏఐ ట్రాక్‌చేస్తుంది. ముఖగుర్తింపు పరికరంద్వారా భక్తులను గుర్తిస్తుంది. చోరీలు,ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా కనిపెడుతుంది. తప్పిపోయిన వాళ్ళు ఎక్కడ ఉన్నా గుర్తించి సమాచారం అందిస్తుంది. భక్తుల ముఖకదలికలు(హావభావాలు)ఆధారంగా వారి ఇబ్బందులు తెలుసుకుంటుంది. క్యూలైన్లు, వసతి ఇతర సౌకర్యాలను వాస్తవ పరిస్థితులలతో 3డి మ్యాపు, చిత్రాలతో చూపుతుంది. కొండపై రద్దీ ఉన్న ప్రాంతాల్ని రెడ్‌స్పాట్‌లుగా చూపడంతోబాటు చర్యలకు సంకేతాల్నిస్తుంది. ఆన్‌లైన్‌లో నిరంతరం పర్యవేక్షిస్తూ సైబర్‌దాడులు, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే సామాజిక మాధ్యమాల్లో పెట్టే అనుచిత పోస్టులు, ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారాలను అడ్డుకుంటుంది. ఎప్పటికప్పుడు భక్తుల అనుభవాలను తెలుసుకుని శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యవంతం చేసేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. అలాగే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, క్యూలైన్లలో అత్యవసర పరిస్థితుల్లో భక్తులను బయటకు తీసుకువచ్చే సమీప మార్గాలను చూపుతుంది. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను బుధవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డుసభ్యులు శాంతారాం,నరేశ్, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, విఎస్ఓ వింగ్ ఎస్వీరామ్‌కుమార్ పరిశీలించారు.

## అదనంగా మరో ఐదువేలమందికి వసతి

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు అదనంగా మరో ఐదువేలమందికి వసతి కల్పించేందుకు పిఏసి 5(యాత్రికుల వసతి సముదాయం) వేంకటాద్రి నిలయం సిద్ధమైంది. సముదాయం భవనంలో విశాలమైన హాళ్లు, వంట పిల్లలకు పాలు తాగించే ప్రత్యేక గదులు, అన్నప్రసాద వితరణ కేంద్రం ఉన్నాయి. 102కోట్ల రూపాయల వ్యయంతో ఐదు అంతస్తుల ఉచిత సముదాయాన్ని నిర్మించారు. విశాలమైన హాళ్లు, డార్మిటరీలు, లాకర్లు ఉన్నాయి. 216 మరుగుదొడ్లు, 216 స్నానపు గదులు, రెండు కల్యాణకట్టలు, జలప్రసాదాలు, ప్రథమచికిత్స కేంద్రాలు, అన్నప్రసాద భవనం సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించారు. నేడు సిఎం చంద్రబాబు ప్రారంభానికి ముందు బుధవారం మధ్యాహ్నం టిటిడి ఈఓ అనిల్‌కుమా ర్‌సింఘాల్, తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరా యుడు, టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ ,డిప్యూటీ ఈఓ రాజేంద్రతో కలసి గదులు, లాకర్లను, కల్యాణకట్టలను పరిశీలించారు.

# తిరుమల క్షేత్రంలో తొలిపూజ ఆది వరాహునికే



విద్యుద్దీపకాంతులతో తేజోమయమైన కలియుగవైకుంఠం

**ప్రభాతవార్తప్రతినిధి -తిరుమల:** తిరుమలదివ్యక్షేత్రంలో భక్తులు తొలి దర్శనం, తొలిపూజ,తొలి నైవేద్యం ఆదివరాహస్వామికే సమర్పిస్తారని నియమంతో శ్రీవేంకటేశ్వరస్వామి ఒప్పందం దానపత్రం రాసిచ్చాడు. వరాహస్వామిని తొలుత దర్శిస్తేనే శ్రీవేంకటేశ్వరుడు సంతోషిస్తాడు. క్షేత్ర సాంప్రదాయం ప్రకారం శ్రీవరాహస్వామిని దర్శించుకున్న తరువాతనే శ్రీనివాసుని దర్శించుకోవడం సంప్రదాయం. శ్రీమహావిష్ణువు వైకుంఠం వదలి కలియుగంలో వేంకటాచలంపై శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించిన సమయంలో శేషాచలంకొండల్లోని సప్తగిరులపై తన నివాసముంటే అన్నింటా శుభకరమని భావించాడు. తిరుమల గిరులు ఏడుకొండలకు ప్రతీతి. ఈ కొండలకు గరుడపురాణంలో ఒక్కోకొండకు ఒక్కో ప్రత్యేకత ఉంది. అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తులు ఎంతో పవిత్రంగా, భక్తిభావంతో కొండలెక్కి వస్తారు. వృషాద్రి, వృషభాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, శేషాద్రి, వేంకటాద్రి, నారయణాద్రి.ఏడు చక్రాలు దాటితే ఆనందానుభూతి కలుగుతుంది. శక్తిస్థానాలుగా ఉన్న ఏడుకొండలు ఎక్కడం కూడా ఒకరహస్యం . శ్రీమహావిష్ణువు కొలువుండే వైకుంఠానికి ఏ విధంగా జయవిజయులు కాపలాగా ఉంటారో ,అలాగే కలియుగవైకుంఠం తిరుమలలో ఆనందనిలయంలో బంగారువాకిలికి దక్షిణాన జయుడు, ఉత్తరాన విజయుడు శంఖుచక్ర గధాదారులై సాక్షాత్తు విష్ణుమూర్తి ప్రతిరూపంలా దర్శనమిస్తుంటారు. వీరిని'చండప్రచండులు"అని కూడా వ్యవహరిస్తారు. పది అడుగుల ఎత్తుతో గంభీరంగా ఉండే ఈ పంచలోహ విగ్రహాలు తర్జనితో భక్తులను ఎల్లవేళలా హెచ్చరిస్తుంటాయి. స్వామివారి పుష్కరిణిలో పవిత్రస్నాన మాచరించి, శుచిగా ఆలయంలోనికి ప్రవేశించి ఆలయ నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణతో మెలగుతూ తోటి భక్తులకు ఇబ్బంది కలగకుండా స్వామివారి దర్శనం చేసుకోవాలి.

## ఉద్యోగస్తుల అవసరాలు తీర్చడం ప్రభుత్వ బాధ్యత

### - జెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**తిరుచానూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యలను నెరవేర్చడం ప్రభుత్వ కనీస బాధ్యత అని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఏపీ జెఎసి అమరావతి బుధవారం తిరుపతి కేంద్రంగా తిరుచానూరు రోడ్డులోని ప్రైవేట్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ శాఖలకు సంబంధించి దాదాపు 63 అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా ఐఆర్ వెంటనే ప్రకటించాలి అని అన్నారు. అనంతరం 12 పిఆర్సిని వెంటనే ప్రకటించాలని కోరారు. డిఏ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయ కార్యక్రమాలు వెంటనే నెరవేర్చాలని కనీసం దసరా కన్నా ప్రభుత్వ శుభవార్త చెప్తారని ఆశిస్తున్నామన్నారు. లేని యెడల జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం రెవిన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత సేవ చేయకలిగిన గలిగిన శాఖ రెవెన్యూ శాఖ అని అటువంటి రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత వలన పూర్తిస్థాయిలో ప్రజలకు కావలసిన కార్యక్రమాలు చేయలేకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతనంగా విధులలో చేరే ఉద్యోగస్తులలో నైపుణ్యం, మెలకువలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధ్యక్షులు శివప్రసాద, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఇతర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## సభకు రాకుండా సంతకాలు చేసి సర్దుకోవడమా?

### ప్రశ్నించిన ఎథిక్స్ కమిటీ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:**ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు శాసనసభకు హాజరుకాకుండా కేవలం సంతకాలు చేసి సర్దుకోవడం ఏం సభ్యత,సంస్కారం అని నైతిక విలువల(ఎథిక్స్) కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్యానించారు.

అసెంబ్లీ కమిటీ హాలులో సమావేశమైన మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన శాసనసభ నైతిక విలువల కమిటీ సభ్యులు వివిధ అంశాలను కీలకంగా చర్చించారు. జీతభత్యాలతో పాటు ప్రొటోకాల్ మర్యాదలు పొందుతూ అసెంబ్లీకి రాకపోవడాన్ని ఎలా చూడాలని ప్రశ్నించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను విస్మరించడంపై చర్చ జరగాలని నిర్ణయించింది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు సభకు వచ్చి చట్టాల నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందేనని శాసనసభ నైతిక విలువల కమిటీ స్పష్టం చేసింది. ఎన్నికైన ప్రజాప్రతినిధుల నైతిక ప్రవర్తన ప్రాధాన్యతను పెంచడంలో ఎథిక్స్ కమిటీ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని కమిటీ ఛైర్మన్ మండలి బుద్ధప్రసాద్ వెల్లడించారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రాకపోవడం నైతికత ఎలా అవుతుందనే అంశాన్ని కమిటీ సభ్యులు లేవనెత్తారు.తమను ఎన్నుకున్న ప్రజలు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంత సమస్యలను శాసనసభా వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి పాటుపడాలని హితవు పలికారు. సభకు రాకుండా ఈ బాధ్యతను విస్మరించడం అనైతికమే అవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సభకు రాకపోవడం అనైతికమే, తమ బాధ్యతను గుర్తించి వ్యవహరించాలని కమిటీ తరపున విజ్ఞప్తి చేద్దామనే అభిప్రాయాన్ని కొందరు సభ్యులు వ్యక్తం చేశారు. ఎవరెవరు జీతభత్యాలు తీసుకుంటున్నారు, ఎవరెవరు సభకు రాకుండా బయట రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళుతున్నారనేదీ రికార్డులను పరిశీలించి అప్పుడు ఒక నిర్ణయానికి వస్తే బాగుంటుందని ఇతర సభ్యులు అభిప్రాయపడ్డారు. దీంతో వచ్చే సమావేశం నాటికి ఈ రికార్డులను కమిటీ ముందుంచాలని ఛైర్మన్ బుద్ధప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు.

## మామిడి రైతులకు రూ.480 కోట్లు బకాయిపడ్డ పల్ప్ ఫ్యాక్టరీలు

### - ఆలస్యమైతే మరో ఉద్యమం

**చిత్తూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** మామిడి రైతులు పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసి మూడు నెలలు కావస్తుంది. అయితే పల్ప్ ఫ్యాక్టరీల నుండి మామిడి రైతుకు ఇప్పటి వరకు చిల్లిగవ్వ రాలేదు. మామిడి సీజన్‌లో ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసిన రైతులు ఫ్యాక్టరీలు చెల్లించే డబ్బులపై ఆశగా ఎదురు చూస్తున్నప్పటికీ జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలు మాత్రం మామిడి రైతును కనికరించడం లేదు. ఈ మేరకు జిల్లాలో మామిడి రైతులు ఫ్యాక్టరీల నుండి తమకు రావాల్సిన బకాయిలు వసూలు చేయడానికి మరోసారి ఉద్యమం చేయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లాలో మామిడి సీజన్‌లో మే, జూన్, జులై నెలల్లో 35 వేల మంది మామిడి రైతులు 4 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని పల్ప్ ఫ్యాక్టరీలకు తరలించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ సీజన్‌లో మామిడికి గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకుంది. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రభుత్వంతో చర్చించి మామిడి రైతుకు ఒక కేజీపై రూ.4 ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే విధంగా, పల్ప్ ఫ్యాక్టరీలు ఒక కేజీ మామిడిపై రైతుకు రూ.8 చెల్లిచేలా నిర్ణయం తీసుకున్నారు. అంటే ఈ సీజన్‌లో మామిడి రైతుకు ఒక కేజీపై రూ.12 లభిస్తుందని అధికారులు స్పష్టత ఇచ్చారు. ఈ మొత్తం ఆశించిన మేరకు రైతుకు గిట్టుబాటు కాకపోయినప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు అంగీకరించాల్సి వచ్చింది. ఈ మేరకు పల్ప్ ఫ్యాక్టరీలు, ర్యాంపులకు మామిడి రైతులు సీజన్‌లో 3 నెలల పాటు 4 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు తోతాపురి మామిడిని సరఫరా చేశారు. అయితే ప్రభుత్వం రైతుకు కేజీ తోతాపురి మామిడిపై చెల్లిస్తామని చెప్పిన రూ.4 ఇప్పటి వరకు చెల్లించలేదు. అలాగే పల్ప్ ఫ్యాక్టరీలు సీజన్‌లో కేజీ తోతాపురిపై రూ.8 చెల్లిస్తామని చెప్పినప్పటికీ అత్యధిక పల్ప్ ఫ్యాక్టరీలు రైతుకు ఒక కేజీ తోతాపురి మామిడిపై రూ.4 నుండి రూ.5 వరకు మాత్రమే చెల్లించడానికి సుముఖంగా వున్నాయి. మిగిలిన మొత్తం చెల్లించడానికి తాము సిద్ధంగా లేమని ఇప్పటికే పలు పల్ప్ ఫ్యాక్టరీలు మామిడి రైతులకు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఫ్యాక్టరీలకు మామిడి కాయలు సరఫరా చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఫ్యాక్టరీల నుండి ఒక్క పైసా చెల్లింపులు జరుగపోవడంపై మామిడి రైతులు ఆగ్రహంతో ఉన్నారు.

## మంత్రి నిమ్మల కుమార్తె శ్రీజ, పవన్‌ల వివాహ వేడుక

### వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి దంపతులు, తనయుడు లోకేష్



**పాలకొల్లు ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వరుడు పవన్ వివాహ వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, వారి కుమారుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్వయంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి వధూవరులకు నూతన ఆశీర్వదించారు.

## సిఎం చంద్రబాబుకు సిఐ శంకరయ్య లీగల్ నోటీసులు

### వివేకా హత్య కేసులో తన ప్రతిష్టకు భంగం కల్గించారని ఆరోపణ

### - అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలని డిమాండ్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభా వార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సిఐగా ఉన్న జె.శంకరయ్య ఏకంగా సిఎం చంద్రబాబుకే లీగల్ నోటీసులు పంపించారు. వివేకా హత్య కేసులో తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కల్గించేలా దురుద్దేశపూరితంగా చంద్రబాబు పలుమార్లు తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ న్యాయవాది జి.ధరణేశ్వరరెడ్డి ద్వారా ఈ నెల 18న నోటీసులు పంపారు. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. దగ్గదగ్గర ఏడేళ్ళగా మాజీ మంత్రి వివేకానంద హత్యకేసులో ఎప్పటికప్పుడు కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.ఈ క్రమంలో ఓ సాధారణ పోలీసు అధికారి అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్య నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు లీగల్ నోటీసు పంపడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. సీఐ స్థాయి అధికారి సీఎంకే నోటీసు పంపడం అరుదైన పరిణామంగా నిలిచింది. 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. ఆ సమయంలో పులివెందుల సీఐగా శంకరయ్య విధులు నిర్వహించారు. హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలోనే సాక్ష్యాధారాలు చెరిపివేస్తున్నా సీఐ శంకరయ్య వాటిని ఆపలేదని, అడ్డుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేకసార్లు బహిరంగ వేదికలపై వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలు, కలెక్టర్లు, ఎస్పీల సదస్సు, ఇతర పబ్లిక్ మీటింగ్స్‌లో కూడా ఇదే విషయాన్ని చంద్రబాబు పదేపదే ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలే తన ప్రతిష్టకు భంగం కలిగించాయని సీఐ శంకరయ్య భావిస్తున్నారు. తన తరఫున న్యాయవాది ధరణేశ్వర్ రెడ్డి సెప్టెంబర్ 18న సీఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపించారు. మొత్తంగా పలు సందర్భాల్లో సీఎం చేసిన వ్యాఖ్యలను నోటీసుల్లో పేర్కొన్నారు. 2019 మార్చి 15వ తేదీన హత్య జరిగిన రోజు సాక్ష్యాలను అడ్డుకోలేదని సీఎం ఆరోపణ. 2023 ఆగస్టు 5 నెల్లూరు పర్యటనలో కూడా ఇదే ఆరోపణను పునరావృతం. 2024 జులై 25 అసెంబ్లీలో సీఐ సమక్షంలో గుండెపోటుగా ప్రచారం జరిగిందని వ్యాఖ్య. 2024 నవంబర్ 21 వివేకా మృతదేహం వద్ద రక్తపు మరకలు తుడిచినా వారించలేదని ఆరోపణ. 2025 మార్చి 26 నిందితులు సాక్ష్యాలు చెరిపేస్తుంటే సీఐ మౌనంగా ఉన్నారని ఆరోపణ. 2025 సెప్టెంబర్ 16 కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో కూడా ఇదే అంశం ప్రస్తావన.

## జిఎస్టీ ప్రభావంతో జోరందుకున్న వాహనాల అమ్మకాలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 24:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చే విధంగా జిఎస్టి సవరణ చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.. రాష్ట్రంలో నూతనంగా అమలైన జీఎస్టీ విధానం వాహనాల అమ్మకాలకు ఊతమిచ్చిందని, పన్ను భారం తగ్గడంతో ప్రజలు కొత్త వాహనాల కొనుగోలుకు ముందుకు వస్తున్నారన్నారు. సోమవారం ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 2,991 వాహనాలు తాత్కాలిక రిజిస్ట్రేషన్ పొందాయని తెలిపారు. వీటిలో మోటార్ సైకిళ్లు 2,352, కార్లు/క్యాబ్‌లు 241, ట్రాక్టర్లు 60, ఆటోలు 227, గూడ్స్ వాహనాలు 47, ఆటో గూడ్స్ వాహనాలు 50, ఇతర వాహనాలు 12 ఉన్నాయన్నారు ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ వేగం పెరుగుతుందనన్నారు.

# తిరుమల సమాచారం

## పెద్దశేషుని ఆశీస్సులందుకున్న సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు దేవలోకంలో వైకుంఠంలో ఆదిశేషుని శేషతల్పంపై కొలువుదీరిన వైనాన్ని గుర్తుచేస్తూ కలియుగవైకుంఠం తిరుమలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అలంకారంలో శ్రీమన్నారాయణుడు ఏడుతలల పెద్దశేషునిపై భక్తులను కటాక్షించాడు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం రాత్రి స్వామివారు ఏడుతలల స్వర్ణ శేషవాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. వాహనసేవలో సిఎం చంద్రబాబునాయుడు దంపతులు పాల్గొని స్వామివారి ఆశీ స్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ ,అదనపు ఈఓ వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టువస్త్రాల సమర్పణకు సిఎం చంద్రబాబుకు సాదర స్వాగతం



**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కులదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు బుధవారం సాయంత్రం సిఎం చంద్రబాబునాయుడు దంపతులు తిరుమలకు వచ్చారు. ఇక్కడ గాయత్రి అతిదిగృహం వద్ద రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, వసతి కల్పన అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ఆయన బేడి ఆంజనేయస్వామి గుడి వద్దకు చేరుకున్నారు.

## శ్రీవారికి బంగారు యజ్ఞోపవీతం విరాళం



**తిరుమల, సెప్టెంబర్ 24 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలేశునికి 3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతంను బుధవారం సాయంత్రం దాత అందజేశారు. విశాఖపట్నంకు చెందిన హిందుస్థాన్ ఎంట ర్ప్రైజ్ ఎండి పువ్వాడ మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు 3.860 కిలోల బరువు గల వజ్రాలు పొదిగిన స్వర్ణ యజ్ఞోపవీతాన్ని...రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కు అందజేశారు. దాతలను అభినందించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేసిన చైర్మన్ బిఆర్‌నాయుడు.

## వైభవంగా ధ్వజారోహణం - గరుడధ్వజపటం ఊరేగింపు



**తిరుమల,సెప్టెంబర్24ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై వేంచేసిన కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సకలదేవతలను ఆహ్వానిస్తూ బుధవారం సాయంత్రం మాఢవీధుల్లో గరుడుడు ఊరేగాడు.శ్రీవారి వాహనమైన గరుడుని చిత్రాన్ని కొత్తవస్త్రంమీద చిత్రీకరించి దీన్ని“గరుడధ్వజపటం”అంటారు. దీన్ని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులైన శ్రీమలయప్పస్వామి, శ్రీదేవిభూదేవుల సమక్షంలో గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి నూతనకేతనాన్ని వేదపండితులు వేదమంత్రాలతో, మంగళవాద్యాలతో సాయంత్రం 5.43గంటల నుండి 6.15గంటల మధ్య బంగారు ధ్వజస్తంభంపై ఎగురవేశారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు శ్రీకారంపడింది. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం(పెసరపులగం)నివేదించారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం.ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారిని ఆలయంనుండి వెలుపలకు తీసుకువచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, సివిఎస్ఓ మురళీకృష్ణ, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, ఎంఎస్‌రాజు, శాంతారామ్, జంగా కృష్ణమూర్తి, జానకీదేవి,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి,ఆలయ అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## వైకుంఠం నుండి వేంకటాద్రిపైకి విమాన వేంకటేశ్వరుడు

### - సాలకట్ల బ్రహ్మోత్సవాల్లోప్రత్యేక ఆకర్షణ



**తిరుమల,సెప్టెంబర్ 24 ప్రభాత వార్తప్రతినిధి:** సప్తగిరుల్లోని తిరుమలలో అంగరంగవైభవంగా మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైకుంఠం నుండి విమాన వేంకటేశ్వరుడ్ని గరుత్మంతుడు తీసుకువచ్చే సైకతశిల్పం ప్రత్యేక ఆకర్షణ. దేవదేవుని బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వస్తున్న అశేషసంఖ్య భక్తుల కల్యాణవేదిక సమీపంలోని ఉద్యానవనంలో ఏర్పాటుచేసిన పలు రకాల ఫల,పుష్ప,సైకత ప్రదర్శనల్లో గరుత్మంతుడు విమానవేంకటేశ్వరుడ్ని తీసుకువచ్చే ప్రదర్శన సైకతశిల్పం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని కల్యాణవేదిక వద్ద ఈ సైకత శిల్పం భక్తిభావాన్ని పంచుతోంది. బెంగళూరుకు చెందిన కళాకారులు దీన్ని రూపొందించారు. గౌరి,నీలాంబరి ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. బుధవారం ఉదయం ఈ మహాప్రదర్శనను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి ప్రారంభించారు.

## బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పండి

### మీడియా సెంటర్ ప్రారంభంలో ఛైర్మన్ నాయుడు



**తిరుమల,సెప్టెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా మీడియా పనిచేస్తుందని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆశించారు. ఉత్సవాలు విజయవంతానికి మీడియా సహకారం అవసరమని అన్నారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన సకలసమాచారాన్ని అందించడంలో మీడియాపాత్ర కీలకమని, మీడియాసిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలోని రాంభగీచా అతిధిగృహం-2లో ఏర్పాటుచేసిన మీడియాసెంటర్‌ను బుధవారం ఉదయం ఛైర్మన్ బిఆర్‌నాయుడు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు,హిందూ భక్తులకు స్వామివారి వైశిష్ట్యాన్ని చాటిచెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యులు పనబాకలక్ష్మి, శాంతారాం,ఎంఎస్‌రాజు,టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమా పాల్గొన్నారు.

25-9P g7exHMNWJQE 11_25-9P g7exHMNWJQE.qxd 9/24/2025 11:20 PM Page 1





## ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం

**గన్నవరం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** దసరా నవరాత్రుల్లో దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ దంపతులకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు ప్రముఖులు ఘనస్వాగతం పలికారు. బుధవారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి వాయుసేన ప్రత్యేక విమానంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సుమతి దంపతులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి, గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. మంత్రులు నారా లోకేష్, వాసంశెట్టి సుభాష్, సిఎస్ కె.విజయానంద్, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, బాపట్ల ఎంపి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస్, కలెక్టర్ డికె.బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తదితరులు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఉపరాష్ట్రపతి రోడ్డుమార్గాన విజయవాడ చేరుకున్నారు.

# అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యేలు

- శాసనసభ ప్రశ్నోత్తరాలు, జీరో అవర్‌లో ప్రభుత్వం దృష్టికి పలు అంశాలు
- మంత్రుల సమాధానాలు... పలు సమస్యలకు పరిష్కార చర్యలు

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ ప్రశ్నోత్తరాలు జీరో అవర్‌లో పలువురు సభ్యులు వివిధ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తున్నారు. టిడ్కో ఇళ్ళు, రెవెన్యూ, విద్య, వైద్యం, రహదారులు, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాలపై సభ్యులు ప్రభుత్వాన్ని అంటే ఆయా మంత్రులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. సమస్య తీవ్రతను వారికి తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పీఠసీపై ప్రతిపక్ష సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వేతన సవరణపై ప్రశ్నించారు. వీరు సభకు రావడంతో సమాధానం వాయిదా వేసారు. చంపావతి నది నీటి వినియోగంపై శాసన సమస్యలు పూసపాటి అదితి విజయలక్ష్మి, నూతన బాలికా సంరక్షణ పథకంపై ఆదిరెడ్డి శ్రీనివాస్, జీడీఎన్‌లో రహదారిపై కొణతాల రామకృష్ణ, ప్రజాసమస్యల పరిష్కారంపై దూళిపాళ్ల నరేంద్రకుమార్, కూన రవికుమార్ తదితరులు ప్రశ్నోత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్‌అండ్‌బి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, నిధులు వచ్చినా వినియోగం చేయడం లేదని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అసెంబ్లీలో అధికారపక్ష సభ్యులు తెలిపారు. రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కొన్నిచోట్ల పనులు చేసినా డబ్బులు ఇవ్వకపోవడంతో మిగిలిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలిపారు. రోడ్లపై వాహనాలు తిరగాలంటే ఇబ్బందిగా ఉందని, ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని చెప్పారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు రోడ్లను వెంటనే బాగు చేయించాలని కోరారు. వెంటనే నిధులు విడుదల చేయించాలని కోరారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ తన నియోజకవర్గంలో తాగునీరు సమస్య ఉందని అన్నారు. ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉందని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ ఉత్తర బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో 18 పోస్టులు తాత్కాలికంగా నియమించారని, వారిని పర్మినెంటు చేయాలని కోరితే లోకేష్ కార్యాలయం వెలికితే చేస్తామంటున్నారని అన్నారు. దీనిపై విద్యా శాఖ మంత్రి లోకేష్ స్పందించి వారి నియామకాలను పూర్తి చేయాలని కోరారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు 2,200 టన్నులు కొనుగోలు చేశారని, ఇంకా రైతుల వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. కొనుగోలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో 20 క్వింటాళ్లకు పైబడి పొగాకు పండించిన రైతుల వద్ద పత్తి నిలిచిపోయిందని తెలిపారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ఎల్లన్నపేట మండల పరిధిలో ఇప్పటికీ పోలీసుస్టేషన్ లేదని, నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్‌లేదని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగితే ఒడిశా ఫైరింజర్లు వస్తున్నాయని తెలిపారు. జక్కంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పంచాయతీరాజ్ కార్మికులకు జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నామని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన కాళహస్తి దేవాలయం పరిధిలో ఆస్పత్రి లేదని, అక్కడ ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని దేవాలయానికి అనుబంధం చేయాలని తెలిపారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కె రంగారావు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీలకు నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ ఉండేదని, దాన్ని పునరుద్ధరించాలని కోరారు. దీనికి పలువురు సభ్యులు బల్లల చరిచి తమ మద్దతు ప్రకటించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తన అభిప్రాయం కూడా అదేనని, గతంలో నిధులు ఉండేవని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యేలందరూ సిఎంని కలిసి దీనిపై ఒప్పించుకుని నిధులు రాబట్టుకోవాలని కోరారు. పెనుమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలు మునిగిపోతున్నాయని, వాటిని మెరక చేయించాలని, గృహ నిర్మాణశాఖ మంత్రిని కోరారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో కాలువలు సరిగాలేక పొలాలు నీట మునుగుతున్నాయని, పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూడా మాట్లాడారు.



చంద్రఘంటాదేవి అలంకారంలో జ్ఞానమ్మ

## వైష్ణవి దేవిగా దుర్గమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. దసరా సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు ముత్యాలమ్మ గుడి పొడవునా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మ వారికి చంద్రఘంటాదేవి అలంకారం నిర్వహించగా కనకా చలంపై వెలసిన కనక దుర్గమ్మకు వైష్ణవి దేవి అలంకారం చేపట్టారు.

### భవాని మాలలతో భక్తులు

అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడు గంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ముత్యాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి అత్యధికంగా ఉంది. రాహుకాల సమయంలో ఆలయాల్లో భవాని మాలలు ధరించిన మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాట్లను ఏఈవోలు మోహన్, విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్‌స్పెక్టర్స్ వెంకటస్వామి, సుదర్శనం నాయుడు పర్యవేక్షించగా అలంకారాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో సహచరులు నిర్వహిస్తున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిఐ శంకరయ్య లీగల్ నోటీసులు

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సిఐగా ఉన్న జె.శంకరయ్య ఏకంగా సిఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపించారు. వివేకా హత్య కేసులో తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కల్గించేలా దురుద్దేశపూరితంగా చంద్రబాబు పలుమార్లు తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ న్యాయవాది జి.ధరణేశ్వరరెడ్డి ద్వారా ఈ నెల 18న నోటీసులు పంపారు. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. ఆ సమయంలో పులివెందుల సీఐగా శంకరయ్య విధులు నిర్వహించారు. హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలోనే సాక్ష్యాధారాలు చెరిపివేస్తున్నా సీఐ శంకరయ్య వాటిని ఆపలేదని, అడ్డుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేకసార్లు బహిరంగ వేదికలపై వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలే తన ప్రతిష్టకు భంగం కలిగించాయని సీఐ శంకరయ్య భావిస్తున్నారు. తన తరఫున న్యాయవాది ధరణేశ్వర్ రెడ్డి సెప్టెంబర్ 18న సీఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపించారు. 15 రోజుల్లో సీఎం చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే లేదా వివరణ ఇవ్వకపోతే కోటి 45 లక్షల రూపాయల పరువు నష్టం దావా కోర్టులో వేస్తామని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సీఐ శంకరయ్య కర్నూలు డీసీఆర్బీలో వీఆర్‌లో ఉన్నారు.



## అనధికారికంగా 2,524 విగ్రహాలు

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మొత్తం 2,524 విగ్రహాలు అనధికారంగా ఉన్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఇప్పటివరకు కొత్త విగ్రహాలకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని, లేనిపక్షంలో వాటిని తొలగించే చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను గుర్తించి కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. ప్రజల భావోద్వేగాలు, చట్టపరమైన నిబంధనలు రెండింటినీ దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో అనధికారికంగా విగ్రహాల ఏర్పాటు అంశం శాసన మండలిలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రశ్నోత్తరాల్లో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, పులివెందులలో ప్రజా నిధులను దుర్వినియోగం చేసి అనధికారికంగా మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్ల అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు వృథా చేశారని మండిపడ్డారు. అదేవిధంగా టిడిపి ఎమ్మెల్సీలు బి.తిరుమలనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా అనధికార విగ్రహాలపై ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయడంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. టిడిపి సభ్యుల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా మాట్లాడారని ఆరోపించారు. దీనికి నిరసనగా ఆయన సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. బొత్స తీరుపై రెడ్డి ఎమ్మెల్సీలు స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. టీడీపీ సభ్యుల విమర్శలు, బొత్స సత్యనారాయణ ప్రతిస్పందనతో సభలో ఉద్రిక్తత నెలకొంది. విగ్రహాల ఏర్పాటు అంశం సర్వసాధారణ పరిపాలనా సమస్యగా మొదలైనా, అది క్రమంగా రాజకీయ వాదనలకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ విగ్రహాల విషయంలో ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు రావడం, వాటిపై వైఎస్సార్సీపీ ప్రతినిధులు అభ్యంతరం తెలపడంతో మండలిలో వాతావరణం వాడివేడిగా మారింది.



## దుర్గమ్మకు శివయ్య సారె

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు ఒక ఆలయం నుంచి మరో ఆలయానికి సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను విజయవాడలోని కనకదుర్గమ్మకు సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఈవో డి బాపిరెడ్డి, డిప్యూటి ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు దక్షిణామూర్తి పౌరోహితులు అర్ధగిరి గురుకుల్, తదితరులు సారెను అందించారు. ఇక ఆలయాధికారులు సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, రాజా, వేదపండితులు వశిష్ట స్వామి, అవినాష్ శర్మ, మహేష్ స్వామిలు ఉన్నారు. శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేకంగా వెళ్ళిన వారికి విజయవాడ ఆలయాధికారులు, ఈవో సీనా నాయక్‌లు సాదరస్వాగతం పలికారు. సారెను అందుకున్న వారు అతిధులకు అమ్మవారి దర్శనం కల్గించారు.

## లేపాక్షిలో ప్రత్యేక రాయితీ అమ్మకాలు

**విజయవాడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (లేపాక్షి) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని లేపాక్షి షోరూమ్‌లతో పాటు హైదరాబాద్‌లో కూడా (తిరుమల మినహా) అక్టోబర్ 1, 2025 వరకు దసరా నవరాత్రి పండుగ ప్రత్యేక రాయితీ అమ్మకాలు నిర్వహించనున్నట్లు లేపాక్షి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపోరియంలను లైటింగ్, బ్యానర్లు వంటివాటితో అలంకరించి, ప్రత్యేకంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఇందులో కొత్త డిజైన్‌లతో ఉన్న కొండపల్లి, ఎటికొప్పాక బొమ్మలు, ఓడిఓపి ఉత్పత్తులు, జిఐ ఉత్పత్తులతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన ఇతర హస్తకళా వస్తువులు ప్రదర్శిస్తారన్నారు. ఈ పండుగ ప్రత్యేక అమ్మకాలలో హ్యాండీక్రాఫ్ట్స్‌పై 15 శాతం, హ్యాండ్లూమ్స్‌పై 10శాతం రాయితీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలు, వస్త్రాలను ప్రోత్సహించడమే లేపాక్షి లక్ష్యమని అన్నారు. ఈ దసరా పండుగ సమయంలో సమీపంలోని లేపాక్షి ఎంపోరియాలను సందర్శించి, రాష్ట్ర కళాకారులను ప్రోత్సహించాలని లేపాక్షి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ కోరారు.

# పేద విద్యార్థులంటే అంత అలుసా!

### వైసిపి వైఖరిపై శాసనమండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం



**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలపై గత వైకాపా ప్రభుత్వం పెట్టలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. రూ.451 కోట్ల భారీ వ్యయంతో ప్యాలెస్ ను నిర్మించిన జగన్ పేద వైద్య విద్యార్థుల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. వైద్య విద్యను పేద విద్యార్థులకు చేరువ చేయాలన్న చిత్త శుద్ధిలేని వైకాపా నేతలు పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలల నిర్వహణపై అవగాహన రాహిత్యంతో, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పీపీపీ విధానం దేశవ్యాప్తంగా అమల్లో ఉందన్నారు. కేంద్ర గణాంకాల ప్రకారం రూ.8 లక్షల 44వేల కోట్ల విలువైన పనులు నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ కింద పీపీపీ విధానంలో పనులు జరుగుతున్నాయన్నారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు అద్భుతంగా నడుస్తున్నాయని తెలిపారు. శాసనమండలిలో బుధవారం వైద్య కళాశాలలు... పీపీపీ విధానం అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. "పబ్లిక్, ప్రైవేటు పార్టనర్ షిప్, ప్రైవేటీకరణ మధ్య ఉన్న తేడా తెలియని వారు సీఎంగా ఐదేళ్లపాటు పనిచేయడం మన దౌర్భాగ్యం. దురదృష్టకరం. పలు రాష్ట్రాల్లో డిజైన్, ఫైనాన్స్, బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం జరుగుతుందన్నారు. పీపీపీ విధానాన్ని జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, చెన్నై ఐఐటీ వంటి ఉన్నత విద్య సంస్థల్లోనూ అనుసరిస్తున్నారు. 33 ఏళ్ల తరువాత ఆ వైద్య కళాశాలలన్నీ పూర్తిగా ప్రభుత్వం చేతికే వస్తాయి. కళాశాలల నిర్వహణ కోసం టెండరు ద్వారా ఎంపిక చేసిన సంస్థలు పెట్టుబడి పెడతాయి. కళాశాలలు నడుపుతాయి. ప్రభుత్వ భూముల అమ్మకాల ప్రస్తావనే ఇక్కడ ఉత్పన్నం కాదు అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

### ప్రతి కళాశాలలో 150 చొప్పున సీట్లు

ప్రభుత్వం వద్దనే యాజమాన్య హక్కులు ఉంటాయి. కళాశాలలపై ప్రభుత్వ అజమాయిషీ ఉంటుంది. పీపీపీ విధానంలో నడిచే కళాశాలల్లో జాతీయ స్థాయి కోటా కింద సీట్లు కేటాయించాల్సిన అవసరం ఉండదు. కన్వీనర్ కోటాలోని 50 సీట్లు ఉచితంగా విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. పీపీపీ విధానంలో నడవబోయే కళాశాలల్లో 150 చొప్పున సీట్లుంటాయి. పీపీపీ విధానంలో ప్రారంభించే వైద్య కళాశాలల్లో 625 పడకలుంటాయి. వీటిల్లో ఓపీ సేవలు పూర్తిగా ఉచితం. ఇన్‌పేషంట్ల కోసం కేటాయించిన పడకల్లో70 ఉచితంగా పేదలకు కేటాయించాలి. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా కింద సేవలు ఉచితంగా పీపీపీ విధానంలో నడిచే కళాశాలల్లోనూ కొనసాగుతాయి. గత వైకాపా పాలనలో 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.8,480 కోట్లు ఆమోదిత వ్యయం కాగా...రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. కేంద్రం, నాబార్డు నుంచి వచ్చిన నిధులను మాత్రమే ఇందుకు వినియోగించింది. వైద్య కళాశాలల నిర్మాణాల పునరుద్ధరణకు రూ.786.82 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టింది. పార్వతీపురంలో కళాశాల ఏర్పాటుకు గత వైకాపా ప్రభుత్వం భూమిని కూడా సేకరించలేదు. భూమి లేకుండా నిర్మాణాలు జరపగలరా? ఇదసలు సాధ్యమవుతుందా? బెంగుళూరులో భూమిని కొనుగోలుచేయకుండానే.. భవనాలు నిర్మించారా? ప్యాలెస్ నిర్మాణం చేశారా? పులివెందుల కళాశాలలో నిర్మాణాలైతే జరిపారు. కానీ అధ్యాపకులను నియమించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఎన్ఎంసీ 47.5 బోధకుల కొరత ఉందని తనిఖీల ద్వారా గుర్తించింది. ఇప్పటికే ప్రారంభమైన రాజమహేంద్రవరం వైద్య కళాశాలకు రూ.475 కోట్లు ఆమోదిత వ్యయం కాగా.. గత వైకాపా ప్రభుత్వంలో... కేవలం రూ.81.74 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు. కూటమి ప్రభుత్వం రూ.53.73 కోట్లు ఖర్చుపెట్టింది. మచిలీపట్నం కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం కింద రూ.195 కోట్లు గ్రాంటు వచ్చింది. దీనివల్ల ఈ కళాశాలకు రూ.550 కోట్ల ఆమోదిత వ్యయానికిగాను రూ.206 కోట్లు గత ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఈ కళాశాల బిల్లుల చెల్లింపుల కోసం కూటమి ప్రభుత్వం రూ.86.32 లక్షలను కూటమి ప్రభుత్వం చెల్లించింది అని మంత్రి వివరించారు.



మహిళా ఖైదీ బిడ్డను తన చేతుల్లోకి తీసుకుని లాలిస్తున్న శైలజ

## విశాఖ సెంట్రల్ జైలులో రాయపాటి శైలజ

### మహిళా ఖైదీల సమస్యలు తెలుసుకున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ బుధవారం ఉదయం విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా జైలులోని మహిళా బ్యారెక్‌ను పరిశీలించిన ఆమె, వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. భోజన సౌకర్యాలను పరిశీలించి ఆహారం రుచి చూసిన శైలజ, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శైలజ మీడియాతో మాట్లాడుతూ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు నవరాత్రి సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ తరఫున మహిళా శిశు సంక్షేమ శాఖ పోషమ్మ పథకం అమలు చేస్తున్నదని, మహిళా ఖైదీలకు కూడా 'పోషమ్మ' పథకం కింద ప్రత్యేక డైట్ ప్లాన్ అమలు చేయాలని పరిశీలిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం జైలులో 80 మంది మహిళలు ఉన్నారనీ, వీరిలో 50 మంది గంజాయి అక్రమ రవాణా కేసుల్లో అరెస్టయిన వారు ఉన్నారన్నారు. ఒడిశా, చెన్నై ప్రాంతాలకు చెందిన మహిళలు కూడా ఉన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మత్తు పదార్థాల రవాణా కేసుల్లో జైలుకి వస్తున్నారు. ఇలాంటి వారిని అవగాహన కల్పించి, స్వశక్తితో బతికేలా చర్యలు చేపడతాం అని శైలజ స్పష్టం చేశారు. వీరికి కౌన్సెలింగ్ ఇప్పించి తిరిగి సమాజంలో గౌరవ ప్రదంగా జీవించే విధంగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల ప్రసవం అయిన మహిళా ఖైదీ బిడ్డను తన చేతులలోనికి తీసుకుని లాలించారు. జైలులో ఉన్న మహిళా ఖైదీలకు ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందించే విధానంపై కూడా పరిశీలన జరుగుతోందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామలక్ష్మి ‌ ్త, ఇతర ఐసిడిఎస్, సెంట్రల్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టడమే

### - మెడికల్ కళాశాలపై ప్రభుత్వ నిర్ణయం తప్పు: మండలి ప్రతిపక్ష నేత బొత్స



**సచివాలయం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలను పిపిపి విధానంలో నిర్మించాలని ప్రభుత్వం భావించడం దుర్మార్గమని మండల ప్రతిపక్ష నేత బొత్స సత్య నారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. బుధ వారం శాసనమండలిలో జరిగిన స్వల్ప కాలిక చర్చలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరణపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది పేదల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టే విధానమే తప్పు, ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేయటమే అన్నారు. ప్రభుత్వ విధానంపై స్వల్ప వ్యవధి చర్చపై ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరణ ఇస్తూ... ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల వ్యాప్తంగా ఆమోదించిన 6965 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయి. ఇందులో 17 ప్రభుత్వ కళాశాలల్లో 3115 సీట్లు, తిరపతిలోని ఎస్‌విఐఎంఎస్ 175 సీట్లు, మంగళగిరి ఎయిమ్స్‌లో 125 సీట్లు ఉన్నాయి. మిగిలిన 3,400 సీట్లు ప్రైవేట్ కళాశాలల్లో ఉన్నాయి. 1923లో విశాఖపట్నంలో మొదటి వైద్య కళాశాల స్థాపించినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్‌లో 38వైద్య కళాశాలలను ఏర్పాటయ్యాయి. ఇందులో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 19 ప్రైవేట్ వైద్య కళాశాలలు, మంగళగిరిలోని ఎయిమ్స్, ఒక డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

## ప్రభుత్వంపై వైసిపిదంతా దుష్ప్రచారం



**సచివాలయం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** వైసిపి సోషల్ మీడియాలో వారి దుష్ప్రచారం, గోబెల్స్ ప్రచారం ద్వారా బూతోత్సవం జరుపుకుంటున్నారని టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ వారి పోకడలను తట్టుకోలేక జనాలు 11సీట్లు ఇచ్చి పక్కన కూర్చోబెట్టారు. సంఖ్య లేకుండా ప్రతిపక్ష హోదా ఏలా ఇస్తారు? 1994లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 సీట్లకు గాను 26సీట్లు అంటే 10శాతం కంటే తక్కువ వచ్చిన పి.జనార్ధనరెడ్డి హుందాగా అసెంబ్లీకి వచ్చారు. వైసీపీ ఆటవిక పాలన, చేసిన విధ్వంసానికి సమాధానం చెప్పలేక పారిపోతున్నారు. వారి సభ్యులు మండలికి వస్తున్నప్పుడు జగన్ ఎందుకు అసెంబ్లీకి రావట్లేదు? గత వైసీపీ పాలనలో అసెంబ్లీ ఎప్పుడూ సజావుగా సాగలేదు, మమ్మల్ని బయటకు నెట్టి అసెంబ్లీ జరిపారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా చితక్కొట్టి, రాజధాని లేకుండా చేసి, పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దెబ్బతీశారు. ఇప్పటికైనా జగన్ మారాలి, ఇప్పటికే రాజకీయ చరమాంకంలో ఉన్నారు. ఏసిబి, సిబిఐ పూనుకుంటే త్వరలోనే జైలుకు వెళ్ళే రోజులు ఎంతో దగ్గరంలో లేవు అని గోరంట్ల బుచ్చయ్యచౌదరి హెచ్చరించారు.



## దేవి హోమాల ద్వారా ప్రపంచ శాంతి

**పెంచలకోన (రాపూరు), సెప్టంబరు 24 ప్రభాతవార్త:** నవరాత్రులలో భక్తి శ్రద్ధలతో హోమాలు చేయడం ద్వారా ప్రపంచానికి శాంతి లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజైన బుధవారం గర్భాలయంలోని శ్రీ లలింతాబికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీదేవిలకు, శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలింతాబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీదేవిల ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరిదేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించారు. 9.30 నుండి మాధ్యాహ్నం 1 గంట వరకు ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం, శ్రీ లక్ష్మీనారాయణ హృదయ సూక్త హోమం, శ్రీ పురుష సూక్త హోమం, శ్రీ సంపుటిత శ్రీ సూక్త హోమం,శ్రీ గాయత్రీ హోమం నిర్వహించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం నిర్వహించి, సూర్యప్రభ వాహనంపై ఆశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు భోజన, వసతీ ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్, విజయ్ గోకుల్, సింధూ, సౌమ్య, తదితరులు పర్యవేక్షించారు.

25-09pg10exHMNWJQERG 12 ONG_25-09pg10exHMNWJQERG.qxd 9/25/2025 12:55 AM Page 1



ఆట



# ఆసియా కప్ మాదే

## షాహీన్ అఫ్రిది

**దుబాయ్, సెప్టెంబర్ 24:** పాకిస్తాన్ టీ20 జట్టు ఫామ్‌లో లేదన్న వార్తలను ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిది తోసిపుచ్చారు. తాము ఇంతకు ముందు ఆడిన నాలుగు సిరీస్‌లలో ఒకటి మినహా అన్నింటా గెలిచామని గుర్తుచేశారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆసియా కప్ కైవసం చేసుకుంటామని అఫ్రిది ధీమా వ్యక్తం చేశారు. ఆసియా కప్ సూపర్-4లో భాగంగా మంగళవారం శ్రీలంకపై పాక్ విజయం సాధించింది. 3 వికెట్లతో రాణించి జట్టును విజయతీరాలకు తీసుకెళ్లడంలో షాహీన్ అఫ్రిది కీలక పాత్ర పోషించారు. వరుసగా టీ20 ఆసియా కప్ ఫైనల్స్ ఆడిన వారి విజయాలలో అఫ్రిది ఒకరు. 13ఏళ్ల తర్వాత తొలిసారి ఆసియా కప్ టైటిల్‌ను సాధించాలనే తపనతో జట్టు ఉందని, ఎవరినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా పాక్ జట్టు ఉందని షాహీన్ అఫ్రిది పునరుద్ఘాటించారు. "తాము గత డజనుకు పైగా ఆడిన మ్యాచ్‌లలో చాలా వరకు గెలిచాం. పటిష్ట జట్లపై గెలవలేదనేది మాత్రం నిజమే, కానీ ఇటీవలి మ్యాచ్‌లలో చాలా వరకు గట్టిపోటీ ఇస్తునాం. ముక్కోణపు సిరీస్ గెలవడానికి సిద్ధంగా ఉన్నాం. తాము గెలిచాం. అలాగే ఆసియా కప్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం, ఆదిశగా దృష్టి సారించి సఫలీకృతమవుతాం" అని షాహీన్ అఫ్రిది ఆశాభావం వ్యక్తం చేశారు.



# రెస్ట్ కావాలంటూ బిసిసిఐకి అయ్యర్ లేఖ

**ముంబై, సెప్టెంబర్ 24:** ఆస్ట్రేలియా-ఏ జట్టుతో అనధికార టెస్టు మ్యాచ్ సిరీస్ కోసం భారత్-ఏ జట్టుకు శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. తొలి టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో టెస్టు ప్రారంభం కానున్న వేళ, అయ్యర్ బీసీసీఐకి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఐపీఎల్‌లో తన మార్క్ కెప్టెన్సీతో ఆకట్టుకున్న శ్రేయాస్ అయ్యర్ టీ20ల్లో, టెస్టుల్లో పునరాగమనం కోసం ఎదురుచూస్తున్నాడు. అక్టోబర్ నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌తో అతడు జట్టులోకి వస్తాడని అభిమానులు ఆశించారు. కానీ, అనూహ్యంగా అయ్యర్ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తనకు కొంచెం బ్రేక్ కావాలని బీసీసీఐకి లేఖ రాశాడు. అతడిని అభ్యర్థనకు బోర్డు ఆమోదం తెలిపింది. దాంతో వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ జట్టును నడిపించనున్నాడు. అయితే, ఫిట్‌నెస్ సమస్యలతోనే అయ్యర్ బ్రేక్ తీసుకోవాలని భావించినట్లు సమాచారం.

# యూఎస్ క్రికెట్ బోర్డుపై ఐసిసి వేటు

## -సభ్యత్వంపై సస్పెన్షన్ విధింపు

**లండన్, సెప్టెంబర్ 24:** అమెరికా క్రికెట్ బోర్డుపై ఐసీసీ వేటు వేసింది. యూఎస్ఏ క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్ హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్ఏ క్రికెట్ బోర్డు వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2028లో లాస్‌ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉంది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథనయంలో యూఎస్ఏ క్రికెట్ బోర్డుపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. ఐసీసీ బోర్డు మంగళవారం వర్చువల్‌గా సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొంది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జట్టు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ తెలిపింది.

# గోల్ఫ్ ఇండియా చాంపియన్‌గా వీర్ అహ్లావత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** గోల్ఫ్ ఇండియా చాంపియన్‌షిప్‌గా భారత యువ క్రీడాకారుడు వీర్ అహ్లావత్ నిలిచాడు. బుధవారం ఢిల్లీ గోల్ఫ్ క్లబ్ (డీజీబీ)లో జరిగిన ఫైనల్‌లో అద్భుతంగా రాణించాడు. డీజీసీలో త్వరలో జరుగనున్న 4 మిలియన్ డాలర్ల డీపీ వరల్డ్ ఇండియా చాంపియన్‌షిప్‌పై దృష్టి సారించాడు. ఇండియా చాంపియన్‌గా నిలిచిన 29ఏళ్ల వీర్ అహ్లావత్ మీడియాతో మాట్లాడుతూ... 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్ నాకొక ప్రత్యేక వేదిక. చిన్నప్పటి నుండి ఇక్కడే ఆడాను. గోల్ఫ్ కోర్సు ప్రతి మూల నాకు తెలుసు. ఉత్తమ రౌండ్ 8-అండర్' అని తెలిపారు. ప్రస్తుతం డీపీడబ్ల్యూటీ స్టాండింగ్స్‌లో 141వ స్థానంలో ఉన్న అహ్లావత్ తన ఆట తీరును మెరుగుపరుచుకుని టాప్-115లోకి ప్రవేశిస్తేనే, వరల్డ్ చాంపియన్‌షిప్‌లో అవకాశాలుంటాయి. మిస్ అయితే, వచ్చే సీజన్ వరకు చాన్స్ కోసం ఎదురుచూడాల్సి ఉందని వీర్ అహ్లావత్ అంగీకరించాడు.



# యువ భారత్ జట్టు భళా

## ఆస్ట్రేలియాపై 51 పరుగుల తేడాతో ఘనవిజయం

## వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

## అత్యధిక సిక్సర్లతో ఆల్‌టైమ్ రికార్డు

## 2-0తో వన్డే సిరీస్ టీమిండియా కైవసం

**బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా), సెప్టెంబర్ 24:** ఆతిథ్య ఆస్ట్రేలియాపై భారత్ అండర్-19 జట్టు ఘనవిజయం సాధించింది. బుధవారంనాడిక్కడ జరిగిన రెండో వన్డేలో 51 పరుగుల తేడాతో ఆసీస్‌ను మట్టికరిపించింది. ఈ విజయంలో సూర్యవంశీ, కీలక పాత్ర పోషించారు. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో 2-0తో భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అండర్-19 వన్డేల్లో మెరుపు హాఫ్ సెంచరీ చేయడంతోపాటు అత్యధిక సిక్స్‌లు బాదిన క్రికెటర్‌గా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. సూర్యవంశీ తుపాన్ ఇన్నింగ్స్ ఆడి 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ చేసరీ నమోదుచేశాడు. మొత్తంగా వైభవ్ 68 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, భారత్ ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.4 ఓవర్లలో 300 పరుగులు చేసింది.

భారత జట్టులో సూర్యవంశీ 70, విహాన్ మల్హోత్ర 70, అభిజ్ఞాన్ కుందు 71 పరుగులు చేశారు. అనంతరం 301 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు చతికిలపడింది. 18.5 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 63 పరుగులు చేయగా, ఆ తర్వాత వరుసగా రెండు వికెట్లను జారవిడుచుకుంది. ఆస్ట్రేలియా 109 పరుగులు చేరేటప్పటికి ఆరు వికెట్లు కోల్పోయింది. జాయ్‌డెన్ డ్రాపర్ - ఆర్యన్ శర్మ ఆచితూచి ఆడుతూ ఏడో వికెట్‌కు 112 పరుగులు జోడించారు. 47.2 ఓవర్లలో 249 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో డ్రాపర్ 101, ఆర్యన్ శర్మ 38 ఆయుష్ మాత్రే 27 పరుగులు చేశారు.



# ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో మనోళ్లు టాప్

## బౌలర్లలో వరుణ్ చక్రవర్తి.. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ

## ఆల్‌రౌండర్‌గా హార్దిక్ అగ్రస్థానం

**దుబాయ్, సెప్టెంబర్ 24:** ఐసీసీ తాజాగా ప్రకటించిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత జట్టు, టీమిండియా క్రీడాకారులే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. టీ20ల్లో భారత్ జట్టు నంబర్ 1 స్థానంలో ఉంది. టీ20ల్లో టీమిండియా ప్లేయర్ అభిషేక్ శర్మ నంబర్-1లో ఉండగా, తిలక్ వర్మ 3వ స్థానానికి ఎగబాకాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి నం.1 స్థానంలో కొన సాగుతున్నాడు. ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా నం.1 స్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ తన అగ్ర స్థానాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా ఇప్పుడు రేటింగ్ పాయింట్లలో 900 మార్కును దాటాడు. అభిషేక్ శర్మ 900 పాయింట్ల మార్కును దాటిన మూడవ భారతీయ బ్యాటర్‌గా నిలిచాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ 912 రేటింగ్ పాయింట్లతో అత్యధిక పాయింట్ల రేటింగ్‌ను కల్గి ఉన్నాడు. విరాట్ కోహ్లీ 909 పాయింట్లతో ఉన్నాడు. బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి 747 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక టీమిండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపరుచుకుని 791 రేటింగ్స్‌తో 3 స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఆరుస్థానాలు ఎగబాకి అగ్రస్థానంలో నిలిచాడు. ఇలా టాప్-10లో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు.

# డాలర్ వర్సెస్ రూపాయి

## మరోసారి క్షీణించిన భారత్ కరెన్సీ

**ముంబయి, సెప్టెంబరు 24:** విదేశీ కరెన్సీ మార్కెట్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు కనిష్టానికి పడిపోయాయి. 0.52శాతం క్షీణించి 88.79 రూపాయలవద్ద స్థిరపడింది. విదేశీ ఫండ్ ఇన్వెస్టర్లు తమ సొమ్ములు విత్‌డ్రాచేసుకోవడం ఒక ఎత్తయితే అమెరికా సుంకాలు కూడా కొంతమేర ఒత్తిడికి గురిచేసాయి. హెచ్‌వన్‌బి వీసా ఫీజులు పెంపు కూడా రూపాయి మారకంపై ప్రభావంచూపించింది. ఎందుకంటే సేవలరంగం, ఎగుమతుల రంగం,విదేశీ జమలపరంగా కూడా డాలర్‌పటిష్టం అయి రూపాయి కనిష్టానికి చేరింది. అంతకుముందు ఈనెల 11వ తేదీ 88.47 వద్ద ట్రేడింగ్ జరిగింది. ట్రేడర్లు రూపాయిపై ఒత్తిడి ఇలాగే కొనసాగుతుందని రూ.90కి చేరినా ఆశ్చర్యంలేదని త్వరలోనే నమోదవుతుందని కూడా చెపుతున్నారు. బుధవారం 13 పైసలు క్షీణించి ట్రేడింగ్ ప్రారంభం అయిన రూపాయి ఇంట్రాడేలో 88.82వద్దకు చేరింది. చివరకు ట్రేడింగ్‌ముగిసే సమయానికి 51 పైసలు క్షీణించి 88.79రూపాయలుగా నమోదయింది. విదేశీ ట్రేడర్ల అంచనాలనుచూస్తే వీసా ఫీజు పెంపు, సుంకాలు వంటివి విదేశీ జమల్లో వృద్ధిని కట్టడిచేసాయి. అంతేకాకుండా



సేవలరంగ ఎగుమతులను కూడా తగ్గించాయని అందువల్లనే రూపాయిపై ఒత్తిడి పెరిగిందని చెపుతున్నారు. దేశీయ ఐటి కంపెనీలనుంచే 60శాతం రెవెన్యూ అందుతుంది. జనవరి నుంచి ఆగస్టు మధ్యకాలంలో కార్పొరేట్ కార్యకలాపాలు డాలర్/రూపాయి విలువల్లో 70శాతంపెరిగి 73 బిలియన్ డాలర్లకు చేరాయని ట్రేడర్ ఒకరు చెప్పారు. అదే 2020లో ఈ మార్కెట్ 20 బిలియన్లకంటే తక్కువ ఉంది.

2025నాటికి గణనీయంగా వృద్ధిని నమోదుచేసింది. ఆర్బీఐ అప్రమత్తంగా వ్యవహిటిస్తున్నదని, అందువల్లనే ప్రత్యేకకౌంటర్ ఇంకా ప్రారంభించలేదని ప్రైవేటు బ్యాంకర్లు చెపుతున్నారు. దీనికితోడు 50శాతం సుంకాలు అమెరికా ఎగుమతులపై ప్రారంభం కావడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. ఇక బ్రెంట్‌ముడిచమురు చూస్తే 0.41శాతంపెరిగి బ్యారెల్ ఒక్కింటికి 66.84 డాలర్లుగా నడిచింది.ఫ్యూచర్ మార్కెట్లకు అయితే బ్యారెల్‌కు 70డాలర్లకు మించి లేదు.



# రిలయన్స్ బ్లాక్‌రాక్ కొత్త ఫండ్ లాంచ్!

**ముంబయి, సెప్టెంబరు 24:** రిలయన్స్‌అనుబంధ సంస్థ జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, సింగపూర్ కంపెనీ బ్లాక్‌రాక్ అడ్వైజర్స్ సింగపూర్‌సంస్థలు సంయుక్తంగా జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ అసెట్ కంపెనీని ప్రారంభించడంతోపాటు కొత్త మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ తీసుకొచ్చాయి. తొలి యాక్టివ్ ఈక్విటీ స్కీం జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ప్రారంభించింది. సబ్‌స్క్రిప్షన్ కోసం ఇది ఓపెన్ అయింది. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 7 వరకు న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఒ) కోసం అందుబాటులో ఉండనుంది. అలాట్‌మెంట్ జరిగిన 5 రోజుల తర్వాత మళ్లీ రెగ్యులర్‌గా యూనిట్ల కొనుగోలు కోసం అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేసింది. జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ అనేది ఓపెన్ ఎండెడ్ డైనమిక్ ఈక్విటీ స్కీమ్. ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. వేర్వేరు మార్కెట్ క్యాపిటలైజేషన్ ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మెరుగైన రాబడి అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఇది డైరెక్ట్ ప్లాన్ గ్రోత్ ఆప్షన్‌తో వస్తుంది. ఇక్కడ ఎగ్జిట్ లోడ్ ఆప్షన్ లేదు. కనీస లంప్‌సమ్ పెట్టుబడి మొత్తం లేదా స్విచ్ ఇన్ సొమ్ము రూ. 500 ఉంటే సరిపోతుంది. ఆపైన ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు ఛాన్స్ ఉంటుంది. సిప్ విధానంలో కూడా కనీసం రూ.500తో చేరొచ్చు. కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. పోర్ట్‌ఫోలియో పరంగాచూస్తే 65నుంచి 100 శాతం వరకు ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో మార్కెట్ క్యాప్‌తో సంబంధం లేకుండా ఇన్వెస్ట్ చేస్తుంది. 0-35 శాతం వరకు డెట్, మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. ఇంకా 010 శాతం వరకు రీట్స్, ఇన్విట్‌లలో లో పెట్టుబడి పెడుతుంది. ఈ పథకం పనితీరుకు కొలమానంగా ఉంది. తన్వీ కచేరియా, సాహిల్ చౌధరీ ఈ ఫండ్ మేనేజర్లుగా ఉన్నారు.

# నాలుగో రోజూ మార్కెట్లకు తప్పని నష్టాలు

## హెచ్‌వన్‌బి వీసా ఫీజు పెంపు ఎఫెక్ట్



వాణిజ్యం

**ముంబయి, సెప్టెంబరు 24:** దేశీయ ఈక్విటీసూచీలు బుధవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. వరుసగా నాలుగోరోజు కూడా వివిధ రంగాలు ఒత్తిళ్లకు లోనయ్యాయి. యుఎస్ హెచ్1బి వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులే ఇందుకు కారణం అని అంచనా. ఎక్కువ స్టాక్స్ క్షీణించాయి. విదేశీ ఇన్వెస్టర్లు తమతమవాటాలను విత్‌డ్రాచేసుకోవడంతో అమ్మకాలు పెరిగాయి. దీనితో నిఫ్టీ కూడా 25,100 స్థాయికి దిగువన ట్రేడింగ్ ముగించింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 386.47 పాయింట్లు క్షీణించి 81,715.63 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 112.60 పాయింట్లు క్షీణించి 25,056.90 పాయింట్లవద్ద స్థిరపడింది. వరుసగా నాలుగురోజుల్లో కూడా నిఫ్టీ, సెన్సెక్స్‌లు తిరోగమనంలోనే ఉన్నాయి. సెన్సెక్స్ 1.56శాతం, నిఫ్టీ 1.44శాతం దిగజారాయి. ఇక మిడ్‌క్యాప్‌సూచీ 0.51శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.85శాతం పతనం అయ్యాయి. వివిధ విభాగ సూచీలపరంగా నిఫ్టీ ఎఫ్ఎంసిజి 0.18శాతం, పిఎస్‌యు బ్యాంక్ సూచీ 0.26శాతం నిఫ్టీ 50సూచీలో పెరిగాయి. అలాగే నిఫ్టీ రియాల్టీ 2.49శాతం, ఆటో సూచీ 1.15శాతం, ప్రైవేటు బ్యాంకు సూచీ 0.86శాతం నిఫ్టీలో క్షీణించాయి. భారత్ పదేళ్ల బెంచ్‌మార్క్ బాడ్లు0.25శాతం పెరిగి కూపన్‌రేటు 6.483కి చేరింది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 88.73గా చెలామణి అయింది.ఎంసిఎక్స్‌గోల్డ్ ఫ్యూచర్స్ అక్టోబరు 3వ తేదీనాటికి 0.54శాతంపెరిగి 1,13,221గా నమోదయింది. అమెరికా పదేళ్ల బాండ్ల రిటర్నులు 0.12శాతం దిగజారాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు 62 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 68.25గా నమోదయింది. గ్లోబల్ మారెనకట్లపరంగాచూస్తే ఐరోపా మార్కెట్లు క్షీణిస్తే ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. ఎస్అండ్‌పి 500 0.55శాతం క్షీణించింది. నాస్‌డాక్ కాంపో.ఇట్ ఒకటిశాతం క్షీణిస్తే డౌజోన్స్ ఇండస్ట్రియల్ సగటు 88.76 పాయింట్లు క్షీణించింది.

# హిండెన్‌బర్గ్ ఆరోపణలు మొత్తం భారత్ కార్పొరేట్‌పైనే దాడి

## -ఛైర్మన్ గౌతమ్ ఆదానీ



**ముంబయి, సెప్టెంబరు 24:** హిండెన్‌బర్గ్ రీసెర్చినివేదిక పేరిట విడుదలచేసిన నివేదిక కేవలం ఒక్క ఆదానికే పరిమితం కాదని మొత్తం భారత భారీ వ్యాపార సంస్థలపై జరిగిన దాడి అని ఆదాని ఛైర్‌పర్సన్ గౌతమ్ ఆదాని పేర్కొన్నారు. వాటాదారులకు ఆయన బుధవారం లేఖరాసారు. సెబీ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించలేకపోయిందని చెపుతూ ఆదానికి క్లీన్ చిట్ ఇచ్చినతర్వాత ఆదాని షేర్లు ఒక్కసారిగా 40 వేలకోట్లుపెరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వాటాదారుల్లో విశ్వాసం పెంపొందించేందుకు గౌతమ్ ఆదాని అందరికీ లేఖలురాసారు. హిండెన్‌బర్గ్ నివేదిక మా సంస్థ సుపరిపాలనను ప్రశ్నించిందని, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న భారత కార్పొరేట్లను సవాల్‌చేసినట్లుగా ఉందని ఆదాని పేర్కొన్నారు. హిండెన్‌బర్గ్ విడుదలచేసినివేదికతో ఆదాని గ్రూప్‌షేర్లు 150 బిలియన్ డాలర్లమేర క్షీణించాయి. ఇపుడు సెబీ క్లీన్‌చిట్‌తో మళ్లీ అన్ని కంపెనీలు పుంజుకున్నాయి. సెబీ క్లీన్‌చిట్‌తో ఆదాని గ్రూప్ కంపెనీల్లోకొనసాగుతున్న సుపరిపాలన వ్యవస్థకు క్లీన్‌చిట్ అచ్చినట్లయిందని కంపెనీ కార్యకలాపాలు మరింతపారదర్శకంగా నిర్వహిస్తూ స్థిరమైన పెట్టుబడులు ఆహ్వానిస్తామని వాటాదారుల సొమ్ము పరిరక్షణ తమ తక్షణ కర్తవ్యమని గౌతమ్ అన్నారు. ఉద్యోగులకు పంపించిన సందేశాల్లో ఆదాని మన కంపెనీలపై హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలు లక్ష్యనిర్దేశిత, భిన్న కోణాలనుంచి మూకుమ్మడి దాడిచేసినట్లుగా ఉందని అన్నారు. అయితే సంక్షోభంలో కంపెనీ స్టాక్ ఎలాంటి ఒడిదొడుకులకు లోనుకాకుండా చూడటంలో సిబ్బంది పాత్ర మరువలేనిదని అన్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps